


ఆంధ్ర సచిత్ర వారపత్రిక
కొత్త
సీరియల్
దేదీప్య
ప్రారంభం!
5-10-84

పరీక్షల సమయమా? కష్టపడి చదివే సమయం...



పూర్తిగా ఆరోగ్యంగా ఉండాల్సిన సమయం,
కాంప్లాన్®
తీసుకోవలసిన సమయం.

కేవలం **కాంప్లాన్**®లోనే అతనికి అవసరమయ్యే అధిక పోషణనిచ్చే 23 కీలక ఆహార పదార్థాలున్నాయి.

పిల్లలూ బాగా ఆరోగ్యంగా ఉండటం అవసరం, అది మరి వాళ్ళు పరీక్షలకి చదువుతూన్నప్పుడు మరీ అవసరం. అందుకే మరి తల్లులకు తెలుసు పరీక్షల సమయం అంటే కాంప్లాన్ తీసుకోవలసిన సమయం అని.

ప్రోటీన్లు, హుటాహుటీగా పెరుగుదలకు తోడుపడే పోషక పదార్థాలు. కాంప్లాన్‌లో ప్రోటీన్లు (20%) ఉండటమే కాకుండా పిల్లలకోసం అత్యుత్తమమైన ప్రోటీన్లు (పాల ప్రోటీన్లు) ఉన్నాయి. దాంతో బాటే, పిల్లల అధిక పోషణకు అవసరమయ్యే 22 యితర కీలక ఆహార పదార్థాలు, అంటే కార్బోహైడ్రేట్లు, కొవ్వు పదార్థాలు, విటమిన్లు, ఖనిజ పదార్థాలూ అటువంటివి ఉన్నాయి.

మీ పిల్లలకి యివ్వడం మొదలెట్టండి కాంప్లాన్—రోజుకు రెండుసార్లు ప్రతిరోజూ.

కాంప్లాన్ రుచికరమైన చాక్లెట్, ఏలక్కాయ-కుంకుమపువ్వు, ఐస్‌క్రీం, స్ట్రాబెరీ సువాసనలలో దొరుకుతుంది—ప్లెయిన్ (సాదా) గా కూడా. దీని రుచి అంటే మరి పిల్లలకెంతో ఇష్టం!

ప్రొటీన్	రిబోఫ్లావిన్
కొవ్వు పదార్థాలు	నికోటినమైడ్
కార్బోహైడ్రేట్	కాల్షియమ్
కెల్షియమ్	పాంటొథెనేట్
ఫాస్ఫరస్	కోలిన్
సోడియం, క్లోరైడ్	పైరిడాక్సిన్ (బి6)
(సిఎల్ రూపంలో)	విటమిన్ బి12
పొటాషియమ్	ఫోలిక్ ఏసిడ్
ఐరన్	విటమిన్ సి
అయోడిన్	విటమిన్ డి
విటమిన్ ఎ	విటమిన్ ఇ
విటమిన్ బి1	విటమిన్ కె

పాలు కలప నవసరం లేదు



కాంప్లాన్® – సంపూర్ణంగా ఆరోగ్యబద్ధమైన ఆహారం

GK&E.B84.GLC.13 Tel.


దేశ విఖ్యాతిగాంచిన విమల్ చీరల్లో సరికొత్త శ్రేణికై
విచ్చేయండి నేడే మంగళ్ దీప్ కి.



VIMAL®
A RELIANCE PRODUCT

మంగళ్‌దీప్ మంగళ్‌దీప్

కోఠీ	దాస్‌పల్లా కాంప్లెక్స్
హైదరాబాద్	జగదాంబ సెంటర్
ఫోన్:45786	విశాఖపట్నం



ముఖ చిత్రం

6-9-84 ఆంధ్రసచిత్రవార పత్రిక ముఖ చిత్రం చూచి పరీక్ష పోతుంది అనుకొని తన నెంబరు పేపరులో వుండటం చూచి ఎంత సంతోషం, ఆశ్చర్యపడతాడో, నాకు కూడా రాధను చూచినపుడు ఎంతో సంతోషం, ఆశ్చర్యం కలిగింది. (రాధ యింత అందంగా వుంటుందా అని).

వి. గోపినాథ్, యిపర్రు

* * *

పచ్చకోకలో పైలాపచ్చీసుగా
కాంతులీను కళారూపం
కావ్య నాయికల్లో కడు రమణీయంగా
కను విందు చేసే రాధా రూపం
అందాలన్నీ కలబోతగా ప్రసాదించిన
ఆ సజీవ రూప శిల్ప సృష్టికర్త
బ్రహ్మకివే నివాళులు
ఆ అందాలన్నీ ఆస్వాదించమని
ముఖ చిత్రాన ముద్రించి
రసానుభూతి నందించిన
మీకివే అభినందనలు

ఆవుల రమణారెడ్డి, జమ్మలమడుగు

ఆకర్షణీయం

రాధ ముఖచిత్రంతో వెలువడిన "ఆంధ్రసచిత్రవారపత్రిక" చాలా ఆకర్షవంతంగా ఉంది.

కనగాల శాయి శ్రీనివాసరావు, ఖమ్మం

వింత

శ్రీ యళ్ళంశెట్టి శాయిగారి 'జీవితం మైనస్ సెంటిమెంట్'లో సుధీర్ ఉషతో అనిన మాటలు చదువుతున్నప్పుడు అచ్చం అదే సాదృశ్యంగల మాటలు నేనూ ఒకమ్మాయితో మాట్లాడినప్పటి సంఘటన గుర్తుకొచ్చింది. దాని ఫలితం కూడ కథలో జరిగినట్లుగానే అయ్యింది. చిత్రమేమిటంటే నా పేరు కూడ సుధీర్. అందుకనే ఆ కథ చదివి దిగ్భ్రమ చెందాను ఇలాంటి వింత సందర్భవశము జరిగినందుకు మీకీ ఉత్తరము వ్రాసాను.

సుధీర్, హైదరాబాదు

తొందరపాటు నిర్ణయాల ఫలితం

14-9-84వ తేదీ సంచికలో శ్రీ వి. ఆర్. మూర్తి కడప వారి లేఖ చదివి ఈ లేఖ వ్రాయకుండా ఆగలేకపోయాను. పూర్తి పరిపూర్ణత చెందిన వ్యక్తికి అతను వెనుక చేసిన విషయాలను ఎత్తి చూపడం ఎప్పుడు తప్పుంటే, ఆ వ్యక్తి సమాజ వికాసానికి క్రియా, వాచా పని చేస్తూ, ప్రవర్తనలో, చేతల్లో అందరికీ నచ్చేటట్టు వున్నప్పుడు. కానీ రామారావుగారు పదవిలోకి రాగానే అహంకారం చోటు చేసుకొన్నది. పెద్ద పదవిలో వున్న వ్యక్తికి పరిపాలనానుభవం లేకుండానే అహంకారం ప్రవేశిస్తే నష్టపడేది మనందరం. ఆయన చేసిన బాధ్యతా రహితమైన తొందరబాటు నిర్ణయాల వలన ఎంతో మంది అమాయకపు కుటుంబాలు ఎంత విలవిలలాడేయో స్వయంగా చూస్తేనే మీకు తెలుస్తుంది. ఈ నిర్వాకం కోసమేనా మనం ఎన్నికలు జరపటం. ఒక సంవత్సరంలో రామారావుగారు ఆంధ్రప్రదేశ్‌ను వెనక్కు తీసుకొని వెళ్లారు. ఆర్థికంగా రాష్ట్రం యిబ్బందులలో వున్నది. తన మంత్రులను నమ్మక, పరిపాలనానుభవం కల ఆఫీసర్లను దూరం చేసుకొని, తన చుట్టూ చేరిన ముగ్గురు నల్గురు స్వార్థపరులకు పరిపాలనను వదిలి శుష్క ప్రియాలు వల్లివేస్తే అపసవ్య పరిపాలనే జరుగుతుంది. అంతే కాదు. తిరుమల వేంకటేశ్వరుని పరిసరాలను ప్రశాంతంగా వుంచాలనే విషయమే మరచారు. దేముని సన్నిధిలో మీటింగులు (భక్తులకు, దేముడికి కూడా) వాల్ పోస్టర్లు. ఆయన యీనాటి పరిస్థితికి కారణం

(66వ పేజీ చూడండి)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు:

దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం: 1908

శివలెంక శంభు ప్రసాద్

సంపాదకుడు:

(1938-1972)

శుక్రవారం: 28-9-'84

శ్రీ రక్తాక్షినామ సం. ఆశ్వయుజ శు. ఏకాదశి

సంపుటము 77 : సంచిక 5

సంపాదకుడు:

శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు.	2-00
ఆరు మాసాల చందా	రు.	55-90
పోస్టులో ఏడాది చందా	రు.	111-80

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం, విజయవాడ-520 003.

విషయానుక్రమణిక

ముఖచిత్రం:
సుమన్
(ఫోటో: ఎన్. శివన్నారాయణ)


కథలు:

సీరియల్ నవలలు:

వ్యాసాలు, శీర్షికలు:

స్మగ్లర్ల రాజ్యమా ?

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

భారత దేశంలోకెల్లా పెద్ద పరిశ్రమ ఉక్కు కాదు. పెట్రోలియమ్ కాదు. చివరికి రాజకీయాలు కూడా కాదు. అది దొంగ రవాణా, లేదా స్మగ్లింగ్. ఈ వ్యాపారానికీ, రాజకీయాలకీ, పెద్ద పరిశ్రమలకీ చాలా దగ్గిర సంబంధం ఉంది. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో మిలిటరీ- పరిశ్రమల - పెద్ద - కలయిక ఉందంటారు. అలాగే భారత దేశంలో దొంగ రవాణా- రాజకీయాల - పెద్ద - కలయిక ఒకటి ఉందనిపిస్తుంది.

స్మగ్లింగ్ పెద్ద వ్యాపారమయితే అదొక పెద్ద రాజకీయ వ్యాపారం కూడాను. నేను ఈ మధ్యనే బొంబాయిలో కొన్ని రోజులు గడిపాను. అక్కడ ఉంటే తెలుస్తుంది ఇది ఎంత పెద్దదో. దీని ప్రభావం ఇతర రంగాలు ఎన్నిటి మీదకి విస్తరిస్తుందో. ఆశ్చర్యం ఏమిటంటే, ఈ ప్రభావం చివరికి సంఘ సేవ మీద కూడా కనపడుతుంది. బొంబాయిలో కొన్ని సంఘ సేవ సమాజాలు ఉన్నాయి. వీటికి డబ్బు దొంగ రవాణాదారుల వద్ద నుంచి వస్తుంది. ఇలాంటివి దేశంలో తక్కిన చోట్లలో కూడా ఉన్నాయి. సంఘ పేర ఇవి మహమ్మదీయ గూండాలకీ, హైందవ గూండాలకీ ఆయుధాలని దొంగ రవాణా చేస్తూ ఉంటాయి. మహమ్మదీయ గూండాల సంఖ్య హైందవ గూండాల సంఖ్య కన్నా 9 రెట్లు ఎక్కువగా ఉంటుంది. భివాండి, జలగావ్, మీరట్, అలీఘర్, ముజఫర్‌నగర్, దేవ్‌బంద్ నగరాలు వీళ్ల పెద్ద కేంద్రాలు. భివాండి అలజడుల వెనుక ధనబలం ఉంది, ఈ ధనం స్మగ్లింగ్‌ద్వారావస్తుంది.

స్మగ్లింగ్ వ్యాపారం సాలుకి రు. 7000 కోట్లు పయిగా ఉంటుందని నేను బొంబాయిలో విన్నాను. రెండేళ్ల కింద మన ఎగుమతులు ఇంతకన్నా తక్కువగానే ఉండేవి. దొంగ రవాణా వ్యాపారంలో లాభాలు చాలా అధికం! 50 శాతం దాకా ఉంటాయి. ఇవి- అంటే, ప్రతి ఏడాదీ స్మగ్లర్లు రు. 3000 దాకా లాభాలు గడిస్తారన్న మాట. హజీమస్తాన్, యూసఫ్ పటేల్ ఇత్యాదులు డబ్బులు చేసుకుని రాజకీయాల మీద ఖర్చు చేస్తూ ఉంటారనుకోవాలి. ఒక మాజీ పార్లమెంటు సభ్యుడు చాలా పెద్ద స్మగ్లర్ అని విన్నాను. ఒక మహమ్మదీయుడు ఒక పార్టీకి చాలా డబ్బు ఇస్తూ ఉంటాడుట. ఈ రాజకీయ పక్షం కాంగ్రెసు (ఇందిర) నుంచి విడిపోయినప్పటికీ దానితో దగ్గిర సంబంధాలు కలిగి ఉందని వినికిడి. ఈ పార్టీకి సాలుకి రు. 100 నుంచి 150 కోట్లు వస్తాయట స్మగ్లర్స్ వద్ద నుంచి! ఈ రాజకీయ పక్షం వద్ద రు. 250 కోట్లు నిధులు ఉన్నాయట. వచ్చే ఎన్నికలకి సిద్ధంగా ఉన్నారుట ఈ పార్టీవారు.... రాజీవ్‌ని తరచు కలుసుకునే దొంగ రవాణాదారులు ఉన్నారని కూడా విన్నాను. హైదరాబాదులో రామారావుకి వ్యతిరేకంగా అల్లరులు చేయించిన వారు స్మగ్లర్లేనని చెప్పబడుతోంది.

భారత దేశంలో రెండు ఆర్థిక వ్యవస్థలు ఉన్నాయంటారు. రెండు ప్రభుత్వాలు కూడా ఉన్నాయనాలి. ఇవి కేంద్రంలోనూ ఉన్నాయి, రాష్ట్రాలలోనూ ఉన్నాయి. బొంబాయిలో మీకేదయినా పని కావాలంటే మంత్రాలయానికి (సచివాలయానికి) పరిగెత్తక్కరలేదు. మంత్రులూ, వాళ్ల గుమాస్తాలూ ఇక్కడ కూర్చుంటారు కాని వాళ్లని కలుసుకునే బదులు వాళ్ల ఏజెంట్లని కలుసుకోవటం మేలు. వీళ్ళు నారిమన్ పాయింట్‌లో కనిపించే పెద్ద భవనాలలో తమ వైభోగంతో కూడిన ఆఫీసులలో కూర్చుని ఉంటారు. మీకు పరిశ్రమని పెట్టుకోవటానికి లైసెన్సు కావాలా? న్యూఢిల్లీలో ఏర్పాట్లు చేసి పెడతారు. బాంకుల వద్ద అప్పులు సయితం తెచ్చి పెట్టగలరు ఈ మహానుభావులు. ఒక సందర్భంలో రు. 40 కోట్ల రుణానికి 1 కోటి కమిషన్ తీసుకున్నారు వీరిలో కొందరు. ఈ కమిషన్‌లో రాజకీయ వాదులకీ, ఇతరులకీ (మధ్యవర్తులకీ) వాటాలు ఉంటాయి. మీకు విదేశీమారకంలో అప్పు కావాలన్నా లభిస్తుంది. లండన్‌లో ఉంటున్న ఒక పేరెన్నికగల వ్యాపారిని గురించి ఈ సందర్భంలో విన్నాను.

వార్తాపత్రికలలో మన ఆర్థిక వ్యవస్థని గురించి చదివేదంతా అబద్ధం... మన ముడి జాతీయ ఉత్పత్తి అంకె, ఆహార ధాన్యాల ఉత్పత్తి అంకె, పారిశ్రామికోత్పత్తి సూచికా ఇవన్నీ దొంగ అంకెలే. ఆహార ధాన్యాల సంగతే తీసుకోండి : ఎంత పండిందో నిర్ణయించటానికి ఏమిటో పెద్ద కష్టం? ఒక అంకెని చెప్పటమే కదా! అయినా సరే, 1400 లక్షల టన్నులంటారు, 1500 లక్షల టన్నులంటారు ! ఏది నిజం?

మన కేంద్ర వ్యవసాయ శాఖకి వెడితే కొందరంటారు : "1500 లక్షల టన్నుల అంకె నిజం కాదు!" అని. నిజమే అనుకోండి, మరి ఎందుకు ధరలు నెలకి 2 శాతం చొప్పున పెరుగుతున్నాయి? (అంటే సాలుకి 25 శాతం !) పంటలు బాగా ఉంటే ధరలు తగ్గుతాయి కాని ఎక్కువ కావు. విదేశీ వ్యాపారం తీసుకోండి. దొంగ రవాణా మాత్రం ఎగుమతులూ, దిగుమతులూ కలిపి రు. 7000 x 2 = రు. 14000 కోట్లు ఉంటే మన అసలు విదేశ వ్యాపారం అంకె రు. 40000 కోట్లు ఉండాలి! ఇది చాలా పెద్ద అంకె! అయినా, మనకి అన్నీ కొరతలే..... ఢిల్లీలో రొట్టెలు దొరకని రోజులు ఎన్నో ఉంటాయి. (అలాగే కరెంటు లేని రోజులు ఎన్నో ఉంటాయి!) ఇంత సంపన్న దేశంలో ఇన్ని కొరతలేమిటి?

అభివృద్ధి పేర ఈ దేశాన్ని అందరూ పిండేస్తున్నారని నా అనుమానం. ముందు రాజకీయవాదుల పిండుడు. తర్వాత అధికారుల పిండుడు. ఆ తర్వాత స్మగ్లర్లు; వీరి తర్వాత విదేశీ వ్యాపార సంస్థలు (వీటికి మనం పాడి ఆవుల వంటి వాళ్లము.) ఉన్న డబ్బంతా పయినే తిరుగుతూ ఉంటే కిందికి జారేది ఎప్పుడు? కింద ఉన్న 50 శాతం జనానికి అసలే ఏమీ అందదే!

బొంబాయిలోని 5 చుక్కల హోటళ్లలో ఉండే వాళ్లలో రాజకీయ వాదులు అధికంగా ఉంటారు. మేనకాగాంధీ, చంద్రశేఖర్‌లు ఎప్పుడు వాటిలో దిగి వెడుతూనే ఉంటారు. ఖరీదయిన రెస్టారెంటులలోను ఇంతే.... చంద్రశేఖర్‌కి గురువు జవహర్‌లాల్ నెహ్రూ. ఆయన సెలవులకి యూరోపు వెళ్లేవాడు. గురువులాగే శిష్యుడూనూ. కాని, మేనకాగాంధీ సంగతి ఏమిటి? ఆవిడకీ, దంపీకీ డబ్బు ఎక్కడి నుంచి వస్తోంది? ఏవేవో వదంతులు వినపడుతూ ఉంటాయి. ఇవన్నీ చివరికి బొంబాయిలోని బైకుల్లా, భెండీ బజార్ వయిపుకి దారి చూపిస్తాయి. మస్తాన్‌లూ, యూసెఫ్ పటేల్‌లూ ఉండేది అక్కడే. మనది చాలా చిన్న ప్రపంచం! □

ఆదరణ లేని అమరావతి శిల్పసంపద

చారిత్రాత్మకంగానే గాక శిల్ప కళా రీత్యా గూడా అమరావతికి ఎంతో ప్రాధాన్యమున్నది. "అమరావతి శిల్పాలు లాలసోన్మాద భరితాలు. భారతీయ శిల్పాలలో అతి సుకుమార సుందరాలు" అని అనందకుమారస్వామి ప్రవచించారు.

18 వ శతాబ్దంలో త్రవ్వకాలలో అమూల్యమైన అనేక ప్రాచీన అవశేషాలు బయట పడ్డాయి. బుద్ధుడు, ఆయన శిష్యుల శారీరక అవశేషాలను, స్మారక దుస్తులను పునాదులలో ఉంచి నిర్మించిన "మహాచైత్యం" బయట పడింది. ఈ మహాచైత్యానికి దాదాపు వేయిన్నర సంవత్సరాల చరిత్ర ఉంది. ఆ కాలంలో బౌద్ధ మత ప్రధాన కేంద్రంగా ఈ మహాచైత్యం కొనసాగింది.

ఆంధ్ర దేశంలోకెల్లా పెద్దది, శిల్ప కళా సమన్వితమైన ఈ ప్రాంతంలో నేడు కేవలం మట్టి దిబ్బ మాత్రమే కనిపిస్తుంది. అమరావతి శిల్ప కళ దీని తోనే ప్రారంభమైనదంటారు. ఆనాటి సామాజిక జీవనానికి గూడా ఈ శిల్పాలు ప్రతిబింబాలు.

ఇక్కడ లభించిన స్థూపాలలో బుద్ధుని జననం తెలిపే స్థూపం చాలా అరుదైనదిగా భావిస్తున్నారు. మరెక్కడా అటువంటి స్థూపం లేదని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. బుద్ధుని కాలం నాటి పదహారు స్థూపాలు, రెండు శిలా శాసనాలు, ఒక ధర్మ చక్రం గూడా బయట పడ్డాయి.

అమరావతిలో లభించిన బుద్ధ విగ్రహాన్నే బౌద్ధ మతం గల అన్ని చోట్లా నమూనాగా స్వీకరించారు. పలు విదేశాలలో సహితం అమరావతిలోని శిల్ప కళా రూపాల ప్రభావం కనిపిస్తున్నది. అమరావతిలోని అమరేశ్వరాలయం సహితం ఒక బౌద్ధ స్థూపంపై నిర్మించబడిందని పలువురు నిపుణుల అభిప్రాయం.

ఇటువంటి ప్రశిద్ధమైన అమరావతిలో నేడు కేవలం విరిగిపోయిన శిలలు, విరిగిపోయిన స్థంభాలు, రాలిన ఫలకాలు మాత్రమే కనిపిస్తాయి. ఇక్కడ త్రవ్వకాలలో లభించిన శిల్ప సంపదను భద్రపరచడానికై భారత పురాతత్వశాఖ ఒక మ్యూజియంను నెలకొల్పింది.


అయితే అప్పటికే అమరావతికి చెందిన పలు అపురూపమైన కళా ఖండాలు ఇతర ప్రదేశాలకు తరలింపబడ్డాయి. మద్రాసు మ్యూజియంలో పలు విలువైన శిల్ప ఖండాలు ఉన్నవి. బ్రిటీష్ మ్యూజియంలో గూడా గలవు. వాటిని అమరావతికి తరలించినప్పుడే ఈ మ్యూజియంకు పరిపూర్ణత లభింపగలదు.

శిల్పాలు అంతరించే ప్రమాదం

అయితే ఈ మ్యూజియంను అభివృద్ధి చేయడంలో పురాతత్వశాఖ తగు శ్రద్ధ చూపడం లేదని తెలుస్తున్నది. కనీసం నిర్వహణలో గూడా అనాదరణకు గురవుతున్నదనే భావన కలుగుతున్నది. కృష్ణానది పుష్కరాల సమయంలో 1980లో దేవాలయ మరమ్మత్తుల సమయంలో బయట పడిన వాటితో సహా 900కి పైగా శిల్పాలున్నవి. అయితే ప్రస్తుతం గల మ్యూజియంలో కేవలం 200 శిల్పాలకు మాత్రమే అవకాశం గలదు.

మిగిలిన శిల్పాలు అనేకం స్థలం లేక ఆరు బయట పడవేసి ఉంచుతున్నారు. మరో పది సంవత్సరాలు

మ్యూజియంలో కనిపించే అలనాటి 'మహా చైత్యం' నమూనా





పూర్ణ కుంభం

ఎండ, వానలనుండి రక్షణలేని స్థితిలో వాటిని పడవేసి ఉంచితే అవి పగిలిపోగల ప్రమాదమున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

కనీసం మరో గ్యాలరీనయినా నిర్మిస్తే గానీ ఆ శిల్పాలను రక్షించడం వీలు కాదని తెలుస్తున్నది. ప్రస్తుతం మ్యూజియం ప్రధాన రహదారికి లోపలగా ఉండటంతో చాలా మంది యాత్రికులకు తెలియడం లేదు. మరో గ్యాలరీ నిర్మించి, ప్రధాన రహదారి వరకూ పొడిగిస్తే అందంగా, ఆకర్షణీయంగా రూపొందడమే గాక విలువైన ప్రాచీన శిల్ప కళా సంపదను సంరక్షించేందుకు వీలు కల్గుతుంది.

మ్యూజియంలో కనిపించే కళా విశేషాలను యాత్రికులకు వివరించి చెప్పగల గైడ్లు అక్కడ ఎవ్వరూ లేరు. అధికారికంగా ఎవ్వరినీ నియమింపలేదని తెలిసింది. కొందరు గైడ్‌లను నియమించితేగానీ ఆ కళా విశేషాలు సామాన్యులకు అర్థం కావు.

ప్రదర్శింపని అస్థికలు

త్రవ్వకాలలో బయల్పడిన అమూల్య సంపదలో బుద్ధుని అస్థికలు గూడా ఉన్నవి. స్ఫటికంతో చేసిన 5భరిణలలో బంగారపు పూవుల మధ్య భద్రపరచి ఉన్నవి.

చాలా పవిత్రమైన అస్థికల బొమ్మలను మాత్రమే మ్యూజియంలో చూపుతున్నారు. అస్థికలను లాకర్స్‌లో భద్రపరచారు. వాటిని గూడా యాత్రికులు చూసే అవకాశం కల్గించాలి.

మ్యూజియంకు రక్షణ దృష్ట్యా చుట్టూ దీపాలను పెట్టారు. అయితే ప్రక్కనేగల సినిమా హాలుకు, వీరికీ ఒకే లైన్‌లో విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంతో సినిమా

(66వ పేజీ చూడండి)

ప్రెస్టీజ్ ఒక్కటే 100% భద్రమైనది


జి. ఆర్. ఎస్. ఒక్క ప్రెస్టీజ్‌కే కలదు గనుక





ప్రెస్టీజ్‌కి జి.ఆర్.ఎస్. 100% భద్రతను ఎట్లా చేకూరుస్తుంది?

గాస్కెట్ రిలీజ్ సిస్టమ్ ఒక అద్వితీయమైన భద్రతా సాధనం. అది మూతలో రబ్బర్ గాస్కెట్‌కు సరిగా పైనగల ఒక రంధ్రం. ఆవిరి ఒత్తిడి అధికమైనప్పుడు జి. ఆర్. ఎస్. రబ్బర్ గాస్కెట్‌ను సాగేటట్టు, రంధ్రంనుంచి బయటకు విస్తరించేటట్టు చేసి, ఆవిరిని క్రిందివైపునకు విడుదలచేస్తుంది. అంత తేలిక. అంత సులభం. 100% భద్రత.




అయితే అన్ని ప్రెషర్ కుక్కర్లు భద్రమైనవి కావా?

మీరు సేఫ్టీ ప్లగ్‌ను మార్చినపుడు మీకు నకిలీది లభించవచ్చు. ఇది అత్యవసర సమయాలలో పనిచేయదు. దురదృష్టవశాత్తు సేఫ్టీప్లగ్ నకిలీదో, అసలైనదో మీరు గుర్తించలేరు. ప్రమాదాన్ని ఎందుకు కొని తెచ్చుకోవాలి? జి.ఆర్.ఎస్. ఎన్నడూ విఫలంకాదు. అది 100% భద్రతను నిశ్చయంగా ఇస్తుంది.

జి. ఆర్. ఎస్. లేకుంటే ఏమౌతుంది?

నకిలీ సేఫ్టీ ప్లగ్‌లు పనిచేయకపోవచ్చు. వెయిట్ వాల్వ్‌లోని రంధ్రాలు పూడుకుపోవచ్చు. ఒకవేళ ఆవిరి ఒత్తిడి ఎక్కువైపోతే, తక్షణం దానిని విడుదల చేయగల, వైఫల్యంలేని భద్రతా విధానం మీకు కావాలి. అందుకే జి.ఆర్.ఎస్. రూపొందించ బడింది ...మీ ప్రెషర్ కుక్కర్‌ను భద్రమైనదిగానేకాదు, అత్యంత భద్రమైనదిగానేకాదు. 100% భద్రతకలదానిగా చేసేందుకు.



సొమ్ము ఆదా. మన్నిక మరియు సర్వీస్— ప్రెస్టీజ్ విధానం!

ఎక్కువ వండడానికి స్థలాన్ని సమకూర్చి, సమయాన్ని. ఇంధనాన్ని ఆదా చేయడంలో మీకు తోడ్పడడానికి అనువుగా క్రొత్త ప్రెస్టీజ్‌కి చక్కగా అమర్చబడిన పైమూత కలదు. హెవీగేజ్ అల్యూమినియంతో నిర్మించబడిన క్రొత్త ప్రెస్టీజ్ పెక్కు సంవత్సరాలపాటు పనిచేస్తుంది. కాగా, దేశమంతటా నెలకొల్పబడిన ప్రెస్టీజ్‌వారి విక్రయానంతర సర్వీసు కేంద్రాల ఫలితంగా సమర్థమైన సర్వీసు లభించగలదని మీరు రూఢిగా నమ్మవచ్చు.

క్రొత్త ప్రెస్టీజ్

ప్రతి కుటుంబానికి కావలసిన సైజులలో లభ్యమౌతుంది.

TTK తయారి.

MAA(S) TTP 1B TEL 84

"ఇదిగో చూడు నీకు స్వీట్" అంటూ వుత్తరం చేత్తో పట్టుకుని నరసింహారావు వంట యింటి వద్దకు వచ్చేడు.

అప్పుడే భోజనాలు ముగించి వంట సామానులు సర్దుతున్న మాధవి "ఊరికే వూరించక పైకి చదవండి బాబూ!నావి అంట్ల చేతులు" అంది.

"హైదరాబాదునుండి మీ అన్నయ్య, వదిన ఏలూరు వస్తున్నారట. మనల్ని కూడా అక్కడకు రమ్మని మీ నాన్నగారు వ్రాసేరోయ్!" మాధవికి నిజంగానే స్వీటు తిన్నట్లుగానే వుంది ఆ వార్త వినగానే.

ఎన్నాళ్లకు · అన్నయ్య, వదినలతో కలసి వుండటం. అన్నయ్యకు హైదరాబాదులో ఉద్యోగం అయినాక రమ్మని రెండు మూడు ఉత్తరాలు వ్రాసేడు.

ఏమంత దూరం గనుక! అయినా వెళ్లటమే కుదరలేదు. మాధవి న్న మోహనరావు హైదరాబాదులో ఉస్మానియా యూనివర్శిటీలో ప్రొఫెసరు వదిన నళిని. వారికి యిద్దరు పిల్లలు.


మాధవి ఆలోచనలనుండి తేరుకుని 'ఈ మాటు తప్పక మనం ఏలూరు వెడదామండి. అన్నయ్య పెళ్లి అయిన తర్వాత వదినతో నే నెప్పుడూ కలసి వుండలేదు' అంది మాధవి గోముగా.

'ఊఁ! ఇంకేం శుభం! మీర జాలగలనా నీ యానతి అన్నాడు నరసింహారావు ఛలోక్తిగా!

నరసింహారావు వైజాగ్‌లో కాలేజీలో లెక్చరరు. మాధవి నరసింహారావులది అనుకూల దాంపత్యం. మాధవికి 30 ఏళ్ళు. శక్తికి మించిన కోరికలు కోరదు. తమ అంతస్తుకి ఆదాయానికి తగినట్లుగా సంసారం నడుపుకొస్తుంది. పిల్లలు రవి, కృష్ణ, రమ హైస్కూలులో చదువుతున్నారు. మాధవి తండ్రి మాధవరావు, తల్లి శాంతమ్మ. వారికి ఒక్క కుమారుడు, ఒక్క కుమార్తె అవటం మూలంగా బాధ్యతలు తీరిపోయి కృష్ణా, రామా అనుకుంటూ ఏలూరులో స్వంత యింట్లో వుంటున్నారు. దగ్గర పల్లెటూరిలో వున్న భూముల వ్యవసాయ అజమాయిషీ చేసికొంటూ వుంటారు.

మంచి రోజు చూసుకుని నరసింహారావు, మాధవి, పిల్లలు ఏలూరు బయలు దేరారు. మాధవి మనసు, అమ్మనూ, నాన్నగారినీ పుట్టింటిలో అన్న వదినలతో సరదాగా గడపటాన్ని వూహించుకొంటూంది. రెండు డీజిల్ యింజనులతో మెయిలు వేగంగా పోతూంది.

కాని మాధవి మనోవేగం ముందు మెయిలు వేగమేపాటి!



మాధవి పుట్టింటిలో అడుగు పెడుతూనే తల్లిని చూచి నిర్విణ్ణురా లయింది. 'అమ్మా! ఆరోగ్యం బాగో లేదా?!' చిరునవ్వే అమ్మ సమాధానం.

పూర్వ స్మృతులు మాధవి మెదడులో విహరించ సాగేయి. 'అమ్మ! మమతామూర్తి. తాను వస్తున్నట్లు తెలిసే టప్పటికే బకింగ్‌హామ్ పేలస్‌లా వున్న యిల్లంతా దాటి వీధి గేటు వద్దకు మంచి నీళ్ల చెంబుతో వచ్చేది. నీ కిష్టమని ఈరోజు బంగాళా దుంప మసాలా కూర చేసేనమ్మా' అంటూ తన కోసం చేసిన లిస్టంతా చెబుతూంటే వింటూ యిద్దరూ యింట్లోకొచ్చే వారు.

నాన్నగారు 'మాధవి కోసం మంచి మీగడ పెరుగు తీసి వుంచేవా' అనేవారు.

మాధవి వర్తమానంలోకి వచ్చింది 'అన్నయ్యా, వదిన ఏరమ్మా!'

మాట విని అన్నయ్య గదిలోంచి వస్తూ "ఏం మాధవీ, ఏమండీ బావగారూ కులాసానా, పిల్లల్ని కూడా తీసికొచ్చావే" అన్నాడు.

మాధవి మనస్సు గతుక్కుమంది. ఎప్పుడూ మాధవి పిల్లలని తీసికొనే పుట్టింటి కొచ్చేది. అమ్మ

వాళ్ళకి రక రకాల స్వీట్సు చేసి పెట్టేది. అన్నయ్య, నాన్నగారు వాళ్ళతో ఆడుతూ కాలక్షేపం చేసేవారు.

'వదిన ఏది అన్నయ్యా! మనమంతా కలసివుండే అవకాశం ఇన్నాళ్ళకి వచ్చింది' అంది మాధవి.

'వదినకి కొంచెం తలనొప్పిగా వుందిట. మాత్ర వేసికొని కాఫీ త్రాగి పడుకుంది' అన్నాడు. 'వదినా! ఎనాళ్ళ కెనాళ్ళకీ అదృష్టం' అంది.

'వచ్చేవా! రావేమో అనుకున్నాను' అంది నళిని ముక్తసరిగా!

మాధవి మనస్సు గతంలోకి మళ్ళింది.

తను అత్తవారింటికి వెళ్ళి వచ్చిన కొత్తల్లో తల్లీ, తండ్రీ అన్నగారే కాకుండా పిన తండ్రులు, పిన తల్లులూ, తాతగారూ, నాయనమ్మ ఎంతో ఆప్యాయతతో ఎదురొచ్చి ఆహ్వానంగా లోనికి తీసికొచ్చేవారు. అన్నయ్య ఎంతో చిలిపిగా నవ్వించి కవ్వించేవాడు. వయసులు పెరిగిన కొలదీ మమతలు కరువవుతాయా!

మర్నాడు వదిన నళిని యింకా నిద్ర లేవలేదు.

తల్లి బియ్యం కొలవమంటే మాధవి బియ్యం డ్రమ్ములో నుండి బియ్యం తీస్తూంది. మోహనరావు గిన్నెలోని బియ్యం వైపు చూస్తూ మాకు ఆ గిన్నెలో రైస్ 15 రోజులు సరిపోతాయి అన్నాడు. అమ్మ స్వీట్సు చేస్తూంటే ఎంత వద్దన్నా తనని బతిమలాడి **చాటు చాటుగా** కొసిరి కొసిరి పట్టు కెళ్ళే అన్నయ్యేనా యీ మాటలు అంటున్నది. అన్నయ్య

భావతరంగాలు



శేషభట్టర్ సీతాదేవి

మాటలు మాధవి అయోమయంగా విన్నది.

'అమ్మాయ్ లేచిందేమో కాఫీ వెచ్చ పెట్టి ఇయ్యమ్మా మాధవీ' అంది తల్లి పని హడావిడిలో.

మాధవి మెదడు మళ్ళీ పని చేయటం ప్రారంభించింది.

తన ఆడ బడుచులకి తాను కాఫీ కలిపి ఇవ్వటమే కానీ తాను ఎప్పుడూ వారిచేత కాఫీ కలిపించుకున్నట్లు గుర్తు లేదు.

కాలం మారిందా!

రాత్రి 8 గంట లయింది. వదినా అన్నయ్యలకు పెందలాడే భోజనం అలవాటు. వాళ్ళకు వడ్డించెయ్యండమ్మా మాధవీ అన్నారు మాధవరావుగారు.

రాత్రి పడుకుందే గానీ మాధవికి నిద్ర పట్టలేదు. గతానికీ, వర్తమానానికీ వద్దన్నా పోలికలు, భావాలు దొంతరలుగా రాసాగాయి. 'అమ్మ! ఎంత నిండుగా ఉండేది. మా చదువులు పూర్తి అయి నాకూ, అన్నయ్యకి వుజ్వల భవిష్యత్తు కలగాలనీ అహర్నిశలూ అచ్యుతుడిని అర్చించే అమ్మ, ఎప్పుడూ వుత్సాహంగా నవ్వుతూ తన పిల్లల బంగారు భవిష్యత్తునే గమ్యంకోసం కృషి చేసే అమ్మ – సంపాదనపరుడై అన్నయ్య ఒక యింటి వాడైతే బాధ్యతలన్నీ తీరి భగవద్ధ్యానంలో గడపవచ్చు అంటూ చురుకుగా తిరిగే నాన్నగారు – విజయవాడలోని కృష్ణా నదిలా – గంభీరంగా వుత్సాహంగా వుండేవారు. ఇప్పుడో! సాగర సంగమం వద్ద నదిలా కనబడుతుంది గానీ కోడళ్ళు వచ్చిం తర్వాత, కొడుకులు ప్రాజ్ఞులైన తర్వాత వారి తల్లి తండ్రుల సమస్యలు వాటి పరిష్కారం గురించి తా నెక్కడా చదివినట్లు గుర్తు లేదు. బహుశా సాహిత్యకారులు ఈ విషయమ్మై కూడా చర్చలు జరిపి పరిష్కారం సూచించే రోజులు రావచ్చు అనుకుంటూ ఆ రాత్రికి మాధవి నిద్రా దేవి ఒడిలో నికి ఒరిగి పోయింది.

అన్నయ్యా, వదిన పిల్లలతో వారం రోజులు గడిచాయి. మాధవి ఏదో మెకానికల్‌గా తిరుగుతూంది, పని చేస్తోందిగానీ మెదడు మాత్రం క్షణం తీరిక లేకుండా ఆలోచిస్తూంది

వున్నారు. తర్వాత మాటల ధోరణిలో మాధవికి – అమ్మకీ, నాన్నగార్కీ డబ్బుతో పని వుండదుగనుక పొలం బేరం పెట్టమని వదిన, అన్నయ్య అన్నారుట.


'కోడలు వస్తుంది, వస్తుందని సంతోషమే కాని కోడలు ఒక పెద్ద కత్తెర పట్టుకొస్తుందని, ఎక్కడో పత్రికలో చదివినట్లు మాధవికి గుర్తు వచ్చింది.

ఈమధ్య ఎక్కడ చదివినా వరకట్నాల మూలంగా, అల్లుళ్ళ జులుం మూలంగా వచ్చే ఆడ పిల్లల తండ్రుల సమస్యలూ – వాటి పరిష్కారం మాత్రమే

అమ్మ, నాన్నగారి ముఖాల్లో మళ్ళీ పూర్వపు వుత్సాహం, కార్యశీలత తాను తిరిగి తీసుకు రాగలదా? ఈ విషయంలో కుమార్తెగా తనకేమైనా బాధ్యతవుందా, హక్కు వుందా?

మోహనరావు అనుకున్న ప్రకారం పొలంబేరం పెట్టటం జరిగింది.

మూగవాడికి విపరీతమయిన బాధ కలిగితే ఆ బాధంతా ముఖ కవళికల ద్వారా మాత్రమే వ్యక్తం అయేటట్లు మాధవరావుగారి ముఖంలో మాటల



కందని వేదన కనబడుతూంది.

ఈ పరిస్థితులలో తాను వారికి ఏమాత్రమైనా కనీసం రోహిణీకార్తెలో పడే స్వల్పమైన జల్లులాగాకైనా వుపశాంతినివ్వగలదా?

తన భర్త చాలా పుత్రుడు గదా! అత్తమామలు అతనికి అవసర సమయాలలో తల్లిదండ్రుల వలె ఆదుకున్న సందర్భాలు అతని మనః ఫలకము మీద ముద్రవేసే వుంటాయిగదా! తన అత్తమామలకి మనశ్శాంతి కలిగించే విషయంలో తనకి బాధ్యత ఏమైనా వుందని ఆయన అనుకుంటున్నారా? ఈ విషయంలో ఆయనతో సంప్రతిస్తే ఎలా వుంటుంది! ఆయన ఏమైనా పరిష్కారం చూపించగలరా?

ఆలోచనలతో మాధవి ఆ రాత్రి మూగదే అయింది. ఒక్కమాట నోటినుండి రావటం లేదు. ఒక్కక్షణం కూడా మనస్సు ఆలోచించడం మానలేదు. మాధవి నిద్రపోవటం లేదని గ్రహించిన నరసింహారావు "ఏమిటోయ్! అలా మౌనంగా వున్నావు. ఒంట్లో బాగోలేదా?" అని మాధవి ఆలోచనలకి ఆనకట్టవేసేడు.

"స్కూళ్ళు ఇంక రెండు రోజులలో రిఓపెన్ చేస్తారు. మన ప్రయాణానికి ముహూర్తం పెట్టు" అన్నాడు మళ్ళీ.

తెల్లవారింది. మాధవి తల్లితో "నీవు నాన్నగారు ఎప్పుడూ వైజాగ్ రానేలేదాయె మీ ఆరోగ్యానికి వైజాగ్ వాతావరణం చాలా బాగుంటుంది. మనుమలతో కాలక్షేపం చేద్దురుగాని." ప్రక్కనే కాఫీ తాగుతున్న నరసింహారావు కూడా! "అవునండీ! అత్తయ్యగారూ! మీరు నన్ను పెద్దకొడుకు అని అంటారు గదా? మోహన్ ఒకటీ నేను ఒకటీ కాదు. మీరు విశాఖ తప్పక మాతో రండి అన్నాడు. ప్రక్కనే వున్న మోహనరావు ఏమీ మాట్లాడలేదు. అతని ముఖంలో మాత్రం పెద్దయావిడకి అమ్మ నాన్నలమీద ప్రేమ ఎక్కువయింది అన్నట్లు భావం స్పష్టంగా కనబడుతూంది. ఒక్కొక్కసారి కంటి చూపులోనే కోటి అర్థాలు కనబడుతాయి. నోటితో మాట్లాడితే సమాధానం చెప్పే అవసరం వస్తుందిగానే కంటి చూపుకి మౌనమే సమాధానం గదా?

మూడవరోజున మాధవి వాళ్ళు తల్లితండ్రిని తీసికొని వైజాగ్ వెళ్ళేరు. మాధవి మనస్సుకి కొంచెం తృప్తిగానే వుంది యిప్పుడు పెళ్ళయి యిన్నాళ్ళయినా తల్లీ తండ్రి తమ ఇంటికి ఎప్పుడూ రానేలేదు.

వారం రోజులనుండీ శాంతమ్మగారు వియ్యపురాలితోను మనుమలతోనూ బాగానే కాలక్షేపం చేస్తున్నారు. మాధవరావుగారి మొహంలో మాత్రం ఏదో వేదన అసంతృప్తి స్పష్టంగా కనిపిస్తూంది. తన పిల్లలని భుజాలమీద ఎక్కించుకుని పాటలు నేర్పి కర్రసాము నేర్పిన తన తండ్రి ముఖంలో ఎంతమార్పు. భగవంతుడు నిర్గుణుడు, నిరాకారుడు అంటారు గదా! అంటే అసలు భగవంతునికి రూపమేలేదు అని కాదు దాని అర్థం. భగవంతుడు ఎప్పుడు ఏ రూపం, ఏ ఆకారం ధరిస్తాడో ఎవరూ నిర్ణయించలేరుగదా! అంశ అంశీ భారం, అద్వైత సిద్ధాంతం చెప్పినట్లుగానే మానవుని మనస్సు కూడా వారి యొక్క బాధ్యతలని బట్టి, సామాజిక ఆచారాలు, కట్టుబాట్లని బట్టి, వయోభేదాన్ని బట్టి మారుతూంటుంది కాబోలు.

"ఆడపిల్ల వివాహం అయ్యేవరకూ ఆ పిల్ల బాధ్యతలు, హక్కులు, బాగోగులు తల్లిదండ్రులకే. కానీ యింకొక యింటికి వెళ్ళిన తర్వాత వారి యింట్లో వారం రోజులుండటం కూడా శత్రువుల యింట్లో ఆతిధ్యంలా వుంటుందా? అవును మరి ఆడపిల్లయింటి పేరు మారి పరాయిదయింది గదా! మనదనుకుంటే మాత్రం సంఘం వూరుకుంటుందా!

ప్రతివారి మనస్సులో అంతేనేమో. ఒకప్పుడు తను లేనిదే అన్నయ్య ఏమీ తినేవాడుకాదు. ఇప్పుడు అన్నయ్య, తనూ సంవత్సరాల తరబడి ఒకళ్ళని ఒకళ్ళు చూసుకోకుండా వుండటం లేదా! ఇప్పుడు స్వీట్ యిష్టం వుండచ్చు. కొన్నాళ్ళకి ఆ యిష్టం మారిపోయి హాట్ రుచిగా వుండవచ్చు.

ఆవిధంగానే అమ్మకూ నాన్నగార్కి తనమీద హక్కు పోయిందన్నమాట. ఈ వరుసలో మాధవి మనసు పరుగులు పెడ్తూంది.

మధ్యాహ్నం భోజనాల తర్వాత మాధవి అత్తగారితో పిచ్చాపాటీ మాట్లాడటానికి ప్రక్కింటి సుభద్రమ్మగారు వచ్చింది. వియ్యపురాలితోపాటు శాంతమ్మగారు కూడా అక్కడ కూర్చుంది.

"ఈవిడ మీ వియ్యపురాలా అమ్మా! వచ్చి ఎన్నాళ్ళయిందీ. ఏమిటో నన్ను మద్రాసులో వున్న మా అమ్మాయి వచ్చి వైద్యం చేయించుకోమంటుంది గానీ – ఏం వెడతామండీ కూతురింటికి వదినగారూ!" అని దీర్ఘాలు తీసింది సుభద్రమ్మ.

ఆ మాటలు వింటూనే శాంతమ్మగారి మొహం వివర్ణం అయిపోయింది. అసలే తెల్లని మనిషేమో! పిండి బొమ్మే అయింది.

ఇతరులని బాణాలలాంటి మాటల్తో బాధిస్తే కలిగే ఆనందం ఎల్లాటిదో ఆ విషయం ఆ కోవలో వారే సాహిత్య సృష్టి చేస్తేగానీ మనకి తెలవదు.

నళిని మేనమామగారు ఆ వూళ్ళో వుంటున్నారట. వాళ్ళు మాధవరావునీ, శాంతమ్మగారినీ చూడటానికి వచ్చేరు. నళిని మేనమామ భార్య మేఘంలేని పిడుగులా "ఏమే! అమ్మాయీ! మీ అమ్మ బంగారం అంతా నీ ఒక్క దానివే తీసికుందామనుకుంటున్నావా? తద్దినాలు పెట్టేది కొడుకూ కోడలూ సుమీ. అంది. మాధవి ముఖంలో కత్తి వాటుకి నెత్తురు చుక్క లేదు. "ఏమిటీ నేను అమ్మ బంగారం తీసుకుందామని అమ్మా వాళ్ళని యిక్కడికి తీసికొచ్చానా? నిజం చెప్పాలంటే అమ్మ వంటి మీద వున్న వస్తువుల వివరాలు గురించి తాను యింత వరకూ ఎప్పుడూ ఆలోచించనే లేదు. 'యద్భావం తద్భవతి' అని ముందుకేఅన్నారేమో!

మరునాడు ప్రొద్దున్నే "ఈ రోజు మధ్యాహ్నం 12 గంటలకు మెయిలుందిటమ్మా! మేము ఆ బండికి వెడతాము' అంది శాంతమ్మగారు. తాను అమ్మకీ నాన్నగారికీ కొంతయినా వుపశమనం కలిగించాలని తీసి కొచ్చింది. తానేమయినా ఉపశమనం కలిగించిందా? మరింత పెంచిందా!

ఆడ పిల్లలు పెళ్ళిళ్ళయి అత్తవారిళ్ళకు వెడతారు. మగ పిల్లలు ఉద్యోగాలమీద పొరుగూళ్ళు వెడతారు తమ భార్యలతో. మిగిలిన ముసలి దంపతులు తమ వార్థక్యంలో ఏం చేయాలి? అల్లుడు మంచి వాడయినా కూతురింటికి వెడితే లోకం వూరుకుంటుందా! లోకంతో మనకేమిటనుకోవాలా? కోడలు మూతి ముడుచుకుంటే, కొడుకు మౌనం వహిస్తుంటే అక్కడ మనశ్శాంతి లభిస్తుందా! మనుమలలో మనశ్శాంతి వెతుక్కోవాలా?

కొద్దో గొప్పో వసతి వుంటే స్వగ్రామంలో క్లుప్తంగా జీవిస్తే నిండ తనం నిలుస్తుందా? వాన ప్రస్థాశమం పూర్వకాలంలోది గుర్తు తెచ్చుకోవాలా?

విదేశాలలో లాగా మన దేశంలో కూడా వృద్ధులకు


"తలనొప్పికోసం ఎన్నో
వాడి చూశాను...
అయితే అత్యుత్తమంగా పనిచేసేది సారిడన్!"
ఒక్క బిళ్ల సారిడన్ వేసుకుంటే చాలు. మీ తలనొప్పి క్షణంలో వదిలి పోతుంది. కారణం, ఔషధ పరిశ్రమలో ప్రపంచ నేతలైన రోష్‌వారు పరిశోధించి రూపొందించిన అద్వితీయ ఔషధ సూత్రం సారిడన్‌లో ఉండడమే!
కనుక, ఈసారి మీకు తలనొప్పి వచ్చినప్పుడు గట్టి మందే వేసుకోండి. సారిడన్ తీసుకోండి.
Saridon
సారిడన్
ట్రేడ్‌మార్కు 'రోష్'
ఒక్కటి, నిజంగా పనిచేసేది.

RPL-1205

పూజలో మధ్యో విఘ్నం కలిగితే.....

సాధారణంగా మానవులు పూజలు ఏదో కోరిక మనస్సులో ఉంచుకొనే జరపుతూ ఉంటారు. అలా కాకుండా సర్వ సాధారణంగా జరిగే వినాయక పూజ, లక్ష్మీ పూజ మొదలైనవి కూడా "ఇష్ట కామ్యార్థ సిద్ధ్యర్థం" అనే సంకల్పంతో నే జరుగుతాయి. ఏ పూజ అయినా చిత్త శుద్ధితో స్థిరంగా కూర్చుని జరుపవలసినదే! ఆ పూజ నిర్విఘ్నంగా జరిగితే సంకల్పం నెరవేరుతుంది. పూజలో నడుమ విఘ్నం కలిగితే సంకల్పం నెరవేరక పోవడమే కాక విపరీత ఫలం కలుగుతుంది.

రావణుడు రాజుల నందరినీ జయించాననే గర్వంతో కార్త వీర్యార్జునుడిపైకి వెళ్ళాలని సంకల్పించి, అతని రాజధాని అయిన మాహిష్మతీ నగరానికి వెళ్ళాడు. తమ మహారాజు అక్కడ లేడనీ, యువతులతో కూడా శర్మదా నదికి వెళ్ళాడనీ మంత్రులు చెప్పారు.

"ఓహో! నేను వస్తున్నానని భయపడి మీరాజు పారిపోయాడా?" అని అంటూ రావణుడు తానూ ఆ నర్మదా నదికే

[redacted]

బులుసు వేంకట రమణయ్య

వెళ్ళాడు. అర్జున చక్రవర్తి యితరులవంటివాడు కాడనీ, శివుని పూజించి, ఆ దేవుని అనుగ్రహంవల్ల విజయం సాధించవచ్చుననీ నిశ్చయించి, అతడు ఆ నదీ తీరమందలి ఇసుక తిన్నెపయి శివలింగాన్ని ప్రతిష్ఠించి నియమంతో పూజ ప్రారంభించాడు. ఆ సమయములో కార్తవీర్యార్జునుడు, తన సహస్ర బాహువులతో నదీ ప్రవాహానికి అడ్డంగా కట్ట కట్టి, ప్రవాహాన్ని అడ్డి జల క్రీడ లాడసాగినాడు. అడ్డు తగిలినందున నదీ ప్రవాహం పడమటి దిక్కున ప్రవహింపలేక తన మార్గాన్ని తూర్పుగా మళ్ళించింది. ఆ ప్రవాహం రావణుడు కూర్చున్న సైకతం ఆక్రమించి పూజా ద్రవ్యాలను ధ్వంసం చేసింది. ఆ నది పొంగడానికి కారణం తెలుసుకొని రమ్మని రావణుడు మంత్రులను పంపాడు. వారు విషయం తెలిసికొని వచ్చి అర్జున చక్రవర్తి నదికి అడ్డంగా కట్ట కట్టి ప్రవాహాన్ని మళ్ళించాడనీ, ఆ ప్రవాహం వల్లనే పూజా ద్రవ్యాలు కొట్టుకుపోయాయని చెప్పారు. పూజలో ఉన్న రావణుడు, కోపంతో తటాలున లేచి కార్తవీర్యునితో పోరాడుటకు సిద్ధమయ్యాడు. శివ పూజ సగంలో నిలిచిపోయింది. ఇలావిఘ్నం కలగడంవల్ల రావణుని సంకల్పం నెరవేరలేదు. విపరీత ఫలమే కలిగింది. విజయానికి బదులుగా కార్తవీర్యునితో డి యుద్ధంలో అపజయమే కలిగింది. ఆ చక్రవర్తి రావణుని బంధించి చెరలో ఉంచడం జరిగింది. అందువల్ల పూజ చేసేటప్పుడు మనశ్శరీరాలు రెండిటికీ చలనం ఉండకూడదు. □



శాంతిని కల్పించే స్థావరాలేమైనా వున్నాయా!

*　　　*　　　*

మాధవరావు శాంతమ్మ ఏలూరు వెళ్ళి 15 రోజులయింది మాధవి సాయంకాలం స్కూలు నుండి వచ్చే పిల్లలకోసం ఎదురు చూస్తూ వీధి గదిలో నిలుచునివుంది ఇంతలో పోస్ట్‌మేన్ ఒక జాబు యిచ్చి వెళ్ళాడు.

'అమ్మా! మాధవీ! మేము క్షేమంగా చేరాము. చి. రవి, కృష్ణ, రమ బాగా చదువుకుంటున్నారని తలుస్తాను. అన్నట్లు మన యింట్లో ఉత్తరభాగం, దక్షిణ భాగం ఏద్దె కిమ్మని బలవంతం చేస్తే యిచ్చేను అద్దె కున్న వాళ్ళకి మన రవి, కృష్ణ, రమ వయసు పిల్ల లున్నారు వాళ్ళు అచ్చంగా మన వాళ్ళలాగే మా దగ్గఱ ఎంతో చనువుగా వుంటున్నారు. కాలక్షేపం బాగానే అవుతూంది పేపరు ఏజన్సీ కూడా తీసుకున్నాను మీ క్షేమ సమాచారములు వెంట వెంటనే తెలుపుతూండండి' ఇట్లు మాధవరావు

ఉత్తరం చాలా సాదాగా వున్నా నాన్నగారిలో నూతనోత్సాహం కలిగినట్లు మాధవికి అనిపించింది. అమ్మా నాన్నగారు ప్రక్క వాళ్ళ పిల్లలలో తమ మనుమల్ని చూసుకుంటున్నారు. తన వారు, పైవారు అను భేదము లేకుండా అందరినీ సమానంగా చూడగలగాలంటే అందుకు చాలా సాధన, మనో నిబ్బరం అవసరం.

ఒక కొత్త సమస్య మన ఎదుట నిలిచినపుడు కొంత సేపు కలవరపడటం తర్వాత పరిష్కారమార్గం ఆలోచించి అనుసరించటం సహజం కాబోలు. అమ్మ నాన్నగారి జీవితం యిటువంటి కొంతమంది వృద్ధ దంపతులకు వేక్సినేషన్‌లా పని చేయవచ్చు మనం వూహించని కష్టాలను ఎదుర్కోవటం వాటిని పరిష్కరించుకోవటం కొంచెం తేలికే!

తాము కన్న వాళ్ళమీద మమతాను బంధాలు పెంచుకోవటం మానవ సహజం వారు దూరంగా వున్నప్పుడు, వారిలో మమత కరువైనప్పుడు పిల్లన గ్రోవిలో వలె శరీరమంతా కూడా శూన్యంగా అనిపించటం కూడా అంత సహజమే! ఎప్పటికప్పుడు కొత్త గాలిని నింపి కొత్త నాదాలు పలికించటంలో నే వుంది జీవిత గమనమంతా!

ఇంతవరకూ పెను గాలికి అల్ల కల్లోలమ్మైన అలలవలె చెలరేగేయి మాధవి మనస్సులో భావ తరంగాలు. ఇప్పుడు మాత్రం ప్రశాంత వాతావరణంలోని మానస సరోవరంవలెవుంది ఆమె మనసు.

వారఫలం

5-10-1984 శుక్రవారం మొదలు 11-10-1984 గురువారం వరకు

★ **మేషం :** ఒకానొక వ్యాపార విషయం అనుకూలమా? కాదా? అనే ఆందోళనతో వారం గడుస్తుంది. శ్రమకరమైన అప్పులు వసూలు కాగలవు. వృత్తియందు కొంత మెరుగు కనిపిస్తుంది. ఆరోగ్యమందు శ్రద్ధ అవసరం. స్త్రీలకు : నగల సేకరణకు, గృహానందానికి అవకాశం గలవారం.

★ **వృషభం :** అనుకొన్నది, అనుకొన్నట్లుగా ధనాదాయం చేకూరుతుంది. ఇతరుల చేతినుండి చేరవలసిన ద్రవ్యం ఆలస్యంగా చేరవచ్చు. ఒకరిద్దరు మిమ్ము మోసగించాలని యత్నిస్తారు. హుషారుగా ఉండాలి. ఇటీవలి యిబ్బందులు తొలగుతాయి. స్త్రీలకు : కళానైపుణ్యం ద్రవ్యాదాయానికి ఆస్కారం కాగలదు.

★ **మిధునం :** మాటకు విలువ పెరుగుతుంది. స్థానికంగా పేరు అభివృద్ధినందగలదు. చాలకాలంగా అందని ద్రవ్యం అందటం, అవసరాలు తీరటం గమనించగలరు. చుట్టుప్రక్కలవారి గొడవ అధికం అయ్యే రోజులు. స్త్రీలకు : శ్రమిస్తే ఆదాయం, కార్యానుకూలత చేకూరుతుంది. విలువగల వస్తు సేకరణకు అవకాశమున్నది.

★ **కర్కాటకం :** సాహితీ రంగాన పేరు పెంపులు చేకూరుతాయి. రచనా వ్యాసంగం సత్ఫలదాయకం కాగలదు. వస్త్ర సేకరణకు అనుకూల వారం. విరోధి వర్గం లొంగిపోగల కాలం. ఎలాగైనా మీరు పట్టిన పట్టు ఒకానొక విషయంలో నెరవేరి తీరుతుంది. సంతానం మూలకంగా ఆనందం చేకూరుతుంది.

★ **సింహం :** రాజకీయంగా మేలున్నది. సరుకుల రవాణా రీత్యా లాభదాయకం. సభానందం కొందరకు చేకూరుటకు ఆక్షేపణ లేదు. మిత్ర సహాయ సంపత్తులు లభ్యం కాగలవు. వ్యాపార రీత్యా అనుకూల వారంగా గ్రహించి శ్రమించేది స్త్రీలకు : రాకపోకల్లో జాగ్రత్త అవసరం. వస్తువులు పోతా యేమో గమనించండి.

★ **కన్య :** మిత్రులవలె సంచరించే వారే మీకు అపకారం తల పెట్టనున్నారు. చాలమందికి ప్రయాణ మూలకంగా అనవసర ప్రయాస ఏర్పడుతుంది. నాటక, నృత్య రంగానుభవం గల వారికి, 'సినీ' సంబంధంగా అనుకూలత ఏర్పడనున్నది. స్త్రీలకు : గృహానందం, ఆరోగ్యమందు పెంపు సంభవం.

★ **తుల :** విపరీతమైన ఆశకు లోను కావటంతో యిబ్బంది పడనున్నారు. అవమానానికి గురి అయ్యే పరిస్థితులుండవచ్చు. వ్యాపార నష్టం కూడ కొందరకు చెప్పదగిన అంశం. ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకోవాలి. స్త్రీలకు : అన్ని విధాలా యిబ్బందికరమైన వారం. ధనాదాయంలో కూడా లోపం కనిపించనున్నది.

★ **వృశ్చికం :** నూతనాంశాలు తెలిసికోగలరు. వస్తు సేకరణకు అవకాశం, కావలసిన డబ్బు సమయానికి అందటం గ్రహింపగలరు. వ్యాజ్యం ఏదైనా ఉంటే యిప్పట్లో సానుకూలం అయ్యే మార్గం లేదు. ఉద్యోగమందు యిబ్బందులుంటాయి. స్త్రీలకు : అశాంతికి ఆకరం, ఆరోగ్య భంగం.

★ **ధనుస్సు :** నూటికి నూరు పాళ్ళు మీకు మేలే జరుగుతుంది. పుణ్య కార్యాలు నెర వేరుతాయి. బంధు మిత్ర సమాగమానికి ఆస్కారం. ఉద్యోగ రీత్యా చేసిన యత్నాలు విఫలమవుతాయి. ఉప కృతి కావించవలసిన ఘట్టాలుంటాయి. వైజ్ఞానిక రంగంలో మేలున్నది. స్త్రీలకు : వృత్తియందు పెంపు, కించిత్తు ఆదాయం.

★ **మకరం :** అనుకూల వాతావరణం ఉండుట చేత, అన్ని రంగాలలో మేలు పొందనున్నారు. అయిన వాళ్ళకు సహాయం చేయటంతో కాలం వ్యయించగలరు. ఇతరుల సొత్తును ఆశించగల సన్నివేశాలుంటాయి. స్త్రీలకు : ఉద్యోగమందు ప్రమోషన్' ఆశింపదగిన సమయం.

★ **కుంభం :** పరాయివారితోనో, కుటుంబ సభ్యులతోనో తగాదాలుండగలవు. ఓర్మితో కాలం గడపాలి. ప్రయాణాలుంటాయి, తద్వారా నష్టమే సంభవించవచ్చు. రాజకీయంగా అనుకూలత సంభవం. కొందరకు ఔషధ సేవ అవసరం.

★ **మీనం :** నూతనాంశాలు గ్రహింపగలరు. ఆదాయమున్నది. వ్యాపారం బాగా సాగిపోయే వారం. క్రయ విక్రయానుకూలత గలదు. వయసుమీరిన వారు వారాంతాన జాగ్రత్త పడాలి. స్త్రీలకు : కళారంగాన ప్రసిద్ధి, ధన లబ్ధి, ఉద్యోగాభివృద్ధి.

–విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి

వ్యక్తిగతం



అగస్టు 24న ఢిల్లీ- శ్రీనగర్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ బోయింగ్-737ని ఏడుగురు సిక్కు తీవ్రవాదులు దారి మళ్ళించి మొదట పాకిస్తాన్‌కి ఆ తర్వాత దుబాయ్‌కి తీసుకు వెళ్లినప్పుడు ఆ విమానంలో ఉన్న ఎయిర్‌హోస్టెస్‌లు కుమారి అనితాసింగ్, కుమారి ఊర్వశీవర్మ, కుమారి సంబల్‌హసన్. ఈ ముగ్గురు అంతకు ముందే ఇండియన్ ఎయిర్‌లైన్స్‌వారి విమానాలు దారిమళ్లింపుకి గురైనప్పుడు తీసుకోవలసిన ప్రతి చర్యలపై నిర్వహించిన 10 వారాల ప్రత్యేక శిక్షణని పొందారు. అందువల్లనే అలాంటి భయంకరమైన పరిస్థితినించి బయటపడినా చిరునవ్వుతో ఉన్నారు. ప్రత్యేక శిక్షణలో వీరికి హైజాకర్ల విశ్వాసాన్ని చూరగొనటం, భయాందోళనలకి గురైన ప్రయాణీకులని ఉపశమనపరచడం, కాక్‌పిట్‌లో సిబ్బందికి రహస్య సంకేతాల ద్వారా సహకరించడంతో పాటు మనస్తత్వ శాస్త్రంలో కూడా కొంత తర్ఫీదు ఇస్తారు. ఈ ప్రత్యేక శిక్షణ కారణంగానే గగుర్పాటు కలిగించే భయంకరమైన పరిస్థితిలో 38 గంటల పాటు తాము ఎంతో నిబ్బరంగా, సమయ స్ఫూర్తితో ధైర్యంగా వ్యవహరించగలిగామని వారు అన్నారు.

కొత్త సీరియల్ ప్రారంభం!

నిండు పున్నమి.

ఆకాశంలో అందమైన తళుకులతో కిలకిలమని నవ్వుకుంటున్న తారల మధ్య సరసాలాడుతున్నాడు చంద్రుడు.

పిండారపోసినట్లున్న ఆ వెన్నెలను చూస్తుంటె ఏ కవి హృదయం పొంగిపొరలదు! ఏ గాయకుని కంఠం రాగాలు పలికించదు! ఏ కొత్త జంట మురిసిపోదు.

దేదీప్య

కంచుమర్తి వెంకటేశ్వరరావు

డాబా మీద పడుకుని తదేకంగా ఆ దృశ్యాన్నే చూస్తోంది దేదీప్య. ఆమె చూపులు వినీలాకాశంమీద ఉన్నా మనసు మాత్రం మరో లోకంలో ఉంది. ఆ రోజు ఉదయం తనెదుట నిలబడి తనవైపు చిరునవ్వులు వెదజల్లిన ఆరేళ్ళ పాప రూపం ఇంకా కళ్ళముందు మెదులుతూనే ఉంది.

స్టాఫ్ రూంలోంచి బయటకు వచ్చిన దేదీప్యను 'గుడ్‌మోర్నింగ్ టీచర్' ముద్దుగా విష్ చేసిన ఆ పాపను రెండు క్షణాలు కళ్ళార్పకుండా చూసింది.

ఆ పాప రూపురేఖలు ఆమెను కలవర పెట్టాయి.

సరస్వతి పుస్తకంతో భుజం మీద కొట్టడంతో దేదీప్య ఉలిక్కిపడి సెకండ్ స్టాండర్డ్ క్లాసు రూంలోకి వెళ్ళింది. లెసన్ చెబుతుందేగాని ఆలోచనలన్నీ ఆ పాప గురించే.

ఆ పాపలో కొట్టొచ్చినట్లు కనబడుతున్న అవంతి పోలికలు కళ్ళముందు మెదిలాయి.

ఆ పాప ఎవరు ?

అవంతి పోలికలు ఆ పాపకెలా వచ్చాయి.

ఆలోచనల కందడంలేదు దేదీప్యకు.

సాయంత్రం ఇంటికి రాగానే పెట్టెలోంచి ఒక ఫోటో తీసింది. అది అవంతి ఫోటో. దేదీప్యకు కన్నీరాగలేదు.

''ఏమిటే... అంత దీక్షగా చూస్తున్నావు.''

తల్లి పార్వతమ్మ కాఫీ కప్పు టేబిలుమీద పెడుతూ కూతురు వాలకం చూసి అడిగింది.

కన్నీటితో తల్లిని చూసింది దేదీప్య.

పార్వతమ్మ చలించిపోయింది.

''అమ్మా... అక్క బ్రతికే ఉందంటావా''

దేదీప్య ప్రశ్నకు ఏం జవాబు చెప్పగలదు. పెద్ద కూతురు దూరమైనప్పటి నుండి తలచుకుని బాధపడని రోజు లేదు. ఈరోజు దేదీప్య అంత సూటిగ అడిగితే తట్టుకోగలదా పార్వతమ్మ.

''అంతా మన ఖర్మ...అందరినీ అన్యాయం చేసి తన దారి తను చూసుకుని వెళ్ళిపోయింది.''

దుఃఖాన్ని దిగమింగుకుంటూ అక్కడ నుండి వెళ్ళిపోయింది పార్వతమ్మ. తల్లి ఎంత బాధపడుతుందో గ్రహించిన దేదీప్య మనసు చివుక్కుమంది. అలా అమ్మను అడగకుండా ఉండవలసింది. అమ్మ ఏంచేయగలదు. అక్క దూరంకావడానికి కారణం నాన్న. ఆరోజు నాన్న అలా ప్రవర్తించకుండా ఉంటే అక్క అందరినీ విడిచి దూరమయ్యేది కాదు.

భోజనం అయిందనిపించి డాబా మీదకు వచ్చింది.

ఏడేళ్ల క్రిందట వెళ్ళిపోయింది అక్క.

ఈరోజు అక్క పోలికలు పుణికిపుచ్చుకున్న ఆ పాప కళ్లముందు మెదలగానే దేదీప్యలో కలిగిన ఆరాటం అంతా ఇంతా కాదు.

ఆ పాప ఎవరు ?

అక్క కూతురా ...

అక్క బ్రతికేఉందా ...

ఇది నిజమైతే ...

ఆ ఊహకే పొంగిపోయింది.

రేపు ఆ పాప గురించి తెలుసుకోవాలి.

రేపు తొందరగా వస్తే బాగుండును.

ఆలోచిస్తూ నిద్రలోకి జారుకుంది దేదీప్య.

2

ఉదయాన్నే లేచి స్నానపానాలు ముగించి టిఫినుబాక్స్ పట్టుకుని స్కూలుకు బయలుదేరింది దేదీప్య. దారిలో అన్నీ ఆలోచనలే.

పాపను చూడాలి...

పాపతో మాట్లాడాలి...

పాప గురించి తెలుసుకోవాలి ..

స్కూల్లో అడుగుపెట్టి దేదీప్య అప్పుడే రిక్షాల్లోంచి, కార్లలోంచి దిగుతున్న పిల్లలను చూసింది. తోటలోని మల్లెలన్ని కదలివస్తున్నట్లుగా తెల్లని యూనిఫారంలో పిల్లలు చూడ ముచ్చటగా ఉన్నారు. ఆ పిల్లల ముద్దులొలికే మాటలు, చేతలు చూడ ముచ్చటగా ఉంటాయి. పాఠం చెబుతున్నప్పుడు చెంపలకు చేతులాన్చి కళ్ళప్పగించి ఆ పిల్లలు చూస్తుంటే, ఏదీ అరంకాని ఆ చిన్న వయసులో అన్నీ తెలు

కోవాలనే తపన ఆ కళ్ళల్లో స్పష్టమవుతుంది. కల్మషం ఎరుగని ఆ చిన్న హృదయాలు అమృత కలశాలు.

దేదీప్య చూపులు ఒకచోట ఆగాయి.

స్కూలు గేటు దగ్గర అప్పుడే ఆగిన కారు లోంచి ఒకతను ఆ పాపను ఎత్తుకుని దిగి లోపలకు వస్తున్నాడు. ఫుల్ సూటులో హుందాగా ఉన్న అతను చూపరులకు ఆకర్ష ణీయంగా ఉన్నాడు. కళ్ళకున్న గాగుల్సు మరింత అందాన్నిచ్చాయి. నుదుటమీద పడిన వెంట్రుకలు అందంగా కదులుతున్నాయి.

తనను తాను సంబాళించుకుంది దేదీప్య.

తనెవరు?

అతనెవరు ?

అతని గురించి ఆలోచిస్తున్నానేమిటి ?

తను తెలుసుకోవలసింది ఆ పాప గురించి.

హెడ్ మిస్ట్రెస్‌గారు మిమ్మల్ని రమ్మన్నా రంటూ బంట్రోతు వచ్చి చెప్పడంతో ఆలోచ నలకు విరామమిచ్చింది.


హెడ్ మిస్ట్రెస్‌రమ్మందంటే ఆస్కూల్లో అందరికీ భయమే. ఎటువంటి పొరపాటు జరిగినా నిముషాలమీద పిలిపించి మరీ చివాట్లు పెట్టడం ఆవిడ అలవాటు. లెసన్స్ చెబుతున్నప్పుడు తప్పు దొర్లినా, క్లాసుకు ఎటండవడం లేటయినా సహించదు. అందుకే అందరూ జాగ్రత్తగా ఉంటారు.

ఈ రోజు తనని పిలిపించిందంటే చివాట్లు తప్పవు...

అలా అనుకుంటూనే లోపలకు వెళ్ళబోయి గుమ్మం దగ్గరే ఆగిపోయింది.

అడుగు ముందుకు వేయలేకపోయింది.

ఇంతకు ముందు కారులోంచి దిగిన యువకుడు హెడ్ మిస్ట్రెస్‌కు ఎదురుగా కుర్చీలో కూర్చుని మాట్లాడుతున్నాడు.



అతని ఒడిలో పాప.

హెడ్ మిస్ట్రెస్ దేదీప్యను చూసి లోపలకు రమ్మంది.

అతను వెనక్కుతిరిగి చూసాడు. అతని చూపులు దేదీప్య చూపులతో క్షణకాలం కలుసు కున్నాయి.

"వీరు శివప్రసాద్ ... ఈ ఊర్లో పేరు మోసిన డాక్టర్ రంగనాథంగారి అబ్బాయి. బ్యాంకు ప్రొబేషను ఆఫీసరు.

శివప్రసాద్‌గారూ, మీకు ముందే చెప్పాను మా దేదీప్య తెలివితేటలు గురించి."

హెడ్ మిస్ట్రస్ పరిచయం చేసింది.

దేదీప్య అతనికి నమస్కరించింది.

అతను చేతులెత్తాడు.

"దేదీప్యా .. శివప్రసాద్‌గారి అమ్మాయి శిరీషకు నీవు రోజుకొక గంట ట్యూషను చెప్పాలట. మంచి టీచరు గురించి అడిగితే నీ పేరు 'సజస్ట్' చేసాను ఆర్‌యూ ఎగ్రిడ్."

దేదీప్య మాట్లాడలేదు.

"ఎనీ డౌట్"

"నాకు ట్యూషన్లు చెప్పడం ఇష్టంలేదు" అంది నెమ్మదిగా.

"చూడు దేదీప్యా, ట్యూషన్లు చెప్పి డబ్బు సంపాదించే అవసరం నీకు లేదని తెలుసు. ట్యూషన్లు చెప్పడం ప్రభుత్వ చట్టాన్ని గౌరవించక పోవడమేనని నువ్వనుకుంటున్నావు. కానీ శిరీషకు నువ్వు చెప్పే ట్యూషను డబ్బు కోసం కాదు. ఒక మంచి పని కోసం. మన ఇంట్లో మన పిల్లలకు ఉదయం, సాయంత్రం ఎలాగైతే వీలు చూసుకుని పాఠాలు చెబుతామో అలా చెప్పాలి. రోజుకొక గంట సాయంత్రంవేళ షికారుకు వెళ్లినట్లు ఒక గంట వెళ్లి లెసన్స్ చెప్పిరా."

వివరించింది హెడ్ మిస్ట్రెస్.

దేదీప్య ఆలోచించింది.

శిరీషను చూసింది.

అవంతి పోలికలు అచ్చుగుద్దినట్లు కనబడు తున్నాయి. అక్క గురించి తెలుసుకోవాలంటే ఇది ఒక మంచి అవకాశం. సరేనంది.

శివప్రసాద్ నిలబడ్డాడు.

"థేంక్యూ మేడమ్... మా శిరికి మంచి టీచరును ఇచ్చారు. నేను ఆఫీసునుండి వచ్చి శిరిని తీసుకెళ్ళేటప్పుడు దేదీప్యగారిని కూడా తీసుకెళతాను" అని చెప్పి వెళ్ళిపోయాడు.

దేదీప్య శిరీషను తీసుకుని క్లాస్‌రూంకు వెళ్లింది.

3

ఐదయింది. పిల్లలు బిలబిలమంటూ బయటకు వచ్చారు.

స్టాఫ్ రూంలోంచి బయటకు వచ్చిన దేదీప్యకు గేటు దగ్గర శివప్రసాద్ కారు కనిపించింది. కారులోంచి దిగి తన దగ్గరకు డాడీ అంటూ పరుగెత్తుకుంటూ వచ్చిన శిరీషను ఎత్తుకుని లోపల కూర్చున్నాడు.

'రండి' దేదీప్యను పిలిచాడు.

అతని కారులో వెళ్ళాలా, వద్దాయని కొంత సేపు సంశయించింది. మరోసారి శివప్రసాద్ పిలవడంతో తప్పదన్నట్లుగా కారులో కూర్చుంది.

దారంటా శిరీష క్లాసులో పిల్లలు ఎలా అల్లరి చేస్తారో చెబుతుంటే శివప్రసాద్ నవ్వుతున్నాడు. శిరీష బుల్లిబుల్లి అల్లరి మాటలకు దేదీప్య కూడా చిన్నగా నవ్వింది.

కారు చిన్న బంగళా ముందు ఆగింది.

కారు హారనుకు లోపల నుండి బంట్రోతు బయటకువచ్చి శిరీషను ఎత్తుకుని తీసుకెళ్ళాడు.

అతనితో లోపలికి నడిచింది దేదీప్య.

గదిలో కూర్చోమని చెప్పి మేడమీదకు వెళ్ళాడు శివప్రసాద్. టీపాయ్‌మీదున్న వీక్లీలను తిరగేస్తూ అంతా పరిశీలించింది. ఇల్లు నీటుగా, అందంగా ఉంది.

నౌకరు రెండు కప్పుల కాఫీ తెచ్చిపెట్టాడు.

మేడమీంచిదిగిన శివప్రసాద్ మరో కుర్చీలో కూర్చుని ఒక కప్పు దేదీప్యకు ఇచ్చి తనొకటి తీసుకున్నాడు.

"ఏమిటి ఆలోచిస్తున్నారు. మీరు చాలా యాక్టివ్‌గా ఉంటారని హెడ్ మిస్ట్రెస్ చెప్పారు. మీరు మా శిరికి లెసన్స్ చెప్పాలంటె మీరెప్పుడూ నవ్వుతుండాలి. అలా అయితేనే మిమ్మల్ని శిరి లైక్ చేస్తుంది. మీరు ఏది చెప్పినా వింటుంది."

శివప్రసాద్ మాటలకు మరేం చెప్పలేదు దేదీప్య.

ఆయా శిరీషకు స్నానం చేయించి గౌను వేసి తీసుకొచ్చింది.

శివప్రసాద్ శిరీషను ముద్దు పెట్టుకుని సోఫాలో కూర్చోబెట్టాడు.

> ## మార్పు
>
> రాజులు తొలగి పోయినా
> రాజసం మలగి పోలేదు.
> పల్లకీలలో ఊరేగక పోయినా
> పరుల మీద స్వారి చేయడం
> మానలేదు.
> పట్టాభిషేకాలు చేసేవారు లేకున్నా
> ప్రభుత్వాలు వెలగబెట్టడం
> విడువలేదు.
> స్థితి మారింది తప్ప
> అహంకృతి మారలేదు.
> అసలైన హంత
> అంతరంగంలోని అహంత
> ఆ అహంత అంతర్థానం కానిదే
> చట్టాలు చేసినా
> తలలు తరిగినా ఉత్తదండగ.
>
> — డా. ఎల్లూరి శివారెడ్డి

"దేదీప్యగారూ ... మీరు రోజూ ఈ టైముకువచ్చి లెసన్స్ చెప్పాలి. మీకు ఆలస్యమైతే కారులో డ్రాప్ చేస్తాను ఇంటికి."

శివప్రసాద్ మాట్లాడుతుంటె నోట్లోంచి మాటలు రావడంలేదు దేదీప్యకు. అతని మాటలు...చూపులు...ఒక క్రొత్త అనుభూతిని కలిగిస్తున్నాయి. దేదీప్య వాలకం కనిపెట్టిన శివప్రసాద్ తనెదురుగా ఉంటె మాట్లాడదని గ్రహించి చిన్నగా నవ్వుకుంటూ మేడ మీదకు వెళ్లిపోయాడు.

ఊపిరి పీల్చుకుంది దేదీప్య.

అక్షరాలను గుండ్రంగా వ్రాసిన శిరీషను మురిపెంగా చూసింది దేదీప్య.

"టీచర్...బాగా వ్రాసానా..."

శిరీష రూపం, మాటలు, నవ్వు.

అంతా అవంతే.

"అక్కా.... ఎక్కడున్నావు. అందరినీ అన్యాయం చేసి ఎందుకు వెళ్లిపోయావు."

మనసు రోదించింది.

అప్రయత్నంగా కన్నీళ్ళొచ్చాయి.

శిరీష బిత్తరపోయింది.

"టీచర్... మీరు ఏడుస్తున్నారు"

శిరీష అలా అనగానే తత్తరపడి కన్నీళ్లు తుడుచుకుని శిరీషను కౌగిలించుకుని ముద్దులు కురిపించింది. ఇదంతా మేడ మీంచి శివప్రసాద్ గమనిస్తున్నాడన్న సంగతి దేదీప్యకు తెలియదు.

* * *

ఇంటికొచ్చిన దేదీప్య మంచం మీద వాలిపోయింది. ఆలోచనలు శిరీష చుట్టూ తిరుగుతున్నాయి.

రాత్రి తొమ్మిదయింది.

భోజనం దగ్గర కూర్చుని మెతుకులను కెలుకుతుంది. దేదీప్య ప్రవర్తన గమనించిన పార్వతమ్మ అడిగింది. నిన్న అవంతి గురించి అడిగినప్పటినుండి దేదీప్య అదోలా ఉండడం కనిపెట్టిన పార్వతమ్మ కంగారుపడింది.

'ఏమిటే... ఆ దీర్ఘాలోచన.'

తల్లి మాటకు జవాబివ్వకుండా భోజనం అయిందనిపించి తన గదిలోకి వెళ్ళిపోయింది. కొంతసేపటికి తండ్రి బలరాం గదిలోకి వచ్చాడు.

"దేదీప్యా... ఒక ముఖ్యమైన విషయం నీతో చెప్పాలమ్మా. ప్రశాంతంగా విని అర్థం చేసుకో. అవంతి పట్ల నేను మూర్ఖంగా ప్రవర్తించానని నువ్వనుకుంటె అది నీ తప్పు కాదు. అప్పటి పరిస్థితులు, నా మొండివైఖరి నన్నలా ప్రవర్తింపచేసాయి.

అవంతి లేని లోటు ఇప్పుడు కనిపిస్తుంది.

పెద్దకూతురు ఎవడితోనో లేచిపోయిందని అందరూ రకరకాలుగా గుసగుసలాడుతుంటె ఈ తండ్రి హృదయం ఎంత క్షోభించిందో నీకు తెలుసు. తర్వాత తెలుసుకున్నాను అవంతి తప్పు చేయలేదని. తన దారి తను చూసుకోవడంలో అవంతి పొరపాటు చేయలేదని. అది



"అమ్మాయిది ఆరేళ్ళ
ప్రాయం చేసేది భరత
నాట్యం, రేపిక లోకమే
నర్తనశాల
హర్షిస్తుందిక లోకం."

బోర్న్‌విటాతో పెరిగే ప్రాయం యిది యిక

వాళ్ళు మిమ్మల్ని మెచ్చుకునే రోజొకటి వస్తుందిక!

పెరిగే వయస్సులోని పిల్లలు మరే మాల్టెడ్ ఆహార పానీయమూ కాకుండా బోర్న్‌విటాయే ఎందుకు కావాలంటారు? రెండు తరాల్లోని తల్లిదండ్రులు వాళ్ళ పిల్లలకి యిక మరేదీ కుదరదని ఎందుకు పట్టుబడతారు?

కేవలం ఝామ్ అనిపించే రుచి మాత్రమే కాదు. మరి కేవలం బోర్న్‌విటా పేరు చూసీ కాదు. ఉంది అందులో మరేదో. ఉంది యింకా మరెంతో. అదే మరి బోర్న్‌విటా, పెరిగేందుకు తోడ్పడే ఆహార పానీయం.

క్యాడ్‌బరీస్
బోర్న్‌విటా
పిల్లలు సరిగ్గా పెరగడం,
అందుకే మరి బోర్న్‌విటా యివ్వడం.



తెలుసుకునేలోగా అందరికీ దూరంగా వెళ్ళి పోయింది. ఇప్పుడు ఎక్కడ, ఎలా ఉందో తెలియదు.

వెళ్ళిన తర్వాత నేను పెళ్ళి చేసుకున్నాను నాన్నా అని ఒక్కసారి వచ్చి చెప్పితే ఎంతో సంతోషించేవాడిని. కానీ నా ప్రవర్తనకు నా ముఖం మరి చూడకూడదని నిర్ణయించుకుంది అవంతి. ఏ తండ్రికీ ఏ కూతురూ ఇటువంటి శిక్ష వేయకూడదమ్మా.''

తండ్రి కన్నీళ్ళను చూసి చలించిపోయింది దేదీప్య.

అటు అమ్మ... ఇటు నాన్న...

కూతురు కోసం తల్లడిల్లిపోతున్నారు.

వీళ్ళను ఎలా ఓదార్చాలి ?

''దేదీప్యా... పిల్లల అదృష్టాన్ని కాదనే హక్కు పెద్దలకు లేదని తెలుసుకున్నాను. అవంతిని దూరం చేసుకున్నాను. నిన్ను కూడా దూరం చేసుకోలేను. నువ్వు కూడా ఎవరినైనా ప్రేమిస్తే చెప్పమ్మా. అతని కాళ్ళు కడిగి కన్యాదానం చేస్తాను. ఈ పేద తండ్రి అంతకన్నా ఇంకేం చేయలేడు. వేలకు వేలిచ్చి లక్షాధికారిని ఎలాగూ తీసుకురాలేను.''

అని అక్కడ నుండి వెళ్ళిపోయాడుబలరాం.

దేదీప్య అలాగే నిలబడిపోయింది.

4

బలరాంకు ఇద్దరమ్మాయిలు. పెద్దమ్మాయి అవంతి. అవంతి కంటే ఐదేళ్ళు చిన్నది దేదీప్య. అమ్మాయిలు తర్వాత అబ్బాయి కోసం చాలా కాలం ఎదురు చూసారు బలరాం, పార్వతమ్మ. కానీ పుట్టలేదు. చదువుల్లో, ఆటల్లో

అమ్మాయిల తెలివితేటలు చూసి మురిసి పోయేవాడు బలరాం. కొడుకులు లేరనే బాధను మరచిపోయారు ఇద్దరు.

''బలరాం... అమ్మాయిలిద్దరూ మహా ఘటికులోయ్... ఎందరు అబ్బాయిలు మీ అమ్మాయిలతో సరితూగుతారు'' అనేవారు చాలామంది.

బలరాం కలెక్టరాఫీసులో యుడీసీ. పెద్దగా ఆస్తులు లేకపోయినా ఆచారాలున్న మనిషి. సొంత ఇల్లుంది. తాహతుకు తగిన సంబంధాలు చూసి అమ్మాయిల పెళ్ళిళ్ళు చెయ్యాలనుకునేవాడు.


అవంతి బియ్యే ఫైనలియరు చదువుతుంటే దేదీప్య పదోతరగతిలోకి అడుగు పెట్టింది.

ప్రతి క్లాసులో ఫస్టు మార్కులు సంపాదించే అవంతి అంటే అందరికీ అభిమానమే. దేదీప్యకు అక్కంటే ప్రాణం. అవంతి కాలేజీకి వెళ్ళేవరకూ దేదీప్య పనులన్నీ చేసేది. దేదీప్యకు పాఠాలు చెప్పడం. జడ వేయడం, బట్టలు కుట్టడం చేసేది. సెలవుల్లో అవంతే దేదీప్యను బజారుకు, సినిమాలకు తీసుకుని వెళ్ళేది.

కూతుళ్ళిద్దరూ అలా కలివిడిగా తిరుగుతుంటే చూసి మురిసిపోయేవారు బలరాం, పార్వతమ్మ.

ఆరోజు ఆదివారం

ఇంట్లో కూర్చుని చదరంగం ఆడుకుంటున్నారు అవంతి, దేదీప్య. బయట నుండి బలరాంతో మరొక కొత్త మనిషి రావడం చూసి



ఇద్దరూ లోపలి గదిలోకి వెళ్ళిపోయారు. అతనికి యాభై ఏళ్ళుంటాయి.

''పార్వతీ... మీ అన్నయ్యగారొచ్చారు. కాఫీ తీసుకునిరా''

బలరాం కేకకు వంటింట్లోంచి కాఫీ పట్టుకుని వచ్చింది పార్వతమ్మ.

''బాగున్నారా అన్నయ్యగారూ !''

''ఏమిటోనమ్మా. అందరం కలిసి చాలా సంవత్సరాలైంది. ఎవరి దారి వాళ్ళు వెదుక్కోవడంతో దూరంగా వెళ్ళిపోయాం. నన్ను మీరంతా గుర్తుపడతారో లేదోననే భయంతో వచ్చాను. ఇల్లు కనుక్కోవడం ఎలా భగవంతుడా అనుకుంటుంటె బజారులో ఎదురయ్యారు బావగారు.''

అన్నాడాయన నవ్వుతూ.

''అంత త్వరగా మరచిపోతామా, మీరు మాట్లాడుతూ కూర్చోండి. ఈలోపల వంట పని చూస్తాను.'' అని పార్వతమ్మ అమ్మాయిలకు వచ్చి చెప్పింది అతను తనకు వరుసకు అన్నయ్యవుతాడని.

భోజనాలయింతర్వాత మాటల్లో అతను అసలు విషయం బయట పెట్టాడు.

''బావగారూ... ఈ ఊరు పని మీద వచ్చాను, అదీగాక మీతో ఒక ముఖ్యమైన విషయం మాట్లాడాలని వచ్చాను.''

''చెప్పండి'' బలరాం.

''మా అబ్బాయి ఎంకాం పాసై బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నాడు. మీరంగీకరిస్తే మీ పెద్దమ్మాయి అవంతిని మా వాడికి ఇవ్వమని అడగాలనుకుంటున్నాను. మీకు ఇష్టమైతే అమ్మాయినిచూడ్డానికి అబ్బాయిని పంపిస్తాను.''

అతని మాటలకు పొంగిపోయారు బలరాం, పార్వతమ్మ.

సంబంధం కాళ్ళదగ్గరకే వచ్చిందని.

''చాలా సంతోషం బావగారూ, మీ అంతట మీరు అడిగితేకాదనగలమా... మాకు అంతకన్నా కావలసిందేముంది. అబ్బాయిని పంపించండి మంచిరోజు చూసి'' అన్నాడు బలరాం సంతోషంతో.

ఆ రోజుండి అతను వెళ్ళిపోయాడు.

ఇదంతా గదిలోంచి వింటూనే ఉంది అవంతి.

ఇది జరిగిన పది రోజులకు ఆ రోజు అవంతి కాలేజీకి వెళ్ళింది. దేదీప్య స్కూలుకు బయలుదేరుతుంటే వెళ్ళవద్దన్నాడు బలరాం.

''దేదీప్యా... అక్కను చూడ్డానికి మధ్యాహ్నం విజయవాడ నుండి వస్తున్నారు. నువ్వు అమ్మకు సాయంగా ఉండు.''

అని చెప్పి బయటకు వెళ్ళాడు బలరాం.

దేదీప్యకు ఆనందంగా ఉంది.

అక్కను చూడ్డానికి వస్తున్నారు.

అక్కకు పెళ్ళవుతుంది.

ప్రక్కింటి, ఎదురింటివాళ్ళకు చెప్పేసింది అక్కను చూడ్డానికి పెళ్ళివాళ్ళొస్తున్నారని. అన్ని పనుల్లో అమ్మకు తోడుగా ఉండి సరదాగా తిరుగుతుంది.

మధ్యాహ్నం ఆఫీసుకు సెలవు పెట్టి స్టేషనుకు వెళ్ళి వాళ్ళను రిసీవ్ చేసుకుని ఇంటికి తీసుకొచ్చాడు బలరాం.

సాయంత్రం కాలేజి నుంచి వచ్చిన అవంతికి పరిస్థితంతా అర్థమైంది. మాట్లాడకుండా తన గదిలోకి వెళ్ళి బట్టలు మార్చుకుంది. అవంతి మనసు మనసులో లేదు. ఏవో ఆలోచనలు ఆమెను వెంటాడుతున్నాయి. పార్వతమ్మ మళ్ళీ వచ్చి త్వరగా తయారమ్మని చెప్పడంతో తప్ప దన్నట్లుగా లేచి బాత్‌రూంకు వెళ్ళి స్నానంచేసి కొత్త చీర కట్టుకుంది.

బలరాం అవంతిని తీసుకెళ్ళి కుర్చీలో కూర్చోబెట్టాడు.

తెల్లని శరీరపు ఛాయ... అందంగా అమరిన నీలంరంగు చీర... చెవులకు జూకాలు... మెడలో ఒంటిపేట గొలుసు... ఒక చేతికి గాజులు... మరో చేతికి రిస్టువాచి.

అవంతి అందానికి ముగ్ధుడయ్యాడు అతను.

అతని కళ్ళు సంతోషంతో మెరిసాయి.

ఆ రాత్రే వెళ్ళిపోయారు వాళ్ళు.

నా తల్లి అదృష్టవంతురాలంటూ మెటికలు విరిచింది పార్వతమ్మ.

''అమ్మా... ఇప్పట్లో నేను పెళ్ళి చేసుకోను.''

బాంబు పేల్చింది అవంతి.

పార్వతమ్మ, అప్పుడే లోపలకు వచ్చిన బలరాం నిర్ఘాంతపోయారు.

దేదీప్య కేం అర్థంకాలేదు.

''ఇంతలో నీకేమైందే... ఏం వయసు తక్కువనుకుంటున్నావా... కాళ్ళ దగ్గర కొచ్చిన సంబంధం. బంగారంలాంటి అబ్బాయి. ఇంత కంటె మంచి సంబంధం దొరుకుతుందా'' అంది పార్వతమ్మ గట్టిగా.

'అయినా నా కిష్టంలేదు.'

ఖచ్చితంగా చెప్పేసింది అవంతి.

''అవంతీ... నువ్వే ఆలోచించు. మంచి సంబంధం. మనం ఒప్పుకుంటేనే వాళ్ళు వచ్చారు. నువ్వు నా కూతురువు... ఈ నాన్న మాట తీసెయ్యవనే నమ్మకంతోనే వాళ్ళకు మాటిచ్చేసాను. అయినా నీకు ఎందుకు ఇష్టం లేదో చెప్పమ్మా.''

నెమ్మదిగా, అనునయంగా అడిగాడు

ఇవేమన పద్యాలు



తమకు గలుగు పెక్కు తప్పులు నుండగా
నొరులనేరమెంచు నోగునెపుడు
చక్కిలంబు జూచి జంతికేగినయట్లు
విశ్వదాభిరామ వినురవేమ.

చాలా సేపటివరకూ మాట్లాడలేదు అవంతి.

మళ్ళీ అడిగాడు బలరాం.

''క్షమించండి నాన్నా... నా కిష్టం లేదంతే.''

''అదే... ఎందుకు.''

అవంతి అమ్మా, నాన్నను చూసింది.

''నాన్నా... నేను ఒకతనిని ప్రేమించాను. మన కులం వాడు కాకపోయినా మంచివాడు... అతన్ని పెళ్ళి చేసుకుంటాను.''

అంతే...

బలరాం కోపంతో ఊగిసలాడేడు.

కూతుళ్ళను ముద్దుగా పెంచిన బలరాం, ఎప్పుడు కూడా చిన్న తప్పు చేసినా మందలించని బలరాం ఈరోజు అవంతి మీద చెయ్యి చేసుకోవడం అందరినీ ఆశ్చర్యపరచింది.

పార్వతమ్మ కళ్ళు నీటితో నిండిపోయాయి.

దేదీప్యకు ఏడుపు ఆగలేదు.

గబ గబ బయటకు వెళ్ళిపోయాడు బలరాం.

(ఇంకా వుంది)

పిల్లలు-అసూయ

పిల్లలు వారి మానసిక ప్రవృత్తులు



డాక్టర్ (శ్రీమతి) జయానాగరాజు
మానసిక వేత్త

అసూయ అనేది మన సంఘంలోను మన మనస్సులలోను పాతుకపోయిన ఓ అలవాటు. ఒకరి-కుందని మనకు లేదని మధన పడడం మానసిక బలహీనత అనే చెప్పాలి. "ఫలానా సుబ్బాయమ్మ చంద్రహారం చేయించుకుందట. .. నాకంత అదృష్టమా...." అని బయలుదేరిన నిస్పృహ "సుబ్బాయమ్మ మొగుడు ఇంటికని యిచ్చిన డబ్బులు మిగుల్చుకొని పాలమ్మి, పిడకలమ్మి, కడుపుకు తినక కూడబెట్టి చేయించుకుందట... మొగడడిగితే వాళ్ల అమ్మగారిచ్చారందట... ఛీ దొంగ బ్రతుకు" అని అభాండాలు వేస్తూ.... అప్పటికీ తృప్తి చెందక. . "విన్నావా వదినా ఆ సుబ్బాయమ్మ మొగుడు చాలా చిన్న వుద్యోగం చేస్తున్నాడట అయినా అతను నానా గడ్డి కొరికి రెండు చేతులా సంపాయిస్తున్నాడట... దొంగసొమ్ము..... మా యింటా వంటా లేదమ్మ ఈ బుద్ధులు..." అని యితరుల మీద అభియోగం వేసి తన "లేమి"తనాన్ని కప్పి పుచ్చుకొని అక్కసు వెళ్ల గ్రక్కుతారు... ఇలాంటి అసూయాపరుల చేతులలో పెరిగిన పిల్లలకిది వారసత్వంగా, ఓ అంటురోగంగా వస్తుందంటే అతిశయోక్తి కానేరదు.... "అమ్మా


అమ్మా మరేమో ప్రక్కింటి కమల ఎంచక్కా కండ్లు మూసే బొమ్మ కొనుక్కుందమ్మా.... బొమ్మల పెండ్లి

ఆట ఆడుదామంటే ఛీ.... నీది బొంత బొమ్మ.. . ఛో... అన్నది .. అమ్మా.... నాకొకటి అలాంటిది కొనివ్వవూ.... వూ.... వూ. . " అని పిల్లలు మారాం చేయడం కద్దు అనునయంతో తెలివిగా ఆ బొమ్మ మనం ఎందుకు కొనలేమో అనో, ఆ బొమ్మకు బదులు మరొకటి చక్కనిది తెచ్చి యిస్తాననో.... పాప దగ్గిర వున్న బొమ్మ కమల బొమ్మ కన్నా మంచిదని చెప్పుతూ ఆ అమాయక హృదయాన్ని వూరడించాలి-గాని... "నిన్ను పొమ్మన్నదీ. దానికప్పుడే కండ్లు నెత్తికెక్కాయి.... దాని అమ్మ కూడా అంతేలే...." అని తన అక్కసు వెళ్లబుచ్చుకొని చిన్నపిల్లల మనస్సు పాడు చేయడమో లేక "ఛీ.... భడవ.... వారింటి-కెళ్లొద్దంటే వినవు." అంటూ అకారణంగా తన పిల్లలను కొట్టడం జరుగుతుంది ఈ పెద్దల అకారణ కోపతాపాలకు తాను కోరిన బొమ్మకు సంబంధం తెలియక తికమకలాడిపోతారు పిల్లలు దానితో "కమల బొమ్మ" కారణంగా తనకు దెబ్బలు పడ్డాయని ఆ కమలంటే, ఆ బొమ్మంటే కోపం, ఈర్ష్య పెంచుకుంటారు ఈ మనస్తత్వం వారిలో గూడు కట్టుకుంటుంది.

"తమ్ముడడుగుతున్నాడు ... యివ్వరాదూ .

అనో లేక "వాడు చంటాడు.. . వాడిని ఏడిపిస్తావేం. . యిచ్చెయ్" అనో అంటూ గబుక్కున తను ఆప్యాయంగా తింటున్న చాక్లేట్ లేక పదిలంగా

దాచుకొని అపురూపంగా ఆడుకుంటున్న బొమ్మనో వాడి చేతిలోనుంచి లాగుకొని అనాలోచితంగా చిన్న పిల్లలకు యివ్వడం సహజం . ఎడబిడ్డకన్నా



ఒడిబిడ్డ మీద ప్రేమ ఎక్కువ తన మీద మక్కువ తగ్గిపోయింది తన మిఠాయి తమ్ముడు చిదిపి పారవేశాడు. తన బొమ్మను పీకి పిప్పి చేశాడు . తనకు అన్యాయం జరుగుతుంది తమ్ముడి మూలంగా అని బయలుదేరిన ఆలోచన తమ్ముడంటే అసూయగా మారుతుంది. అన్నదమ్ముల మధ్య ఈర్ష్యాభావం మొలకెత్తుతుంది. (సిబ్లింగ్ రైవలరీ)

"పెద్దవాడవయ్యావు ఆటలేంటిరా పోయి చదువుకో .. యింకా చిన్నపిల్లాడిలాగా అల్లరి నీవూనూ.. ." అని అరిచే తల్లి దండ్రులు తమ చిన్నారి కొడుకు (కూతురు) ముచ్చట్లో పడి తమ

పెద్దబ్బాయిని నిర్లక్ష్యం చేస్తున్నారనిగాని ఆ పసివాని హృదయాన్ని గాయపరుస్తున్నారనిగాని ఎరుగరు.. "పెద్దబాబు", "చిన్నపాప" అనే తేడాలు లేకుండా తమ ప్రేమాభిమానాలను సరిగ్గా పంచి యిస్తూ ఏ తేడాలను ప్రదర్శించక సమ దృష్టితో చూస్తూ చంటివాని సౌరక్షణ శ్రమతోపాటు పెద్దవాడికి కూడ కలుగజేసి ఆ పిల్ల చేష్టలలోని


ఆనందాన్ని వాడికి కూడా చవి చూపుతే తమ్ముడి మీద ప్రేమ కలిగి వుంటాడుగాని అసూయ చెందడు అసూయి కలిగిన పెద్ద పిల్లలు ఎవ్వరూ చూడనప్పుడు చంటి పిల్లను గిచ్చి రక్కి వాడు "గీ" పెట్టి ఏడుస్తూ వుంటే "నీకిదే శాస్తి.... అమ్మ నాన్నలకు నన్ను దూర చేశావుగా" అని మనస్సులోనే అనుకుంటాడు... లేదా చెల్లిలా చిన్న వాడినైతే నన్ను మునుపటిలా ఆదరిస్తారని చిన్న పిల్లల చేష్టలు చేస్తాడు. (రిగ్రెషన్ టు ఇన్ఫెంటైల్ స్టేజి) మానసిక రుగ్మతకు దారి తీస్తుందీ తీరు. చిన్నతనంలో కలిగిన అసూయ ఎదిగిన తరువాత కూడా వుంటుంది. అందుకనే చాలామంది అన్నదమ్ములు సఖ్యతగా వుండకపోవడం .. ఒకరి పొడ మరొకరికి గిట్టకపోవడం .. విడిపోవడం జరుగుతాయి □

వచ్చేవారం :

పిల్లలు-దొంగతనాలు)

మోడరన్ ఆర్ట్

గన్ను కృష్ణమూర్తి



ప్రపంచాన్ని గడగడలాడించిన హిట్లర్ నా కాళ్ళ క్రింద అచేతనంగా పడి ఉన్నాడు. ముస్సోలినీ ముక్కలు, ముక్కలై మూలని రోదిస్తున్నాడు. ప్రపంచాన్ని జయించాలని చూసిన అలెగ్జాండరు ముడుచుక్కూచున్నాడు. కుర్చీ రక్తాన్ని కక్కు-తోంది. టేబిల్ క్రింది ఒలికిపోయిన రంగలు! కలగలిసిన రంగులు! అన్ని రంగుల్నీ కలుపుకొని, మసిబారిన రంగు!

ఏమిటీ వింత! నా గదినింత చిందరవందరగా, ఆర్టిస్టిగ్గా పాడు జేసిందెవరు? నా చిత్రాలను చిత్ర హింసలు పెట్టిందెవరు?

ఇదెక్కడిది? ఈ టేబిల్పై రంగుల్ని అద్దుకున్న కాగితం! ఏమిటీ అర్థం కాని గీతలు? వలయాలు! రంగుల ముద్దలు! ఎవరు గీశారీ మోడరన్ ఆర్ట్!

వేయి పడగలు విచ్చుకున్నట్టు, వేయి బుడగలు పగిలిపోతున్నట్టు, ప్రపంచాన్ని కాగితంపై అచ్చొత్తినట్టు! ఏ కళాకారుడు గది ప్రవేశం. (ఛీ! ఛీ! దుష్ట సమాసం కదూ!) గదిలోకి చొచ్చాడో! (చచ్చాడో!)

అచ్చు తెనుగైనా వచ్చి చావదు! లిట్రేచరైనా చదువుకున్నవాన్ని కాదు. దుష్ట సమాజంలో జీవిస్తూ, దుష్ట సమాసాలతో..... (మళ్ళీ అసంపూర్ణ భావం!)

ఇంతకూ ఎవరు గీశారీ చిత్రాన్ని! ఏ అప్సరస భామామణి, ఏ కలికిమిటారి, ఏ చంచలాక్షి, విశాల వక్షి.... ఏ ఘడియలో నా గదిని ప్రవేశించిందో! తన లేత లేత బెండకాయల వ్రేళ్లతో...... (ఛీ! ఛీ!) క్రొంజిగురు వ్రేళ్లతో, సున్నితంగా, సుతారంగా, ఈ చిత్రాన్ని చిత్రించిందో!.... అర్థం కాకుండా ఉంది

ఎంత గొప్ప కళా ఖండం! సమాజానికి అద్దం పట్టినట్టు! పగిలే తలలు! గిలగిల కొట్టుకొంటోన్న మొండాలు! చిట్లి పడిన గాజులు! నాట్యం చేస్తోన్న దండం! ఆ దండానికి దండమిడే చేతులు! గాజుల్లో దూరిన రివాల్వర్! పెరికిన కనుగ్రుడ్లు! తెగి పడిన రొమ్ములు!

ఓహ్! ఇవేమిటి? అర్థాంతరపు చావులా? హత్యలా? ఆత్మ హత్యలా?.. కిరసనాయిల్లో మండుతో శలభాలా?.... మరిక్కడ?! పోస్ట్ మార్టం గావించ-బడుతోన్న దేశం!... అమోఘం!.... అద్భుతం! భావ గంభీరంగా, గంభీర భావంగా (ఛీ ఛీ!) ఎవరు గీశారీ చిత్రాన్ని? ఏ పికాసోనో, ఏ లియొనార్డోనో, ఏ అరపేల్, ఏ రవి వర్మనో మళ్ళీ దిగి రాలేదు కదా!

మెదడు చించుకుంటోన్న మేధావులు! ఫోర్కుల్తో, కత్తులు కటార్లతో, ఆడపడుచును నంజుకు తింటోన్న దేవతామూర్తులు!... వ్రేలి ముద్రలు!.... ఇదేమిటి, కబంధ రాక్షసునిలా తలపై చేతుల్తో సర్వాన్నీ స్వాహా చేస్తున్న రాక్షసులు! కాదు కాదు వరపుత్రులు!

ఇవేమిటి ఈ సంకెళ్ళు! కళ్లకూ, కాళ్లకూ, చేతులకు, కంఠానికీ, తలకూ! సంకెళ్ళు! ... ఇవేమిటి ఇక్కడ? అంపం పళ్లాలా? రాక్షసి కోరలా? ..

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఎస్. ఆర్. – సాలూరు

కీడెంచి మేలెంచమన్నారు- పెద్దలు. కాని మీరు కీడు ఎంచడమే తప్ప మేలు ఎప్పుడూ ఎంచలేదు- దానికి కారణం శ్రీశ్రీ గారంటే వ్యక్తిగతంగా మీకు పడదంటాను- కామెంట్?

★ బోడి గుండుకీ మోకాలికీ ముడి వేస్తే ఎలాగయ్యా శంకరరెడ్డీ;- నేను సామాజికంగానూ, వ్యక్తిగతంగానూ నైతిక విలువలు ఒకేలా వుండాలని నమ్మే వ్యక్తిని. ఇవు కీడే ఎంచడం ఎలా అవుతుంది?

బి. కె. – పెదబొజ్జురియ ?

భార్యాభర్తల మధ్య రహస్యాలుంటాయా?

★ న్యాయానికి వుండకూడదు మరి! కాని భర్త సంపాదన ఎంతో తెలియని భార్యలున్నారని విన్నప్పుడు 'వుంటాయి కాబోలు' అనుకుంటున్నాను!

జి. ఎల్. బి. – ఖర్గపూరు

నా పై అభిమానం వుంటే మీరు తప్పకుండా మీ ఫోటో పంపిస్తారు.

★ నీ మీద ఎంతో అభిమానం వుంది సోదరీ, అందుకే దయతలచి ఫోటో పంపడం లేదు!

బి.పి.ఆర్.–(కృష్ణాసిమెంట్‌వర్క్స్)

సృష్టికి మూలం స్త్రీ- సర్వానర్థాలకు మూలం స్త్రీ. ఏది నిజం ?

★ మీకు రెండూ నిజం అని నమ్మాలని వుంది. కాని భేషజం అడ్డొస్తోంది. పోనీ- సర్వానర్థాలకి మూలం స్త్రీ అనే నమ్మండి- అంత మాత్రాన సృష్టి ఆగిపోదని మీకూ తెలుసు కద!

జి. వి. కె. ఆర్. – సికింద్రాబాదు

ప్రశాంతత...... దేన్ని సూచిస్తుంది?

★ ఎప్పుడూ అది అమాయకత్వానికి- సూచన అనుకోకూడదు సమండీ?

పి. ఎస్. ఆర్. – హైదరాబాదు

పంజాబులోని సైనిక చర్య అంతా మెచ్చుకుంటూంటే మన ముఖ్యమంత్రి నిరసిస్తున్నారు. ప్రత్యేకత సంతరిచుకోడానికా?

★ కాదు. ఇందిరని సపోర్టు చేస్తున్నారనుకుంటారేమోనన్న- ఉద్దేశ్యంతో అయి వుంటుంది!

హెచ్. కె. పి. – విజయనగరం

మనిషి తన స్వశక్తి మీద ఆధారపడవచ్చునా? లేక దేవుడున్నాడని దేవునిపై ఆధారపడాలా? దేవుడిని విశ్వసించకుండా మనిషి కేవలం తన యిష్టానుసారంగా ప్రవర్తిస్తే- చెడు జరుగుతుందా? మీ అభిప్రాయం ఏమిటి?

★ స్వశక్తికి గట్టి దన్ను యిచ్చేదే- విశ్వాసం- దాన్నే దేవుడిపై నమ్మకం అని కూడా అనవచ్చు. స్వశక్తి మీదే ఆధారపడినా- నిరుత్సాహం ఎదురైతే బ్లేమ్ చేయడానికి దేవుడేనా వుంటాడనుకుంటే- బాగుంటుంది కద- ఎవర్నంటే ఎవరు పడతారు?!

ఎస్. వి. ఆర్. – గుడివాడ

27-7-84 పత్రికలో నా ప్రశ్నకు మీరు నన్ను తీవ్రంగా దుయ్యాపట్టారు. ఏం? నేను మరో వీరేశలింగం కాకూడదా? ఊ క్విక్, నాకు సమాధానం కావాలి.

★ వీరేశలింగం అయే లక్షణాలుంటే యీ ప్రశ్న వచ్చేది కాదు భాయీ. ఎందు కంత విసుగు?!

సి. సిహెచ్. – రాయగడ

మీరు ఇతరులు రాసిన నవలలు చదువుతారా? యండమూరి వీరేంద్రనాథ్‌పై మీ అభిప్రాయం?

★ నేను ఎక్కువగా ఆంగ్ల సాహిత్యం చదువుతాను. అందులోనూ చరిత్రకు, జీవిత చరిత్రలకు సంబంధించినవి. స్త్రీల విషయాలకు సంబంధించినవి, సాంఘికశాస్త్రపరమైనవి ఎక్కువగా యిష్టపడి చదువుతాను. పత్రికలన్నీ తిరగేస్తాను. ఏనీతాదేవి, లత రాసినవేనా చదువుతాను. ఇక వీరేంద్రనాథ్- కుర్రాడు. షాక్ చేసి జనం రియాక్షన్ చూసి నవ్వుకుంటున్నాడనిపిస్తుంది. అతను రాసిన కుక్క నాకు నచ్చింది. మిగిలినవి చదవడానికి నాకు భయం- అసలే హార్ట్ వీక్!! □

క్రౌర్యానికి సంకేతాలా?

ఎవరు గీశారీ చిత్ర విచిత్ర చిత్ర రాజాన్ని చిత్రాతి చిత్రంగా! (ఛీ! ఇదేమిటి రావణాసురుడి డైలాగుల్లా! డైలాగుల్లా!)

ఆ మూలకి విరిగిపడిన బ్రష్షు! గది మధ్య చిరిగిన కాన్వాసు! పోతే పోయింది! చిరిగితే చిరిగింది! నలిగితే నలిగాడు హిట్లర్ నా కాళ్ల క్రింద!... ఎందరు మట్టిలో కలిసిపోలేదు ఈ భూప్రపంచంలో! ఎన్ని వెంట్రుకలు రాలిపోలేదు ఈ తలలోంచి!. .. ఎన్ని యుగాలు బుడగల్లా ఈ కాల ప్రవాహంలో పేలిపోలేదు!, ఐనా సృష్టి ఆగిపోయిందా?... ఇంతకూ ఈ కళాఖండాన్ని, మాస్టర్‌పీసుని, బీరకాయ పీచుని (ఛీ ఛీ!) అద్భుతంగా ఎవరు చిత్రించి వెళ్లారు ?

ఇటు శిఖరాలు! అటు లోయలు! అటు ప్రక్కన అగాధాలు! ఆ ప్రక్కన రాచబాటలు!...... నిచ్చెనలు! పాములు!.... ఎంతచూసినా చూడాలనిపిస్తోంది!

ఎవరిదీ అభయ హస్తం?... పాము పడగలా విచ్చుకుందే!...... ఎవరిదా కంఠం?... ఏమిటా శాసిస్తున్న తీరు!... ఎవరా పాప?.... ఏమిటా ఏడుపు?... మధ్య మధ్య వెక్కిళ్ళు?... విచిత్రంగా ఉందే! .. చిత్రంగా గద్దిస్తోందా?... రోదిస్తోందా? ఇది కలా? నిజమా?

కాదు. ఇది చిత్రం పని కాదు. బయట ఎవరో గొడవ పడుతున్నట్టున్నారు. నా 'మూడ్'ని చెడగొట్టారు!తాదాత్మ్యతని భంగం చేసారు!.... నన్ను సమాధిలోంచి బయటికి లాగారు.

గదిలోంచి బయటపడ్డాను. వంటింట్లో మరో కళాఖండం! రంగుల్లో మునిగిన పాప! చేతిలో విరిగిన బ్రష్షు తాలూకు మరో ముక్క! మోడరన్ ఆర్ట్‌లా ఉంది! వెక్కి వెక్కి ఏడుస్తోంది! వెనక అట్ల కాడతో నా శ్రీమతి!... నన్ను చూచి పరుగెత్తుకొచ్చింది నా పాప! నా కాళ్లను వాటేసుకుంది. అమితానందంతో గాలిలోకెగరేసి అందుకున్నాను. అందిన చోటల్లా ముద్దెట్టుకున్నాను రంగులకు వెరవకుండా! హృదయానికి హత్తుకున్నాను ఆ సజీవ చిత్రాన్ని! కాదు కాదు 'ద గ్రేట్ మోడరన్ ఆర్టిస్టుని!' □



వ్యాపార మరియు వర్తక వివరములకు :
ప్రగతి ఏజన్సీస్, పో. బా. 162, విజయవాడ–1, రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం మరియు గుంటూరు జిల్లాలకు.

సీరియల్

ఒక అమ్మ కథ

అన్నపూర్ణ

తన మామగారు గోవిందయ్య ఊరు వదిలి వెళ్ళిన సంగతి లోపాయికారిగా తెలిసిన సుందరరామయ్య అందులో నిజమెంతో అబద్ధమెంతో తేల్చుకొనేందుకు మనిషితో కబురు పెట్టి అవధానిని పిలిపించాడు. జరిగింది తెల్సుకున్నాడు... గోవిందయ్యను ఒక తెలిసిన మూర్ఖుడిగా భావించుకొని, అన్యాయానికి గురైన అమృతను ఓదార్చటానికి పట్నం బయలు దేరాడు తల్లితో సహా.

''... మీ నాన్నగారు తొందరపడి నిర్ణయం తీసుకున్నందుకు ఎంతో బాధ పడుతున్నాను అమృతా నేను... కనీసం నా దగ్గిరికి రాలేదు సరిగ్గ ఉత్తరం ముక్కైనా రాయలేదు... మధు ఎలాంటివాడో, నీ మనః ప్రవృత్తి ఎటువంటిదో నాకు తెలుసు... నిజానికి కొద్ది కాలం క్రితం వరకు నువ్వు ఎవరివో, గతంలో నీ ప్రవర్తన ఏమిటో తెలియని నేనే నిన్ను శంకించ లేదు. అలాంటిది కన్న తండ్రి అయిఉండీ, చిన్న తనం నుంచీ నీ మనసు ఎరిగి కూడా లోకం

(గత సంచిక తరువాయి)

మోపిన నిందలకు ఝడిసి, నీమీదగల నమ్మకం చెదరగొట్టుకొని ఎటో వెళ్ళిపోయాడంటే ఆయన్ని ఏమనాలో అర్థం కావటం లేదు'' తన ఆవేదనను వెళ్ళగక్కాడు సుందరరామయ్య.

''భగవంతుడి అనుగ్రహం ఉంటే బుద్ధి తిరిగి మీ నాన్నే నిన్ను వెతుక్కుంకూ వస్తాడు నువ్వేలదిగులుపడి మనసు పాడుచేసుకోకమ్మా'' అంటూ కోడల్ని ఓదార్చింది నాంచారమ్మ.

''అందుకే నేను ముందే మొత్తుకున్నాను. ఇది పాడు లోకం, ఒక మంచంమీద తండ్రి, కూతురు ప్రక్కప్రక్కన పడుకొన్నా అనుమానించి నిందలు మోపుతుందీ అని... నా మాట వింటేనా ఎవరైనా?... ఇక ఈ సుందరాముడు మా ఊళ్ళో పెద్ద భూస్వామి, గ్రామ వ్యవహర్త !... ఐనా స్వవిషయంలో వాడి బుద్ధి పనిచెయ్యలేదు...'' అంటూ తన సహజధోరణిలో మాట్లాడసాగింది.

''అసలు ఇప్పుడు ఏమైందనే నీ కంఠశోష ?... నాకు ఏదైతే మంచిది అని తోస్తుందో ఆ పని చేస్తాను. ఇప్పటివరకు కన్నతల్లివనే గౌరవభావంతో నీకు ఝడిసి ఊరుకున్నాను. అది నా అసమర్థతగా భావించుకొంటే చెప్ప లేను. ఇకముందు నీకుగాని, ఈలోకానికిగాని భయపడే ప్రశ్నేలేదు. అమృతా ! నువ్వు ఇక్కడ హాయిగా ఉండు. శ్రద్ధగా చదువుకో. మంచిగా పరీక్షలురాయి. మూర్ఖుడైన మీ నాన్న గురించి ఆలోచించకు'' అంటూ తల్లి ధోరణిని అరికట్టి, అమృతకు పూర్తిగా ధైర్యం చెప్పాడు సుందరరామయ్య.

పిన్ని అన్నట్లు తండ్రి గుండె నిబ్బరంగల మనిషి అని మొదటిసారిగా అనిపించింది మధుకు, ఆయన మాటలు విన్నాక.

* * *

''ఈ ఎండాకాలంలోనే నీకు పెళ్ళి చేసెయ్యాలనుకుంటున్నాను మధూ'' ఒకనాడు భోజనాలముందు ఆ ప్రస్తావన తెచ్చాడు సుందరరామయ్య. కొడుకు మాటలకు వంత పాడింది నాంచారమ్మ.

''ఔనురా నాయనా ఈమధ్య చాలా సంబంధాలు వస్తున్నయ్... వచ్చిన వాళ్ళకు సర్ది చెప్పి పంపలేకపోతున్నాడు మీ నాన్న... ఏదో ఒక సంబంధం ఖాయం చేసేసుకుంటేనేగాని వాడికి ఆ ఇబ్బంది తప్పదురా అబ్బాయ్'' అంటూ.

''చదువు పూర్తికాకుండా పెళ్ళి చేసుకో దలుచుకోలేదు నేను...'' చెప్పాడు మధు.

''పెళ్ళైన తర్వాత చదువుకోగూడదన్న నిబంధన ఏదీలేదు'' అన్నాడు సుందరరామయ్య.

''లోకజ్ఞానం తెలియటానికేగాని నీచేత ఉద్యోగాలు చేయించి ఊళ్ళేలించటానికికాదుకద, నిన్ను చదివిస్తోంది ? ఐనా కావలిసినంత ఆస్తి ఉండగా నీకు నౌఖరీ చేయవలసిన ఖర్మేమిటి ?... ఒకపూట లేస్తే మరో పూట లేవటంలేదు మీ నాన్న. వాడు ఒక్కడూ ఎంతకాలమని శ్రమపడి ఆ వ్యవసాయపు పనులూ అవీ చూసుకోగడు?... నువ్వొక ఇంటివాడివైతే అన్ని బాధ్యత్యలూ నీకే

జరిగిన కథ—5 : మూర్తి భార్య బలవంతంపై భార్య మణి, కుమారుడు ఉదయ్‌లో కలసి కొండపాడు 'అమ్మ' ఆశ్రమానికి వెళతాడు. అక్కడ 'అమ్మ' భక్తుల ప్రశ్నలకు ఇచ్చిన సమాధానాలు అతనికి నచ్చాయి. తన అనారోగ్యం గురించి ఆమెకు నివేదించుకొని ఆమె సలహా ప్రకారం ఆ ఆశ్రమంలోనే కొద్ది రోజులు ఉండను నిశ్చయించుకున్నాడు. పై విషయాలన్నీ స్నేహితుడు జగన్‌కు ఉత్తరం ద్వారా తెలియపరచి అతనిని ఒకసారి వచ్చి ఆశ్రమం దర్శించమని రాసాడు. ఆశ్రమానికి వచ్చిన జగన్ అమ్మను అమృతగా గుర్తిస్తాడు. అమృత తన విచిత్ర కధను మూర్తి దంపతుల కోరికపై చెప్పసాగింది — వేణుగోపాలస్వామి గుడిలో అర్చకుడు గోవిందయ్య కూతురు అమృత. ఊరి పెద్దల సలహాపై కూతురిని ఒక రెండవ పెళ్లివాడికి ఇచ్చి పెళ్లి జరిపించను అంగీకరిస్తాడు గోవిందయ్య. అమృత వివాహం రోగిష్టి అయిన సుందరరామయ్యతో జరిగిపోతోంది. చవితి కొడుకు మధుకి అమృతంటె జాలి. అతను ఆమెను చదువుకోమని ప్రోత్సహిస్తాడు. మధు, అమృత మాటలు చాటు నుంచి విన్న సుందరరామయ్య ఆలోచనలో పడ్తాడు. సుందరరామయ్యగారు మధుతోపాటు అమృతనీ పట్నంలో ఉంచి ట్యుటోరియల్ కాలేజీలో చేరుస్తారు. అమృత వాళ్లింటిప్రక్క మేడలోని ఆనంద్ అమృతకు ప్రేమలేఖ రాస్తాడు. పిన్ని ఆదేశానుసారం ఆనంద్‌ను తమ ఇంటికి ఆహ్వానిస్తాడు మధు. ఇంటికి వచ్చిన ఆనంద్‌ను తన మాటలతో పాశ్చాత్తాప పడేటట్లు చేస్తుంది అమృత. రాజారావు అమృత మధులకు అక్రమ సంబంధముందని ప్రచారంచేస్తాడు. ఈ వార్త విని అవమాన భారంతో ఇల్లు విడిచిపెట్టి వెళ్ళిపోతాడు అమృత తండ్రి. ఇంటికి వచ్చిన రాజారావుకి బుద్ధి చెప్పి పంపిస్తుంది అమృత.

అప్పగిం చెయ్యాలనుకుంటున్నాడురా మీ నాన్న. ఇక నా పరిస్థితి చూస్తుంటే నాకే బాగుండటం లేదు, నేను హరీ అనేలోపలే నీ అచ్చట జరిగితే చూడాలని ఉంది రా మధూ.'' అంటూ నాంచారమ్మ శతవిధాల పోరుబెట్టింది.

ఇక ఆ పెద్దలతో ఎలా వాదించాలో అర్థంకాక, ''నన్ను కొంచెం ఆలోచించుకో నివ్వండి బామ్మా'' అని ఊరుకున్నాడు. నిమిత్త మాత్రంగా చూస్తూండి పోయింది అమృత అప్పుడు.

ఇంకోరోజు, ''అలా బజారుకెళ్దాం పద మధూ'' అని అతడ్ని తీసుకువెళ్ళి ఒక పార్కులో కూర్చోబెట్టి, తన మనసులో ఉన్న దంతా వెళ్ళగక్కేశాడు సుందరరామయ్య.

''నీకు ఇప్పుడే పెళ్ళి చేయాలనుకోవటంలో అసలు ఉద్దేశ్యం వేరు మధూ !''

తండ్రి మాటలు అర్థం కానట్లుచూశాడు మధు.

''నేను పునర్వివాహం వద్దు అనుకొన్నీ, చివరికి మీ బామ్మ బలవతంమీద ఒప్పుకోవలసి వచ్చింది...''అలా అని నేను నిరపరాధినని వాదించ బోవటంలేదు. మొత్తానికి నావల్లే అమృతకు అన్యాయం జరిగిపోయింది. ఇంటికి వచ్చిన నువ్వు ఆ సంగతి తెలుసుకొని ఆవేశపడిన తీరు, అమృత పట్ల నువ్వు కనబరిచన సానుభూతి చూశాను. తర్వాత ఆమె బాగుకోరి నువ్విచ్చిన సలహా నామీద బాగా పనిచేసింది. నేను పునరాలోచనలో పడ్డాను. అదీకాకుండా అమృత ఏదో ఒక వ్యాపకంలో పడటం అవసరం అనిపించింది. ఎందుకంటే ఆమె ఇప్పటికీ కన్యగానే మిగిలిపోయి ఉంది. మా ఇద్దరి మధ్య భార్యాభర్తల అనుబంధం నామమాత్రం మిగిలింది. ఆలోచించుకో. ఇప్పుడు నువ్వు, పిన్ని కలిసి ఒకే ఇంట్లో ఉంటున్నారు. మీ ఇద్దరిపట్ల నాకు పూర్తి నమ్మకం ఉంది. ఐతే లోకులు మీమీద వేయగూడని నిందలేవేస్తున్నారు. ఆఖరికి అమృత కన్నతండ్రి గోవిందయ్య గారే ఈ లోకుల మాటలను నమ్మి ఎటో పారి పోయాడు. అందుకే మీ మీద పడ్డ నిందలు రూపుమాపటానికీ, లోకం నోరు మూయించటానికీ నీకు ఇప్పుడే పెళ్లి చేయాలను కొంటోంది. నన్నుగురించీ, మీ బామ్మను గురించీ నువ్వు ఆలోచించకు. మీ పిన్ని కోసం, లోకంలో తలఎత్తుకొని సగర్వంగా ఆమె తిరగటం కోసం.'' అంటూ చెప్పకుపోతున్న సుందర రామయ్యకు అడ్డుతగిలాడు మధు.

''సరే నాన్నగారూ ! నా వివాహం వల్ల పిన్నికి మంచి జరుగుతుందని మీరు అభిప్రాయ



పడితే అలాగే కానీయండి. ఆమెకోసం మీరేం చేయమన్నా చేస్తాను. మీరు కుదిర్చిన సంబంధానికి, ఎప్పుడంటే అప్పుడు పెళ్లి చేసుకోవటానికి నేను సిద్ధం.'' అంటూ తన నిర్ణయాన్ని తెలియజేశాడు మధు.

కొడుకు మాటలకు సుందరామయ్య ముఖం వెలుగుతో నిండిపోయింది.

తర్వాత ఇద్దరూ అక్కణ్ణుంచి బయలుదేరి సెంటర్‌కు వచ్చి ఓ క్లాత్ షాప్‌లోకి వెళ్లారు, ఇంట్లోకి కావలసిన బట్టలు కొనటానికి.

మరి మూడురోజుల తర్వాత తల్లితో కలిసి స్వగ్రామం వెళ్లిపోయాడు సుందరరామయ్య.

16

అమృత పరీక్షలు అయిపోయాయి. మధు పరీక్షలకు మరొకనెల వ్యవధి ఉంది. అతడి పెళ్లి ఖాయమైంది. పరీక్షలు పూర్తైనాక ఒకవారం రోజులు గడువు ఉండేట్లు ముహూర్తం పెట్టుకున్నారు. పిల్లను చూడటానికి మధు ఆనంద్‌తో కలిసి ఒకరోజు వాళ్ల ఊరు వెళ్లి వచ్చారు. అమృత కూడా పెళ్లికూతురు వాళ్ల ఊరు వెళ్దామనుకొంది గాని ఎందుకో ఆగిపోయింది.

''ఫైనల్ ఇయర్ ఎగ్జామినేషన్స్ కనుక అవి పూర్తిఅయ్యేవరకు పిన్నిని అక్కడే ఉండనీ మధూ, లేకపోతే తిండికి ఇబ్బంది పడతావ్'' అని చెప్పాడు సుందరరామయ్య మధుకు. ఆ ప్రకారమే పరీక్షలు ఐపోయినా పట్నంలోనే ఉండిపోయింది అమృత.

రోజులు గడుస్తుండగానే ఒకనాడు—

పగలు భోంచేసి కాలేజీకి వెళ్లాడు మధు.

అతడు వెళ్లిన తర్వాత తనూ భోంచేసి ఏదో పుస్తకం చదువుకొంటూ కూర్చొంది అమృత. అలా ఒక గంట పైచిలుకే జరిగింది. అంతలో ఒక టాక్సీ వచ్చి తమ ఇంటి ముందు ఆగటం, దానిలోంచీ అపరిచిత వ్యక్తి ఒకరు దిగి ఆత్రుతగా లోపలికి వస్తుండటం గమనించి లేచి అతడికి ఎదురు వెళ్ళింది అమృత.

''ఏమండీ, అమృత అంటే మీరేనా ?'' తెలియనట్లే అడిగాడు అందంగా హిప్పీజుట్టును పెంచి పోషిస్తున్న అతడు.

''ఔను'' అంది అమృత ఎలాంటి తొట్రుపాటు లేకుండా.

''... మధు మిమ్మల్నే తెగ కలవరిస్తున్నాడండీ...''

''ఎక్కడున్నాడు ?... ఏమైంది ?''

''మధుకు ఏక్సిడెంట్ ఐంది... చాలా గాయాలయ్యాయి. మా రూమ్‌కు తీసుకువెళ్ళి డాక్టర్ని పిలిపించి వైద్యం చేయించాం. ఒంటినిండా గాయాలు, కట్లు. కాలుతీసి కాలు పెట్టలేకపోతున్నాడు. మీరు వచ్చి అతణ్ణి ఏ హాస్పిటల్‌లోనైనా చేర్పించటం మంచిది.''

''అలా ఐతే టాక్సీలో మీతోపాటే తీసుకువచ్చెయ్యక పోయారా ?''

''గాయాల బాధకు తట్టుకోలేక గగ్గోలు పెడుతుంటే డాక్టర్ మత్తు ఇంజక్షన్ ఇచ్చాడు గంట క్రితం. ఇప్పటికి తెలివి వచ్చి ఉండవచ్చు. మత్తులో ఉండగా అతణ్ణి డిస్టర్బ్ చేయటం ప్రమాదం అని డాక్టరు చెప్పారు కూడానండీ. లేకపోతే ఇప్పుడు మాతోపాటే తీసుకువచ్చేవాణ్ణి. మీరు ఆలస్యం చేయకుండా వెంటనే బయలుదేరటం అవసరం'' అంటూ తొందరపెట్టాడు అతడు.

''సరేపదండి వస్తాను'' ఎలాంటి భయ సందేహాలు మనసులో పెట్టుకోకుండానే బయలుదేరింది అమృత. ఆ సమయంలో ఆనంద్ కూడా కాలేజీకే వెళ్ళి ఉంటాడు. ఇంట్లో ఉండడు అనుకొనే అతడి గదివైపు వెళ్ళకుండా, తను ఇంటికి తాళం బిగించివచ్చి టాక్సీలో కూర్చొంది. అమృత ఎక్కి కూర్చున్న మరుక్షణమే ఆఘమేఘాలమీద నడవటం మొదలు పెట్టింది టాక్సీ.

టేక్సీ మెయిన్ రోడ్డు మీదికివచ్చి చాలా దూరం పోయింది. దాదాపు ఊరిబయటిదాకా వచ్చింది.

''ఊరంతా వదిలిపెట్టి ఇటు తీసుకు వెళుతున్నారేం ?'' అని అడగనే అడిగింది అమృత.

''మా రూమ్ ఉన్నది ఇక్కడేలెండి.'' అని సమాధానం చెప్పాడు అతను.

''డ్రైవర్ ! ఆపు...'' కొంచెం పెద్దగా అరిచింది అమృత. టేక్సీని టక్కున ఆపేశాడు డ్రైవర్.

''ఆపకు. పోనీ డ్రైవర్ తోటలో మన బంగళాకు'' అన్నాడు అతడు డ్రైవర్ని ఆజ్ఞాపిస్తున్నట్లు.

''ఆ అమ్మగారు చెబితే అలాగే పోనిస్తాను...'' అని మొండికెత్తాడు డ్రైవర్.

''ఇక్కడి నుంచి ముందుకు కదపకు డ్రైవర్. ఇతడు మా మధుకు ఏక్సిడెంట్ ఐందని మోసంచేసి తీసుకువచ్చాడు.''

''అయితే వెనక్కు తిప్పనా ?''

''ఊఁ... నీ మీటర్ ఛార్జీ మొత్తం నేనే ఇస్తాను.''

''వీల్లేదు... అదుగో... మా రాజాకూడా వచ్చేస్తున్నాడు...''

''ఏమిట్రా రమేష్ ! టేక్సీ ఇక్కడే ఆగిపోయిందేం ?'' అడిగాడు రాజారావు వచ్చి.

''నీ డార్లింగ్ మొండికెత్తింది. డ్రైవర్ దీనిమాటేవిని టాక్సీ ఆపేశాడు ఇక్కడ'' అని జరిగింది చెప్పాడు రమేష్.

''డ్రైవర్ కొత్తవాడిలా ఉన్నాడు సిటీకి... బ్రదర్ ! మేం తలుచుకొంటే నీ టేక్సీ మసి ఐపోతుంది తెలుసా ? ఏమే, అమృతా ! సవతి కొడుకుతో ఒకప్రక్క రంకు సాగిస్తున్నావ్. మరొకప్రక్క పతివ్రతలా మోరాయిస్తున్నావ్? ఏనాటి నుంచో నీ మీద మనసు పెంచుకున్న నాదగ్గిరికి రావటానికి బాధపడతావేమే ?'' అన్నాడు అమృత దగ్గిర డోర్సుప్రక్క నిలబడి.

''ఇదంతా నీ నాటకంలో భాగమేనా ?'' అడిగింది అమృత.

ఇటీవల నెల్లూరులో 'కళాప్రియ'ఆధ్వర్యంలో కుమారి సరళ కూచిపూడి నాట్యప్రదర్శన సందర్భంగా బాలనర్తకి, ''నాట్యమయూరి'' చి. మద్దాలి అపర్ణ నర్తకిని అభినందిస్తున్న దృశ్యం.



''ఔను అమృతా ! నీకోసమనే ఈ నాటక మాడవలసి వచ్చింది. కమాన్ ! టేక్సీ దిగి నాతోపాటే వచ్చెయ్...ఇక్కడే . రమేష్‌వాళ్లతో, ఉండేది. అక్కడొక బ్రహ్మాండమైన గెస్ట్‌హౌస్'' అంటూ అమృత చెయ్యి పట్టుకోబోయాడు రాజారావు.

చివరికి సహనం కోల్పోయిన అమృత చాచి రాజారావు చెంపమీద దెబ్బవేసింది.

''ఇడియట్ ! నా జీవితంతో ఆడుకోవాలని చూస్తున్నావ్, నీకు నేను ఏ ం అ ప కా ర ం చేశానురా ? ఉన్నవి లేనివి ప్రచారంచేసి నాకన్న తండ్రిని నాకు దూరం చేశావ్, ఇప్పుడు సవతి కొడుకుతో రంకు సాగిస్తున్నానని చెప్పి నీకు లొంగిపొమ్మంటున్నావా ? నన్ను బ్లాక్‌మెయిల్ చేయాలనుకుంటున్నావా ? ఛీ ! నువ్వు మనిషివి కావురా, ద్విపాద పశువువు ! నిజానిజాలతో నిమిత్తంలేదునీకు. నిందలుమోపి జీవితాలతో ఆడుకోవటమే నీ పని.'' అంది కసికొద్దీ.

''అమృతా ! ... నామీద చెయ్యి చేసు కుంటావా ! ! ... ఇక ఏదిఏమైనా నిన్ను వదిలి పెట్టేదిలేదు... మాన్...రా...'' రౌద్రమూర్తి ఐన రాజారావు అమృత చెయ్యిపట్టుకొని బర బర క్రిందికి ఈడ్చాడు టేక్సీలోంచి.

''ఆగండి...ఆ అమ్మగారిమీద చెయ్యి చేసు కొంటే నేను ఊరుకోను'' డ్రైవర్ టేక్సీ దిగి వచ్చి ఎదురుగా నిలబడ్డాడు.

''రమేష్ ! ఈ డ్రైవర్‌గాడి సంగతి నువ్వు చూసుకో,నేను దీని అంతుచూస్తాను'' అన్నాడు. రాజారావు చెప్పినట్లే చేశాడు రమేష్. డ్రైవర్ని వెనుకగావచ్చి గట్టిగా పట్టుకున్నాడు. రాజారావు అ మృ త ను ప క్క కు ఈడ్చుకుపోవటానికి ప్రయత్నిస్తున్నాడు.

తన ఒంట్లో ఓపిక ఉన్నంతవరకు పెనుగు లాడుతూనే ఉంది అమృత. ఆ పెనుగులాటలో ఆమె చేతి గాజులు పగిలిపోయాయి. నుదుటి కుంకుమ సగం చెరిగింది. జుట్టు చిందరవంద రైంది. జాకెట్ ఒకప్రక్క చిరిగిపోయింది.

రమేష్ దృఢంగా ఉన్న వ్యక్తి అవటం మూలాన అంత త్వరగా అతడి పట్టును విడిపించుకోలేకపోయాడు డ్రైవర్. కొద్దిసేపటి తర్వాత ఎలాగోలా విడిపించుకొని పరుగునవెళ్లి డిక్కీలోంచి జాకీ రాడ్ తీసుకొని ప్రళయ మూర్తిలా నిలబడి,' ''ఒరేయ్...నా మాట విని ఆ అమ్మగార్ని వదిలిపెట్టి వెళ్ళిపోండి. లేక పోతే మీరిద్దరూ శవాలై పడుంటారు ఇక్కడ'' అని అతడు హెచ్చరించటంతో అమృత చెయ్యి వదిలేశాడు రాజారావు.

''బ్రతికి బయటపడిపోయానని మురిసిపోకు, అమృతా ! ఏనాటికైనా నా మాట నిలబెట్టు కుంటాను. నీ అంతం చూస్తాను. ఈ జిడ్డు ముఖం టాక్సీవాడు నీకెక్కడ దొరికాడురా రమేష్ ?... నిమిషంలాంటి అవకాశం చేజారి పోయింది... డ్రైవర్! స్టూడెంట్స్‌ం. మాతోనే పెట్టుకుంటున్నావన్న మాట !... సమయం రానీ...'' బెదిరించి మిత్రుడితో సహా అక్కణ్ణుంచి వెళ్ళిపోయాడు.

''ధూ !... మీరు స్టూడెంట్సా?... మీకు కావలసింది చదువా ?... లేదు. లేదు... మీకు చదువు ఒక్కటితప్ప మిగతావన్నీ కావాలి ! సమయం రావాలట. వచ్చినప్పుడేమిటో తలదీసి మొలవేస్తారట. ఈ సింహాద్రిగాడి సంగతి వాళ్ళకు తెలియదు. మంచికి ప్రాణం ఇస్తాడు. చెడుకు ప్రాణం తీస్తాడు, రా అమృతమ్మా. వచ్చి కార్లో కూర్చో'' అంటూ తనూ టేక్సీ ఎక్కి స్టీరింగ్‌ముందు కూర్చున్నాడు డ్రైవర్ సింహాద్రి.

అమృత సందేహించకుండానే వెళ్ళి టేక్సీ ఎక్కింది. కారు స్టార్ట్‌య్యాక బ్యాక్‌చేసి వచ్చిన దారినే పోనివ్వసాగాడు డ్రైవర్.

''మీరంటే ఆ గుంటగాళ్ళకు ఎందుకమ్మా అంత కసి ?'' అడిగాడు సింహాద్రి.

''దౌర్జన్యవాద మనస్తత్వం కలవాళ్ళకు కారణాలతో నిమిత్తంలేదు సింహాద్రీ ! నిజంగా వాళ్ళు పచ్చి మూర్ఖులు. భగవంతుడు ఏదో ఒకరోజు వాళ్ళ కళ్ళు తెరిపించక మానడు.''

''భగవంతుడు ఎప్పుడో వాళ్ళ కళ్ళు తెరిపి స్తాడంటున్నారు. సరే... మరి ఈ లోపల..?''

''కొందరు అమాయకులు బలైపోయేమాట నిజమే.''

''ఒకనాటికైనా వాళ్ళను శిక్షించటానికి భగవంతుడనేవాడసలు ఉన్నాడంటారా ?''

''ఏం, అలా అడుగుతున్నావ్ ? జీవితంలో నువ్వూ ఏదైనా అన్యాయానికి బలైవావా ?''

''ఒకళ్ళు అన్యాయం చేస్తుంటే చూస్తూ ఊరుకోనమ్మా నేను. అందువల్ల నేను దానికి బలైపోవటం అన్న సమస్యేలేదు. కాకపోతే అది నా ధర్మ సందేహం. అడిగాను.''

''ప్రతి మనిషి హృదయంలోనూ ఉండే మనస్సాక్షే భగవంతుడికి ప్రతిరూపం. తప్పు చేసిన మనిషిని అది తప్పక శిక్షిస్తుంది. ఇప్పుడు ఎదురుగా అన్యాయం జరుగుతోందని నీ అంతరాత్మ హెచ్చరించబట్టేకద నువ్వు నన్ను కాపాడటానికి ముందుకు వచ్చింది ?''

''భలే.'' — నవ్వాడు సింహాద్రి.

''కార్లు నడిపే డ్రైవర్లు త్రాగుబోతులనీ, దుర్మార్గులనీ, ఆడది ఒంటరిగా కనిపిస్తే వదిలి పెట్టరనీ, అలా చాలా చెడ్డపేరుంది. కానీ, ఒక డ్రైవర్‌వైయుండీ నువ్వు అసహాయురాలి నైన నన్ను ఆడదాన్ని కాపాడి భద్రంగా ఇంటికి చేర్చటానికి పూనుకున్నావ్... నిన్ను ఎలా అభినందించాలో తెలియటంలేదు సింహాద్రీ...''

''ఆ విషయం అలా పోనీగానీ అమృతమ్మా, ఈ వేషంలో చూస్తే మీ వాళ్ళకు నీ మీద అనుమానం కలుగుతుందేమో ?... నన్నుకూడా మీ ఇంట్లోకి వచ్చి జరిగిందేమిటో మీవాళ్ళకు చెప్పనా ?''


''అక్కర్లేదు సింహాద్రీ... మా ఇంట్లో ఉన్నది మధుబాబు ఒక్కడే. అతడికి నా మన స్తత్వం ఎటువంటిదో బాగా తెలుసు... ఇదిగో... చిల్లర ఇవ్వనక్కరలేదు. ఈ వందరూపాయలు తీసుకో'' అని ఇల్లు రావటంతో టేక్సీ దిగింది. సింహాద్రి వినయంగా సలాంకొట్టి వెళ్ళిపోయాడు డబ్బుతో.

మధు వచ్చినట్లున్నాడు... అతడి దగ్గర డూప్లికేట్ 'కీ' ఎప్పుడూ ఉంటుంది. తలుపులు బార్లా తెరిచి ఉన్నాయ్.

''నిద్ర పోతున్నావా మధుబాబూ ?''

— అమృత అలా అనేసరికి హాలులో సోఫాలో కళ్ళు మూసుకొని కూర్చున్న మధు ఉలిక్కిపడి ''ఔను పిన్నీ జస్ట్...'' అంటూ కళ్ళు తెరిచి కొయ్యబారిపోయినట్లైనాడు ...

''అలా అయిపోయావేం మధుబాబూ ?...



ఒక అమ్మ కథ

ఇప్పుడు ఏమైందని ?'' అడిగింది అమృత.

''ఏమీ కాలేదా పిన్నీ ?... మరి ఈ వేషం నీ రూపం...'' అమృత పరిస్థితి అనుమానించ దగ్గరిగానే ఉందప్పుడు.

''ఓ ! అదా !... అదంతా ఒక కథలే. నీకు తరువాత తీరుబడిగా చెబుతాను.''

''జరిగిందేమిటో నేను ఊహించుకోగలను. నువ్వు నాకేం కథలు చెప్పనక్కరలేదు.

దాంతో అమృత మనస్సు చివుక్కుమన్నది.

''అంతా నువ్వే ఊహించుకున్న తర్వాత ఇక నేను ఏమీ చెప్పనవసరం లేదనుకుంటాను'' అని లోపలికి వెళ్ళింది బట్టలు మార్చుకోవటానికి... బట్టలు మార్చుకున్న తర్వాత కూడా మధు దగ్గిరికి రాలేదు. వెళ్ళి దైవ మందిరం ముందు కూర్చొని ధ్యాన నిమగ్నమైపోయింది.

అమృతను గురించి ఆలోచిస్తున్న మధు హృదయం తల్లడిల్లిపోతోంది... 'ఎవరో మోసం చేశారు పిన్నిని... పొందకూడని పరాభవమే పొంది ఉంటుంది. ఐనా ఆత్మ నిగ్రహం కల వ్యక్తి కాబట్టి బయటికి పొక్కటం లేదు. జరిగిందేమిటో తెలిస్తే ముఖ్యంగా తన హృదయం చిందరవందరై పోతుందనే అసలు ఏమీ జరగనట్లు, అదంతా ఒక ఫార్సుగా మారినట్లు ఏదో చెప్పాలని చూస్తోంది ఆమె. మొత్తానికి జరిగకూడనిది జరిగిపోయింది. పిన్ని జీవితం ఒక వ్యథ గాథగా మారటానికి కారకుడు తనే. ముందుచూపు లేకుండా తను తీసుకున్న నిర్ణయాలే ఆమెను బలి తీసుకుంటున్నాయి.' అలా ఆలోచిస్తూ ఒకటే కుమిలిపోతున్నాడు అతడు.

''ఏరా మధూ, పిన్ని ఇంటికి వచ్చిందా?'' అంతలో అక్కడికి వచ్చిన ఆనంద్ అడిగాడు.

''వచ్చింది'' మధు సమాధానం.

''ఎక్కడికి వెళ్ళిందట ఇంతసేపూ ?''

''ఏమో !''

''నువ్వు అడగలేదా ?''

''ఆమె సమాధానం చెప్పే స్థితిలోలేదు.''

''అంటే ?''

''పిన్ని ఎవరి క్రూరత్వానికో బలైపోయి వచ్చింది ఆనంద్ !. కానీ, అలాంటిదేమీ లేదని బుకాయిస్తోంది నాతో... మరి ఆవిడ ఏ వేషంలో ఇంటికి వచ్చిందో తెలుసా ?!... ఆనంద్ ! నా కళ్ళమీద నాకు నమ్మకం ఉంది. నా అంచనాలమీద నాకు విశ్వాసం ఉంది...''

''ఐతే నీకు పిన్నిమీద విశ్వాసంలేదంటావ్?''

''లేదు ఆనంద్. పిన్నిమీద నాకు పూర్తి విశ్వాసం ఉంది .. కాకపోతే ఈ విషయమైనా మనసు చెదిరిపోకుండా ఉండటంకోసం ఆమె నిజాన్ని నిర్భయంగా చెప్పలేకపోతోంది...''

అదే సమయంగా భావించుకున్న అమృత ఇవతలికి వచ్చింది.

''నేను చెప్పేది యదార్థమే మధుబాబూ ! కానీ, నీవే నమ్మలేక పోతున్నావ్... ఏక్సిడెంట్‌లో నీకు బలమైన దెబ్బలు తగిలాయని, కదలలేని స్థితిలో ఉన్నావని ఒకడు వచ్చి చెప్పాడు నమ్మకంగా. నిజమేకద అనుకొని అతడితోపాటే టేక్సీలో వెళ్ళాను... యదార్థానికి నేను కొందరు దుర్మార్గుల చేతుల్లో బలైపోవలసినదాన్నే. ఐతే భగవంతుడు కాపాడాడు నన్ను... నేను ఎక్కిన టేక్సీ డ్రైవర్ ఆ దుర్మార్గులను ప్రతిఘటించి నన్ను తిరిగి జాగ్రత్తగా ఇంటికి చేర్చాడు... జరిగింది ఇది. మరి నువ్వింక ఎలా అన్వయించుకున్నా నాకు నిమిత్తంలేదు'' అని చెప్పేసింది ఖండితంగా.

మధు సమాధానం చెప్పలేకపోయాడు.

''నిన్ను నేను విశ్వసిస్తున్నాను పిన్నీ... ఇంతకూ నిన్ను మోసం చేయాలని ప్రయత్నించిన ఆ దుర్మార్గుడెవరు ?'' అడిగాడు ఆనంద్.

''వాడి ఊరు పేరు తెలియదు ఆనంద్... ఆ దుర్మార్గులను భగవంతుడు తప్పక శిక్షిస్తాడు.'' అబద్ధం చెప్పింది అమృత. రాజారావు, రమేష్‌ల పేర్లు బయటికి పొక్కితే క్రోధాలు చివరికి ఎంత దూరానికి తీసుకుపోతాయోనన్న భయంతో.

''ఇక ముందెప్పుడూ ముక్కు మొఖం తెలియనివాళ్ళ మాటలు నమ్మకు పిన్నీ.'' అని హెచ్చరించి ఆ సంగతి అంతటితో వదిలేశాడు ఆనంద్.

అమృత తిరిగి వెళ్ళి దైవ మందిరం ముందు కూర్చొంది.

మధు ఎంత ప్రయత్నించినా బొట్టు సగం చెరిగి, జుట్టు చెదరి, జాకెట్ చిరిగి అస్తవ్యస్త పరిస్థితిలో ఇంటికి వచ్చిన అమృతే అతడి కళ్ళకు కనిపిస్తోంది... మొత్తానికి పొందకూడని పరాభవమే పొందింది పిన్ని.

ఆత్మసాక్షిని అడ్డం పెట్టుకొని ఎన్ని కథలు వినిపించినా, ఎందర్నీ నమ్మించినా నిజం నిజమే ! దాన్ని తల్లక్రిందులు చేయాలనుకోవటం పొరబాటు... పిన్ని ఆనంద్‌ను నమ్మించగలిగినా తనని మభ్యపరచలేదు.

... పాపం, పిన్ని... కావాలని ఏ తప్పూ చేయకపోవచ్చు. కానీ కొందరు కామాంధుల కర్కశత్వానికి బలైపోయిందామె ఇప్పుడు ... భగవాన్ ! అమాయకురాలైన పిన్ని జీవితంతో ఎందుకు ఆడుకుంటున్నావ్ ?... మా అందరి హృదయాలలోను ఎందుకు చిచ్చు రగిల్చావ్?... మధుది ఒకటే వేదన, రోదన.

17

పరీక్షలు ఐపోయిన మర్నాడే ఇంటికి వచ్చాడు మధు. అతడి వెంట ఆనంద్ కూడా ఉన్నాడు.

మధు పరీక్షలు ప్రారంభం కాకముందే స్వగ్రామం వచ్చేసింది అమృత. 'ఎందుకంటే తనకుఏదో అన్యాయం జరిగిపోయిందని మధు ఒకటే కుమిలిపోతున్నాడు. తను ఎదురుగా ఉన్నంతసేపూ అతడు అలాగే బాధపడేట్లు కనిపిస్తున్నాడు. ఈ దిగులులోపడి మనసు లగ్నంచేసి చదవలేకపోతున్నాడు కూడా. అందువల్ల 'తను మధుకు ఎడంగా స్వగ్రామం వెళ్ళి ఉండటమే మంచిది. తనవల్ల అతడి చదువు చెడిపోకూడదు' అనుకొని, ''నాకు ఇక ఇక్కడ ఉండాలనిపించటంలేదు మధుబాబూ, మన ఊరు వెళ్ళిపోతాను. నువ్వు చేతనైతే వండుకో, లేకపోతే హోటల్లో తిను. చదువు మాత్రం పాడుచేసుకోకు'' అని చెప్పింది ఒకరోజు. కాదనకుండా ఆమె చెప్పిన ప్రకారమే చేశాడు మధు.

ఇప్పుడు ఇంటికి వచ్చిన మధుకు తిరిగి అమృత కనబడేసరికి అతడి మనఃస్థితిలో ఎప్పటిలా మార్పు వచ్చేసింది. ఆనాడు అస్తవ్యస్త పరిస్థితిలో ఇంటికివచ్చిన అమృతే మధు కళ్లనిండా ఉంటోంది.

మధు, ఆనంద్‌లు వచ్చేసరికి సుందర రామయ్య ఇంట్లోలేడు. నాంచారమ్మ లోపల వంట ప్రయత్నంలో ఉంది. ముందుగదిలో అమృత ఒక్కర్తె మాత్రమే కూర్చొని ఉంది.

''ఏం మధుబాబూ, పరీక్షలు బాగా వ్రాశావా ? '' ఎదురువెళ్ళి అడిగింది అమృత.

అమృత సమీపించగానే సిగ్గుగా తల దించేసుకున్నాడు మధు.

''మా పరీక్షలకేం, బ్రహ్మాండంగా రాశాం గానీ ముందు మంచినీళ్లు సప్లయ్‌చెయ్ పిన్నీ.'' అన్నాడు ఆనంద్ చొరవగా.

లోపలికి వెళ్లింది అమృత మంచినీళ్లు తేవటానికి.

''ఏమిట్రా మధూ, నువ్వు ఆరోజు సంఘటనను మరిచిపోయేట్లులేవు: నీ వాలకం చూసి పిన్ని బాధపడుతుంది ... ఈమాట నీకు చెప్పాలనే మంచినీళ్లని వంకపెట్టి ఆమెను లోపలికి పంపించాను'' అన్నాడు ఆనంద్.

''అదంతా మరిచిపోవాలని నాకూ ఉంది కానీ, వీలుపడకపోతోంది. మానసికంగా నేను బలహీనుణ్ణి ఆనంద్.'' అన్నాడు మధు బాధగా.

మంచినీళ్ల జగ్గు, గ్లాసులతో వచ్చింది అమృత.

''ఇంతకూ నామీద నీకు కలిగింది కోపమా, అసహ్యమా మధుబాబూ ? '' మంచినీళ్లు ఇవ్వటం పూర్తయ్యాక అడిగేసింది అమృత.

ఉలిక్కిపడ్డాడు మధు. తర్వాత మరొక్క క్షణంకూడా అక్కడ ఉండబుద్ధికాక గదిలోకి వెళ్లాడు.

అంతలో లోపలి నుంచి నాంచారమ్మ వచ్చి ఆనంద్‌ను పరామర్శించటం మొదలుపెట్టేసరికి వాతావరణంలో కొంత మార్పు వచ్చినట్లైంది.

(ఇంకా వుంది)

నెట్టికంటి శ్రీ ఆంజనేయస్వామి



శ్రీ ఆంజనేయస్వామి మూల విగ్రహం

రాయలసీమలో గుంతకల్‌కు సమారు 5 కి. మి. దూరంలో కస్సాపురం గ్రామంలో వెలసిన నెట్టికంటి శ్రీ ఆంజనేయస్వామిని తెలియనివారు రాయల-సీమలోనూ, ఆ చుట్టు ప్రక్కల గ్రామాల్లోనూ ఎవ్వరు ఉండరు. పూర్వం ఆ ప్రాంతంలో నెట్టికల్లు అనే గ్రామం ఉండేది. కనుక, ఆ గ్రామంలో వెలసిన స్వామికి నెట్టికల్లు ఆంజనేయస్వామి పేరు చరితార్థమయినది. పూర్వపు నెట్టికలు గ్రామమే నేటి కస్సాపురం.

బ్రహ్మచారి అయిన ఆంజనేయస్వామి గుడిలో వివాహాలు జరగడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. మానసిక రుగ్మతల నిర్మూలనకు చాలామంది భక్తులు ఈయనను సేవిస్తూ ఉంటారు. దెయ్యం పట్టిన వారిని కూడా ఇక్కడికి తెచ్చి స్వామి వారికి సేవలు చేయిస్తూ ఉంటారు. భక్తులు, బాధితులు స్వామి కలలో కన్పించి వెళ్ళి పొమ్మనేవరకు ప్రక్కనేగల పుష్కరిణిలో స్నానం చేసి ప్రతీ రోజు రేయింబవళ్ళు స్వామి సేవలు చేస్తూ ఉంటారు. ఇక్కడ స్వామి వారికి చేసే "ఆకుపూజ" (తమల-పాకులతో చేసే పూజ) అతి ప్రశస్తమైనది.

చారిత్రక ప్రాధాన్యత

ఈ గుడి గురించి చారిత్రక ప్రాధాన్యతగల సాక్ష్యాలేవీ లేకున్నా ప్రక్కనేగల పుష్కరిణి ఆధారంగా, స్వామి విగ్రహం 14వ శతాబ్దంలో శ్రీ వ్యాస రాయలుచే ప్రతిష్ఠింపబడినదని విశదమవుతోంది.

స్వామిభక్తి నిదర్శనం :

1972లో ఓ భక్తురాలు తనకు మగ సంతతి కలిగితే స్వామివారికి సేవలు చేసుకొంటానని మ్రొక్కుకుని, సంతతి కల్గిన తరువాత నిర్లక్ష్యం చేసినదట. ఒక రోజు రాత్రి కలలో స్వామి కన్పించి, కోపంతో "లే! నా దగ్గరకు రా!" అని శాసించగా ఉలిక్కిపడి లేచి, భర్తకు చెప్పిందట. ఆశ్చర్యంగా ఆమె రవిక మీద (వీపుపై) స్వామివారి వామన హస్తం ముద్ర కన్పించి వారిని భయాందోళనలో ముంచింది. వెంటనే మరునాడు స్వామిని దర్శించి, స్వామి కలలో కనపడి పొమ్మనే వరకు అక్కడే వసించి, సేవించారు. భక్తుల దర్శనార్థం స్వామి వారి హస్త ముద్రిక గల రవికను ఫోటో కట్టించి, ఆలయ ప్రాంగణంలో ఉంచేరు.

ఉత్సవం రోజులు

ఉగాదికి జరిగే ఉత్సవానికి లక్షల కొలదీ భక్తులు ఆంధ్ర, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల నలు మూలల నుండి విచ్చేసి, రేయింబవళ్ళు స్వామిని సేవిస్తారు ప్రతి శనివారం ఇక్కడ జాతర జరుగుతుంది.

స్వామివారి ఆదాయ వ్యయాలు

స్వామి వారికి భక్తులు ఇచ్చిన మాన్యం సుమారుగా 250 ఎకరాలు ఉన్నాయి. ఆరు ఏడు లక్షల రూపాయల విలువ చేసే 55 సత్రం గదుల కూడా భక్తులు కట్టించినవే. మారు మూల ఉన్న ఈ దేవాలయానికి ఏటా మూడు, నాలుగు లక్షల ఆదాయం వస్తుంది ఎండోమెంట్సు డిపార్టు-మెంటువారు స్వామివారికి వచ్చే ఆదాయంతో ఆలయాన్ని పునరుద్ధరిస్తున్నారు.


సువిశాలమైన ఊరు బయలు ఆవరణలో, ప్రకృతి సుందర దృశ్యాల నడుమ వెలసిన ఈ దేవాలయం భక్తులకు కావలసిన మానసిక ప్రశాంతత, ఏకాగ్రత లభింప చేస్తున్నది. దేముని రాబడితో రోజు రోజుకు కొంగ్రొత్త అందాలు పొందుతున్న ఈ చిన్న దేవాలయం, అతి త్వరలో మరింత సుందర-మయినదిగా రూపొంది, భక్తులకు ఆహ్లాదం కలిగిస్తుంటే నిరాధారమయిన ఊహ కాదు.

[విషయ సేకరణకు సహకరించిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ ఎన్. కేశన్నగారికి కృతజ్ఞతలు.]

వ్యాసం : నిడమర్తి ఆదిలక్ష్మీ ప్రసాద్
ఫోటోలు : బాలాజి.



స్వామి కరుణా కటాక్షాలకై వేచి ఉన్న బాధితులు



సుందర ప్రకృతి లోగిలిలో స్వామివారి ఆలయం



సినిమా విశేషాలు

-జి. వి. జి.

నందమూరి బాలకృష్ణ కొత్త చిత్రాలు

● జంధ్యాల దర్శకత్వంలో ఎస్. సుధాకరరెడ్డి నిర్మించే ఉషోదయా మూవీస్ తొలి చిత్రం షూటింగ్ సెప్టెంబర్ 7 నుంచి విశాఖపట్నంలో జరుగుతోంది.

● తాతినేని ప్రసాద్ దర్శకత్వంలో కె. ముత్యాల-రావు, జె. ఎం. నాయుడు నిర్మించే శ్రీ వల్లి ప్రొడక్షన్స్ తొలి చిత్రం షూటింగ్ ఆగస్టు 18 నుంచి సెప్టెంబర్ 3 వరకు ఊటీలో జరిగింది.

● పరుచూరి సోదరులు దర్శకత్వం నెరపే సత్య చిత్ర వారి చిత్రం అక్టోబర్‌లో మొదలవుతుంది.

● ప్రసన్న ఆర్ట్స్ వారి చిత్రానికి డిసెంబర్‌లో అంకురార్పణ జరుగుతుంది.

● తాతినేని ప్రసాద్ దర్శకత్వంలో జగపతి రాజేంద్ర ప్రసాద్ జనవరి నుంచి నిర్మించే చిత్రంలో ఎ. ఎన్. ఆర్. తో కలిసి బాలకృష్ణ తొలి సారిగా నటిస్తారు.

● జనవరిలోనే ప్రారంభమయ్యే మరో చిత్రం జంధ్యాల దర్శకత్వంలో కె. మురారి నిర్మించే యువ చిత్రవారి చిత్రం.

● చక్రవర్తి దర్శకత్వంలో మిద్దె రామారావు నిర్మించే చిత్రం షూటింగ్ మార్చి నుంచి ఉంటుంది.

● రామకృష్ణ సినీ స్టూడియోస్ చిత్రాలు : కె. రాఘవేంద్రరావు దర్శకత్వం వహించే చిత్రం ఏప్రిల్‌లో సెట్స్‌కు వెళ్ళి, జూలైలో పూర్తవుతుంది. ఆ తర్వాత ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వం వహించే చిత్రం....ఇదే సంస్థ ఒక జానపద చిత్రాన్ని కూడా నిర్మిస్తుంది.

తాతినేని ప్రసాద్ దర్శకత్వంలో "సోగ్గాళ్ళు"

"మల్టీ స్టారర్" అన్నారు తాతినేని ప్రసాద్. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో "శుభ ముహూర్తం" అనంతరం సత్య శక్తి పిక్చర్స్ అధినేతలు సి. ఆర్. ఆర్. ప్రసాద్, సి. కె. ఆర్. ప్రసాద్ "సోగ్గాళ్ళు" చిత్రాన్ని భారీ ఎత్తున నిర్మిస్తారు.



సుహాసిని "మాంగల్యబంధం"

రవీంద్రరెడ్డి దర్శకత్వంలో "జయభేరి"

"పాచ్ వర్క్ మినహా షూటింగ్ అంతా పూర్తయినట్లే" అన్నారు ఎన్. రవీంద్రరెడ్డి. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే కీర్తి క్రియేషన్స్ "జయభేరి" చిత్రంలో ప్రభ, శ్రీ పల్లవి, విజయ లలిత, ఆనంది, దుర్గ, నరసింహరాజు,

"కంచు కాగడా"లో ఒక దృశ్యం





రాజేష్. నూతన్ ప్రసాద్, హరిబాబు, ప్రసాద్ బాబు, సాక్షి రంగారావు, భీమేశ్వరరావు ముఖ్య పాత్రధారులు. పూసల మాటలు, వేటూరి పాటలు, చక్రవర్తి సంగీతం, బి. చలం శిల్పం, బి. సుదర్శన్ రెడ్డి సహకార దర్శకత్వం, సరోజ నృత్యాలు, ఆర్. బాలకృష్ణ ప్రొడక్షన్‌తో ఈ చిత్రాన్ని నిర్మించే పి. బాబూరావు, పి. సురేష్ సెప్టెంబర్‌లో విడుదలకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.

కె. ఎస్. రెడ్డి దర్శకత్వంలో "పగ బట్టిన పాంచాలి"

"కె. ఆర్. విజయ టైటిల్ పాత్రను పోషిస్తారు. రత్నజ్యోతి అనే కొత్త నటిని పరిచయం చేస్తున్నాం" అన్నారు కె. ఎస్. రెడ్డి. ఈయన దర్శకత్వం వహించే స్టార్ ఆర్ట్ క్రియేషన్స్ వారి పై చిత్రంలో సురేష్, బాలాజీ, నూతన్ ప్రసాద్, హరిబాబు, వేలు ఇతర పాత్రదారులు. కథ, మాటలు విద్యా రత్నం రాశారు. చక్రవర్తి సంగీతం, దేవీ ప్రసాద్ ఛాయ, నాయని మహేశ్వరరావు కూర్పుతో ఈ చిత్రాన్ని నిర్మించే కె. మురళీ కృష్ణ, డి. సుబ్బారెడ్డి సెప్టెంబర్ మొదటి వారం నుంచి ఒకే షెడ్యూల్లో షూటింగ్ ముగుస్తుందని తెలిపారు.

కొన్ని చిత్రాల పేర్లు

లక్ష్మీ ఫిలిమ్స్ కంబైన్స్ చిత్రాలు : ఎ. ఎన్. ఆర్. తో తాతినేని ప్రసాద్ - దర్శకత్వంలో నంగునూరు శ్రీనివాసరావు సమర్పించే చిత్రం "ఇల్లాలే దేవత". మురళీ మోహన్‌తో శ్రీధర్ దర్శకత్వంలో ఎన్. ఆర్. అనూరాధాదేవి నిర్మించే చిత్రం "ఆలయ దీపం".

కోడి రామకృష్ణ దర్శకత్వం నెఱపే చిత్రాలు: లలిత కళాంజలి పిక్చర్స్ "మూడిళ్ళ ముచ్చట". మిత్ర ఆర్ట్ పిక్చర్స్ "జగదేక వీరులు."

కమలాకర కామేశ్వరరావు దర్శకత్వంలో శ్రీ భ్రమరాంబికా ఫిలిమ్స్ చిత్రం "ఏడు కొండల స్వామి".

కట్టా సుబ్బారావు దర్శకత్వంలో వేగి రామకృష్ణ, వేగి జగదీష్ నిర్మించే వి. కె. ఇంటర్నేషనల్ చిత్రం "మాంగల్య బంధం".

కె. హేమాంబరధరరావు దర్శకత్వంలో కె. మహేంద్ర సమర్పించే ప్రతిమా పిక్చర్స్ చిత్రం "పులి పంజా".


ఎం. ఎస్. కోటారెడ్డి దర్శకత్వంలో సి. హెచ్. నాగయ్య సమర్పించే ప్రసాద్ ఇంటర్నేషనల్ ఫిలిమ్స్ చిత్రం "అసాధ్యుడు".


రేలంగి నరసింహారావు దర్శకత్వంలో గంధం జగన్, మోహన్‌జీ నిర్మించే రమా సినీ చిత్రాలయ వారి చిత్రం "ఓ ఇంటి కాపురం."

నందమూరి, తాతినేని కాంబినేషన్‌లో శ్రీ వళ్ళి ప్రొడక్షన్స్ చిత్రం


"ఆగస్టు 18 నుంచి సెప్టెంబరు 3 వరకు ఊటీలో ఔట్‌డోర్ షూటింగ్ జరిపాం. సెప్టెంబర్, అక్టోబర్‌లలో 15-30 తేదీల మధ్య జరిగే తదుపరి షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తయిపోతుంది." అన్నారు తాతినేని ప్రసాద్. ఈయన దర్శకత్వంలో కె. ముత్యాలరావు, జె. ఎం. నాయుడు నిర్మించే పై సంస్థ చిత్రంలో బాలకృష్ణ, భాను ప్రియ, దీప, స్మిత, అంజలీదేవి, సత్య నారాయణ, నంబియార్ ముఖ్య భూమికలు నిర్వహిస్తున్నారు. గణేశ్ పాత్రో మాటలు, చక్రవర్తి సంగీతం, నవకాంత్ ఛాయ, కె. ఎల్. ధర్ శిల్పం, శివశంకర్ నృత్యాలు, గూనా సహ దర్శకత్వం, తాండవ కృష్ణమూర్తి నిర్వహణ బాధ్యతలు వహిస్తున్నారు. ఈ చిత్రానికి మూలం హిందీ హిట్ చిత్రం "కర్జ్".

"దొంగలు బాబోయ్ దొంగలు"లో రాధ






నిర్మాత: ఎస్. రామలింగేశ్వరరావు దర్శకత్వం: ఎ. కోదండరామిరెడ్డి
స్టైలిం: శ్రీద్వారకా తిరుమల


PADMALAYA PUBS



ఇక్కడ కూడా లభ్యం: కువైట్, దుబాయ్, బహరిన్, మారిషస్, కైరో, ఖార్టూమ్, లుసాకా, నైరోబీ, జెడ్డా, ఆస్లో, లండన్.


ఇంకా, ఇంకా కావాలనే
మారాం చేసే
పిల్లలకు రస్న ఇవ్వండి..
రస్న పిల్లలకు ప్రీతి పాత్రమయింది.
రస్న అంటే వాళ్ళకు ప్రాణం.
మరి ఎంతో రుచికరమైంది రస్న.
రస్న చేయటం ఎంతో సులభం....
పైగా ఎంతో ఆదా కూడా. పంచదార,
నీళ్ళలో రస్నను కలవండి.
నిమిషాల్లో రెండు సీసాల సిరప్, 32 గ్లాసులకు
సరిపడ మధుర పానీయం తయారు.
ధర కూడా ఎంతో కాదు. మిగతా సిరప్,
స్క్వాష్‌లతో పోలిస్తే సగం కన్నా తక్కువ.
8 రకాల రుచులలో రస్న.
సాఫ్ట్ డ్రింక్ కాన్‌సెన్‌ట్రేట్
ఎంతో రుచి !
ఎంతో ఆదా !
Orange

హిందీచిత్ర విచిత్రాలు

"మన దేశపు ప్రెసిడెంట్‌గా ఏ జయలలితో వస్తే బాగుంటుంది అప్పటికైనా ప్రభుత్వ కార్యాలయాల్లో ఓ ముచ్చటైన ప్రెసిడెంట్ ఫోటో లన్నచూసే అవకాచం మనకు కలుగుతుంది" అంటాడు నసీరుద్దీన్ షా.

శతృఘ్నసిన్హా ఇటీవల మేనకా గాంధీని కలుసుకుని, చాలాసేపు ముచ్చటించాడట.

సునీల్‌దత్ ఇటీవల నిజ జీవితంలో నూ హీరో అయ్యాడు! ఒక అనాధ బాలికను బలి గొని తుర్రుమన్న ఓ టాక్సీని తన బెంజ్ కారుతో వెంబడించి ఆపాడు. డ్రయివర్‌తో పాటు ఆ టాక్సీలోని పాసింజర్లు అతన్ని నానా దుర్భాషలాడి ఆ టాక్సీతో పరారవబో తూంటే సునీల్ చివాలున తన కారు లోంచి దూకి, ఆ టాక్సీ లగ్గేజ్ కేరియర్ మీదికి ఎగబ్రాకాడు. శాంతాక్రజ్ నుంచి లింకింగ్ రోడ్ వరకు వెళ్లాక టాక్సీని డ్రయివర్ మరింత వేగంగా నడిపి, సినిమాలలో లాగా హఠాత్తుగాబ్రేక్ వేశాడు. ఆ కుదుపుకు సునీల్ కింద పడ్డా చివరికి ఆ నేరస్థులను పోలీసులకు అప్పగించే వరకు ఊర్కోలేదు.

"కొందరు కొత్త హీరోలు అమితాబ్ బచన్‌లా ఎదిగినట్లు కనిపించడానికి హై హీల్స్ పాద రక్షలు తొడుక్కుంటున్నారు. ఇందువల్ల మా కంపెనీల వారి వ్యాపారం మాత్రం జోరుగా సాగుతోంది" అంటాడు సునీల్ దత్.

" ఏ దేశ్ (జితేంద్ర, కమల హాసన్, జీనత్ అమన్), మహాన్ (అమితాబ్ బచ్చన్), మషాల్ (దిలీప్ కుమార్), ఆజ్ కా ఎం. ఎల్. ఎ. (రాజేశ్ ఖన్నా, షబ్నా అజ్మి), ఏక్ నయీ పహేలీ (రాజ్ కుమార్, కమల హాసన్, హేమమాలిని) వగైరా చిత్రాలూ, కొందరు హీరోల కుమార రత్నాలు నటించిన చిత్రాలూ ఫ్లాప్ అవడంతో కొందరు పంపిణీదారులు విపరీతంగా నష్టపడ్డారు. మరొక వంక టి. వి., వీడియోల ధాటి...చిత్రాలు జూబ్లీలు జరుపుకున్నా కొన్నిటికి నిర్మాణ వ్యయంలో సగమ్మైనా రాబట్టుకోలేని పరిస్థితి ఏర్పడడానికి కారణం తారల రేట్లు తారా మండలానికి అంటుకోవడమేనంటూ బొంబాయి చిత్ర పరిశ్రమలోని కొందరు ప్రముఖుల అభిప్రాయం. "రజియా సుల్తానా, ఇన్‌క్విలాబ్, ఏ దేశ్, షరాబీ" చిత్రాలకు 25 నుంచి 60 లక్షల దాకా కొన్ని ప్రాంతాలకు చెల్లించిన పంపిణీదారులందరూ కలిసి, ఇటుపైన ఏ ప్రాంతానికైనా 15 లక్షలకన్నా ఎక్కువ ఇవ్వకూడదనే నిర్ణయానికి వచ్చారట. లోగడ ఓ. పి. రాల్హాన్ వద్ద అసోసియేట్‌గా పని చేసిన నసీర్ ఖోస్లా "లబ్రాన్" అనే మహిళా సమస్యలకు పరిష్కార మార్గం చూపే చిత్రంలో నటషాను నాయికగా బుక్ చేసి, నాయకుని పాత్ర కోసం విజయ్ ఆనంద్ నుంచి ఎందరో హీరోల వద్దకు వెళ్ళి అడిగాడట అందరూ రేట్లు ఎక్కువ చెప్పడంతో చివరికి తనే హీరోగా ఆ చిత్రాన్ని 30 రోజులలో 12 లక్షల వ్యయంతో పూర్తి చేశాడట. ఒక్కో ప్రాంతానికి మూడున్నర లక్షల చొప్పున విక్రయించగా 20 లక్షల లాభం మిగిలిందట. దీంతో జూబ్లీ డైరెక్టర్ రమేష్ బెహల్, రవి టాండన్, యాశ్ చోప్రా, మన్ మోహన్ దేశాయ్, ప్రకాష్ మెహ్రా, శ్యామ్ రాల్హాన్, టి. సి. దివాన్, మహేష్ భట్, దేవీ దత్, అమిత్ ఖన్నా లాంటి ప్రముఖులు నవ తారాగణంతోనే చిత్రాలు తీసే తలంపులో ఉన్నారట. మరో విషయం . రెండు మల్టీ స్టారర్ల చిత్రాలు సెన్సారైనా ఇంకా విడుదలకు నోచుకోలేదు

"లైలా మజ్ను" ప్రణయ గాథతో ప్రతి దశాబ్దానికీ రెండు చిత్రాల చొప్పున తయారవుతున్నాయి. క్రితం సారి 'లైలా' గా రంజీతాను రావైల్ వెండి తెరకు పరిచయం చేశాడు. ఇప్పుడు "దాస్తాన్ – ఇ – మంజు" పేరున ఓ చిత్రం 70 ఎం ఎం. లో తయారవుతోంది. ఇందులో మందాకిని (రాజ్ కపూర్ తాజా చిత్రం "రామ్ తేరీ గంగా మైలి" లో నాయిక) లైలాగా రాజన్ సిప్పీ మంజుగా నటిస్తున్నారు.



"దేశంలో దొంగలు పడ్డారు"లో
విజయశాంతి, సుమన్

బాపు-శోభన్ కాంబినేషన్‌లో జయకృష్ణ చిత్రం "జాకీ"

"సంపూర్ణ రామాయణం తర్వాత శోభన్, బాపు కాంబినేషన్‌లో తయారయ్యే చిత్రం" అన్నారు జయకృష్ణ. ఈయన నిర్మించే ముద్దు ఆర్ట్ మూవీస్ "జాకీ" చిత్రంలో సుహాసిని నాయిక. సత్యనారాయణ, రావు గోపాలరావు, గిరిబాబు, రాళ్ళపల్లి తక్కిన తారాగణం. ముళ్ళపూడి వెంకట రమణ రచన, ఎస్. పి. బాల సుబ్రహ్మణ్యం సంగీతం, లోక్‌సింగ్ ఛాయ, ఎం. ఎల్; కె. వి. రావు సహకార దర్శకత్వంతో ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేసే బాపు "సెప్టెంబర్, అక్టోబర్‌లలో షూటింగ్ పూర్తవుతుంది" అని తెలిపారు.

నటుడు నారాయణరావు నిర్మించే రెండు చిత్రాలు

దమయంతి ఆర్ట్ పిక్చర్స్ పతాకంలో రెండు చిత్రాలు తయారవుతాయి. సుమన్, సుజాత, సుహాసిని నటించే చిత్రానికి ఎస్. ఎ. చంద్రశేఖర్ దర్శకుడు. మరో చిత్రంలో చిరంజీవి, విజయ శాంతి నాయకా నాయికలు.

హిందీలో తెలుగు చిత్రాలు

"మనిషికో చరిత్ర, ఛాలెంజ్" చిత్రాలను కె. బాపయ్య దర్శకత్వంలో హిందీలో నిర్మిస్తున్నట్లు శ్రీ కనక దుర్గా ఆర్ట్ ప్రొడక్షన్స్ అధినేత చింతపల్లి ఆంజనేయ ప్రసాద్ తెలిపారు.

"రౌడీ"లో కృష్ణంరాజు, రాధ



క్రమ శిక్షణకి మారు పేరు కీ. శే. పెండ్యాల

"నాకు కొడుకులు లేకపోయినా- నా నలుగురు అల్లుళ్లూ రత్నాలలాంటి వారు" అనే శ్రీ పెండ్యాల నాగేశ్వరరావుకి ప్రతి రోజూ కనీసం నాలుగైదు మైళ్లయినా నడిస్తేనేగాని దిన చర్య పూర్తయినట్లు ఉండేది కాదు. అలా నియమనిష్ఠలతో నొప్పింపక తానొవ్వని రీతిలో క్రమ శిక్షణకు మారు పేరయిన ఆయన జీవితం ఆగస్ట్ 30 సాయంత్రం హృద్రోగంతో అంతమైందన్న విషయం కొందరికి విస్మయం కలిగించింది; ఎందరినో దుఃఖ సాగరంలో ముంచింది.

సినిమాల్లోలా నాటక రంగంలో తొలిరి గా దృశ్యాన్ని రక్తి కట్టించే నేపథ్య సంగీతాన్ని ప్రవేశపెట్టింది ఈయనే. "ద్రోహి" చిత్రం లగాయతు 130 చిత్రాలకు (ఇతర భాషలవి కూడా) సంగీతమిచ్చారు. "జయభేరి" చిత్రంలో సర్వజన రంజకంగా మలచిన శాస్త్రీయ సంగీతంతో తమిళనాడులో కూడా ఖ్యాతినార్జించారు. "స్వర విరించి, సంగీత సుధాకర, సంగీత సామ్రాట్" బిరుదులతోపాటు మూడు సార్లు జాతీయస్థాయిలో ఉత్తమ సంగీత దర్శకుడుగా అవార్డులు అందుకున్నారు. గాయనీమణులు. పి. సుశీల, ఎస్. జానకి, బి. వసంతలను పరిచయం చేసిన ఘనత కూడా ఈయనదే. ఈయన మూడవ అల్లుడు ఎస్. ' బి. చక్రవర్తి "సంపూర్ణ ప్రేమాయణం" చిత్రానికి దర్శకుడుగా త్వరలోనే అగ్రశ్రేణి దర్శకుల జాబితాలో చేరబోతున్నారని ఆ చిత్రం రషెస్ చూసిన పలువురి అభిప్రాయం.

పెండ్యాల (69) సంగీత రచనలో ఉండే మధుర మాధుర్యాన్ని శ్రోతలు ఎన్నటికీ మరువలేరు.

శ్రావణి



(గత సంచిక తరువాయి)

జరిగిన కథ — శ్రావణి తన పెళ్ళికి ముందు జరిగిన సంఘటనలు చెపుతూ తనను తన బావ ఏ విధంగా అల్లరి పెట్టిందీ ప్రమీలతో చెప్పసాగింది. శ్రావణి చెప్పినదంతా విన్న ప్రమీల ఆమె జీవితం నాశనం కావడానికి కారణం ఆమె బావే అని గ్రహిస్తుంది. ఎలాగైనా ఆమె బ్రతుక్కొక దారి చూపాలని నిర్ణయించుకొంటుంది. కైలాష్ తన స్నేహితుడైన శ్రీహరి భార్యే తనింట్లో ఉన్న శ్రావణి అని తెలుసుకొంటాడు. శ్రీహరి భార్య స్మృతులతో అశాంతి పాలవుతాడు. శ్రావణి సమస్యను భార్య ప్రమీలతో కలసి పరిష్కరించాలనుకొంటాడు కైలాష్. శ్రావణికి వైద్యం చేసిన శతభిషాచారి దగ్గరకు వెళుతాడు. అక్కడ శేషుని చూస్తాడు. కైలాష్ శేషుతో స్నేహం పెంచుకొంటాడు. తాగుడు మైకంలో తన రహస్యాలన్నీ కైలాష్‌కు చెప్పడం మొదలుపెడతాడు శేషు.

ఆయన ముందుగా అనుకున్న మా ప్లాన్ ప్రకారం శ్రావణికి ఏదో గాలి సోకిందని చెప్పి వరుసగా పది రోజులపాటు తీర్థం సేవించాలని చెప్పాడు.

రోజూ నా మరదలు ఒంటరిగానే వచ్చి విభూతి, తీర్థం తీసుకుని వెళ్ళేది.

కానీ, పాపం- ఆ విభూది, వశీకరణం అయ్యేందుకని, ఆ తీర్థం తను కోరుకున్న మనిషికి ఎదురు చెప్పకుండా లొంగిపోవటానికని తెలియని శ్రావణి వరస తప్పకుండా రోజూ వచ్చేది. మధ్యలో ఒకసారి మళ్ళీ నా విషయం ఏం చేశావని హెచ్చరించాను. కానీ ఎదురుతిరిగి నల్గురితో చెప్పి అల్లరి చేస్తానని బెదిరించింది. కథ అడ్డం తిరిగిందని శతభిషాచారి మంత్రాలు పని చెయ్యవా అన్న అనుమానంకొద్దీ మళ్ళీ ఆయన దగ్గరకు పరుగెత్తాను.

దానికాయన భయపడవద్దని చెప్పి మర్నాటితో తను పెట్టిన గడువు పూర్తయి మెడలో కట్టిన తావీజులోవున్న వశీకరణ వేరు మహత్యం వలన అర్థరాత్రి దానికదే లేచి నా దగ్గరకు వస్తుందని చెప్పాడు.

ఆయన మాటలకు మళ్ళీ నాకు కొండంత ధైర్యం వచ్చింది.

ఆ రాత్రి నేను ఒంటరిగావున్న శ్రావణి దగ్గరకు వెళ్ళాను.

అనుమానం రాకుండా వుండటానికి మా మరదలిని తప్పయిపోయిందని మన్నించమని అడిగాను. కాసేపు మాటలు అయ్యాక చివరకు తన కాళ్ళు పట్టుకొమ్మని అడిగింది. కాళ్ళు పట్టుకోకపోతే జరిగింది అందరికీ చెపుతానని బెదిరించింది.

తప్పనిసరిగా లోపల పగతో, కసిగా కాళ్ళు పట్టుకుని క్షమార్పణ అడిగాను. ఎవ్వరితో చెప్పవద్దని కన్నీటితో ప్రాధేయపడ్డట్లుగా నటించాను.

ఆ విధంగా మా మరదల్ని నమ్మించి నా మీద ఏ అనుమానం లేనట్లుగా రుజువు చేసుకున్నాను.

కానీ... ఆ రాత్రి

"ఏం జరిగిందారాత్రి" అన్నాడు ఆసక్తిగా వింటున్న కైలాష్.

సరిగ్గా శతభిషాచారిగారు చెప్పిన టైము ప్రకారం పన్నెండు గంటలకు నేను వీధి చివరగా నిలబడ్డాను. ఆయన మంత్రాలకు బలముందన్నట్లుగా, మాటలకు తిరుగులేదన్నట్లుగా మంత్రముగ్ధలా శ్రావణి నడుచుకుంటూ వచ్చింది. ఇది కలా ? నిజమా అని నన్ను నేను నమ్మలేకపోయాను అంటే నమ్మ. ఆత్రుతను అణుచుకోలేక గబగబా ఎదురు వెళ్ళి ఆమె భుజాలచుట్టు చెయ్యివేసి దగ్గరగా తీసుకుని "శ్రావణీ" అని పిల్చాను.

విచిత్రం! నన్ను చూడగానే ముఖంముడుచుకునేది సిగ్గుల మొగ్గయింది.

అంతకు మునుపు ఇంటిదగ్గర నన్ను చూసి కోపంతో గర్జించి నా చేత క్షమార్పణ చెప్పించుకున్న పులిలాటి శ్రావణి, ఇప్పుడు నా చేతుల్లో పిల్లిలా వుంది.

కక్ష సాధించానన్న ఆనందం నా మనసుని, నిలవనియ్యటంలేదు.

ఆ ఆనందంతోనే శతభిషాచారి ఇల్లు చేరుకున్నాను.

'ఇదేనా నువ్వు చెప్పిన ముద్దబంతిపువ్వు'' అని శ్రావణి బుగ్గమీద చిటిక వేశాడు. తన ప్రతిభ చూడమన్నట్లుగా పక పకా నవ్వాడు.

''మరి, తర్వాత కార్యక్రమం ఏమిటని ?'' అడిగాడు.

''మీరే చెప్పండి ?'' అన్నాను.

''మన పని పూర్తయాక తిరిగి ఇంటికి పంపిద్దాం'' అన్నాడు ఆచారి.

''అదెలా, జరిగింది అంతా పూరందరికీ చెప్పిందంటే మన శాల్తీలుకూడా మిగలవు'' అన్నాను భయంగా.

''ఇక్కడ జరిగింది అణుమాత్రం దానికసలు గుర్తుంటేగా. అదే మన వశీకరణ మహత్యం'' అన్నాడు.

''అయితే మరి దీన్ని ఎక్కడుంచుతాం ?'' అన్నాను నేను.

''ఎక్కడో ఎందుకు, మనింట్లో మందుల గది ఖాళీగానే వుందిగా ఇక్కడే వుండనీ. మూడో కంటివాడికికూడా తెలియదు'' అన్నాడాయన.

''అనుకున్నమాట ప్రకారం ముందు మీకే'' అన్నాను.

కానీ తనదో షరతు అన్నాడు ఆచారి.

''శ్రావణికి ముందుగా ఆపరేషన్ చేయించమని, తర్వాత కార్యక్రమం మొదలుపెడదామని'' అన్నాడు.

''ఆపరేషన్ ఎందుకు ? '' అన్నాను అర్థంకాక.

''మనం చేసిన దానికి ఏదన్నావస్తే ఎవరు బాధ్యులు ? అందుకే ఈపని చేయిద్దాం.'' అన్నాడు.

శతభిషాచారి సలహా ఒకరకంగా నాకూ నచ్చింది. నన్ను తల దించుకునేటట్లుగా చేస్తానని శపథం చేసిన శ్రావణినే, తల దించుకునేటట్లు చెయ్యాలంటే ఆపరేషనే సరయిన శిక్ష.

ఆయన చెప్పినట్లుగానే శ్రావణికి ఆపరేషన్ చేయించాను. దాంతో మా పని సులువయ్యింది. ఆ చీకటి రాత్రిళ్లు మాకు ఎంత సహాయపడ్డాయో చెప్పలేను.

నా పగను ఇలా తీర్చుకుంటున్నందుకు నాలో నేనే సంతోషించేవాడ్ని.

ముందుగా శతభిషాచారీ, తర్వాత నేను శ్రావణిని పూర్తిగా వాడుకున్నాము.

ఒకరకంగా స్పృహలేని స్థితిలో వున్నట్లుగా, ఒళ్లు తెలియని ఆ పిల్లనిలా చెయ్యటం అన్యాయమని ఒక్కొక్కసారి నా మనసుకు అన్పించినా, మళ్లీ అంతలోనే దాని పొగరు, అది నిర్లక్ష్యంగా మాట్లాడి, అవమానించిన సంఘటనలు గుర్తుకు వస్తే దానికిదే తగిన ప్రాయశ్చిత్తమన్పించేది.

శ్రావణి మీద నా మోజు తీరిపోయింది.

మళ్లీ ఒకరోజు రాత్రి ఆచారి చెప్పిన మేరకు శ్రావణిని వాళ్ల ఇంటిదాకా తీసుకువెళ్లి

అరుగుమీద పడుకోపెట్టాను. చాటుగా చీకట్లో నిలబడ్డాను. ఏంజరుగుతుందో చూద్దామని.

కార్తీకమాసం అవటంవలన బాగా చీకట్లోనే చెరువుకి స్నానానికి బయలుదేరిన శాంతమ్మ అరుగుమీద కూతురిని చూసి ఒక రకంగా సంతోషంతో, మరొకవైపు దుఃఖంతో పెద్దగా అరిచింది. ఆ అరుపుకి హడిలిపోయిన లక్ష్మయ్య కంగారుగా బయటకు వచ్చాడు.

శ్రావణి వులిక్కిపడిలేచి "అదేమిటమ్మా నేను రాత్రి ఇంట్లో పడుకున్నాను మరిప్పుడు ఇక్కడున్నాను ఏమిటి ?" అంది ఆశ్చర్యంగా.

"ఇన్నాళ్లూ ఏమయిపోయావే శ్రావణీ" అని కూతురిని పట్టుకుని ఏడుపు మొదలు పెట్టింది శాంతమ్మ.

అకారణంగా ఏడుస్తున్న తల్లినిచూసి "ఎందుకు నాన్నా, అమ్మ ఏడుస్తోంది?" అంది శ్రావణి.

"తర్వాత చెపుతాను కానీ ముందు లోపలికి నడవండి" అన్నాడాయన. రెండు నెలలతర్వాత కూతురు క్షేమంగా ఇంటికి చేరిందని ఆనంద మన్పించినా ఇన్నాళ్ళు ఏమయిందో, ఎక్కడికి వెళ్ళిందో అన్న అనుమానం ఆయన మనసును పీకుతోంది.

భార్యను ఏం మాట్లాడవద్దని హెచ్చరించి అల్లుడికి కబురు పంపాడు.

"ఏమన్నా చెప్పిందా ?" అన్నాడు శేషు మామగారిని.

"ఉహూ ! దాని మాటలనుబట్టి చూస్తే అసలు ఇంట్లోంచి వెళ్ళినట్లుగాలేదని ఆ రోజు రాత్రి పడుకున్నది గుర్తు, మళ్ళీ ఈ రోజు మామూలుగా మాట్లాడింది. ఈ మధ్యకాలం ఏం జరిగిందో ఏం చెప్పటంలేదు" అన్నాడు.

"సరే ! మీరెవరూ ఆ విషయం గురించి అడగకండి. ఏదో చిన్నతనం, తెలియక వెళ్ళింది. దాని తప్పు తెల్సుకుని మళ్ళీ వచ్చింది. మనందరం కూడా ఆ అమ్మాయి దగ్గర ఏమీ జరగ నట్లుగానే వుందాం. నా శాయశక్తుల సంబంధాలు చూస్తాను. గుట్టు చప్పుడుకాకుండా పెళ్ళి జరిపించి పంపేద్దాం. ఈ రోజుల్లో ఎన్నో ఘోరాలు వింటున్నాం. మన పిల్ల ప్రాణాలతో మన కళ్ళెదుట వుందంటే కొంతవరకు సంతోషించాలి."

"నువ్వు చెప్పింది నిజమే అల్లుడు. కానీ ఇన్ని రోజులు బయట తిరిగి వచ్చిందంటే దీన్నెవరు..." మిగతా మాట చెప్పలేక బాధగా నుదురు పట్టుకున్నాడాయన.

"మామయ్యా ! వెయ్యి అబద్ధాలాడి అయినా ఒక పెళ్ళి చెయ్యమన్నారు. ఆ భారం నాకు వదిలెయ్యండి. శ్రావణి పెళ్ళి భాధ్యత నాది" అన్నాడు శేషు.

"సరేబాబు అంతా నీ ఇష్టం" అన్నారు భార్యాభర్తలిరువురు. మరొక ఆర్నెల్లకు శ్రావణికి శ్రీహరితో పెళ్ళి ఖాయం చేశాడు శేషు.


"చూడమ్మా శ్రావణీ ఈ పెళ్ళి నీకు పూర్తిగా ఇష్టమయితేనే చెప్పు, లేకపోతే మరొక సంబంధం చూస్తాను" ఎంతో ఆదరంగా అన్నాడు మరదలితో.

"నన్ను క్షమించు బావా ! మనిషన్నాక పొరపాట్లు చెయ్యక మానరు. ముందు నా యందు తప్పుగా ప్రవర్తించినా, అది తప్పని ఒప్పుకున్నావు. ఇప్పుడు నాకోసం ఇంత శ్రమ పడుతున్నావు. నాకి పెళ్ళి పూర్తిగా ఇష్టమే" అంది శ్రావణి సిగ్గుగా.

ఏమాత్రం అనుమానం లేకుండా తన ప్లాన్ చక్కగా ఫలించినందుకు ఎంతో సంతోషించాడు శేషు. శతభిషాచారింట్లో జరిగినది, ఆమెకు ఒక్క ముక్కయినా గుర్తు లేకుండా చేసిన ఆయన ప్రతిభకి కూడా సంతోషించాడు.

41

"ఎలావుంది నే చేసిన పరాభవం?" అన్నాడు శేషు గర్వంగా ముఖంపెట్టి.



"చాలా పకడ్బందీగా జరిపించావు. అయితే అప్పటికీ, ఇప్పటికి మీ మరదలికి అక్కడ ఏం జరిగిందో గుర్తు లేదన్నమాట."

"అన్నమాటేమిటి ఉన్నమాటే ! ఆ రాత్రి పడుకున్నది గుర్తు. మళ్లీ ఇల్లుచేరింది గుర్తు. తిన్న తిండి అయినా అరగక బయటకు వస్తుందేమోకానీ, అక్కడ జరిగింది మాత్రం శాశ్వతంగా ఆమె కడుపులోనే జీర్ణమయిపోయింది. ఒక్క మాట కూడా బయటకు రాదు. రాబోదు." అన్నాడు దృఢనిశ్చయంతో శేషు.

"మరి ఆరోజు రాత్రి మీ మరదలు వెళ్లిపోయాక మీ అత్తగారు వాళ్లు ఈ విషయం తెల్సుకుని ఊరుకున్నారా ?" అన్నాడు అనుమాన నివృత్తికోసం.

"ఊరుకోవటమా ఇంకానయం ఊరెగిరి పోయేటంత గొడవ చెయ్యబోతే నేనే అడ్డుపడి ఆపాను."

"అదెలా ? " అన్నాడు కైలాష్.

42

శ్రావణిని శతభిషాచారింటికి చేర్చాక తెల్లవారకుండానే తన ఇంటికి వచ్చి ఏమీ ఎరగనట్లుగా పడుకున్నాడు శేషు.

ఇంకా పూర్తిగా చీకటి విడవకుండానే లక్ష్మయ్య వచ్చి అల్లుడింటి తలుపులు గబగబా బాదాడు ఆదుర్దాగా.

నిద్రకళ్లు నులుముకుంటూవచ్చి "ఏమిటి మామయ్యా ఇంత చీకట్లో వచ్చారు ? " అన్నాడు ఏమీ తొణక్కుండా.

"శ్రావణేమన్నా మీ ఇంటికి వచ్చిందా ?" అన్నాడాయన కంగారుగా లోపలికి వస్తూ.

"లేదు" అయినా అది మా ఇంటికి రావటం ఏమిటి ఏంజరిగిందసలు ?" అంది తండ్రి మాటలతో నిద్రమత్తు వదిలిన రాజ్యం. "శ్రావణి... శ్రావణి కన్పించటం లేదల్లుడు. రాత్రి మామూలుగానే పడుకుంది. తెల్లవారి చూస్తే ఇంట్లో లేదు" అన్నాడు పాలిపోయిన ముఖంతో.

"అదెక్కడికి వెడుతుంది నాన్నా" అంది రాజ్యం.

"ముందు ఇంటికి వెడదాం పదండి" అన్నాడు శేషు.

"ఆ మాట నిజమే. అమ్మ అసలే కంగారు మనిషి" అంది రాజ్యం.

ముగ్గురూ ఇల్లు చేరారు.

కూతుర్ని, అల్లుడినిచూసి ఏడుపు మొదలు పెట్టింది శాంతమ్మ.

"అత్తయ్యా ! మీరు మరీ గొడవ చెయ్యకండి. ఎక్కడికి వెడుతుంది. వెతుకుదాం. కానీ విషయం కాస్త రహస్యంగా వుంచాలి. మీరిలా గట్టిగా నల్గురికీ విన్పడేటట్లు శోకాలుపెడితే అందరూ వింటారు. పెళ్ళి కావల్సిన పిల్ల

అల్లరవుతుంది. ఎవ్వరికీ తెలియనట్లుగా నేను వెళ్లి వెతికిస్తాను. ఎక్కడున్నా తీసుకువచ్చే బాధ్యతనాది" అని చెప్పి, వాళ్ళిద్దరినీజాగ్రత్తగా చూసుకోమని భార్యకి హెచ్చరించి శేషు బయటికి వెళ్ళాడు.

"కొడుకులు లేని లోటు మీ ఆయనే తీరుస్తున్నాడే రాజ్యం" అంది ఏడుపులోనే అల్లుడుని పొగుడుతూ శాంతమ్మ.

జీవంలేని వాడిలా గోడకు జార్లగిలబడి చూస్తుండిపోయాడు లక్ష్మయ్య.

సాయంకాలానికి ఎంతో అలసిపోయినట్లుగా ఇల్లు చేరాడు శేషు.

"కన్పడిందా ?" ఆతృతగా అడిగారు ముగ్గురు.

"లేదు" అన్నాడు నీరసంగా కూలబడుతూ.

"అది తిరిగే ఇళ్ళు, తోటలు, దొడ్లు చూశాను. చివరకు ఎందుకయినా మంచిదని చెరువులు, బావులు కూడా చూశాను. ఎక్కడా లేదు. ఇది ఒకళ్ళు చేసిన పని కాదు. దానంతట అదే వెళ్ళిపోయిందని నాకన్పిస్తోంది" అన్నాడు వాళ్ళవైపు చూస్తూ.

"ఎక్కడికి అంది రాజ్యం ?"

"ఎక్కడికేముంది. సినిమాలు, పుస్తకాలు చూసి ఎవరితో అయినా..." అన్నాడు చెప్ప లేనట్లుగా.

"ఛీ ! అదలాటిపిల్ల కాదండి. అసలుదానికి మగాళ్ళతో పరిచయమే లేదు" అంది రాజ్యం చెల్లెలి మంచితనం మనసులో మెదిలి.

"ఏమో ఈ రోజులు అలా వున్నాయి. ఏం చెప్పగలం. వెళ్ళింది వెళ్ళినట్లుగా తిరిగి వచ్చేస్తే మనకే మంచిది" అన్నాడు.

"పోనీ శతభిషాచారి అంజనం వేస్తాడుగా కనుక్కుంటే" అంది శాంతమ్మ. "ప్చ్ ! అత్తయ్యా ఆయనదగ్గరకు వెళ్ళి ఏమని చెపుతాం. ఒకవేళ చెప్పినా మన వేలితో మన కన్ను పొడుచుకున్నట్లుగా వుంటుంది. నల్గురిలో పరువు పోతుంది. అయినా తప్పిపోయిందని చెప్పటానికి పసిపిల్లేంకాదు. పరువంలోవున్న పిల్ల ఇంట్లోంచి వెళ్ళిందంటే లోకులదృష్టిలో లేచిపోయినట్లే లెఖ్క" అన్నాడు శేషు.

అల్లుడి మాటలు సబబుగానే తోచిన లక్ష్మయ్య "అయితే ప్రస్తుతం ఊరుకోవటమేనా ?" అన్నాడు.

"అంతకంటే చేదేసేముంది. ఈ పెద్ద వయసులో మీరేం తిరుగుతారు. నేను నా ప్రయత్నం చేస్తూనే వుంటాను. దొరికిందా తెచ్చి పెళ్ళిచేద్దాం" అన్నాడు.

"ఎంతో అమాయకురాలిగా వుండే మన పిల్ల ఇంత పని ఎట్లా చేసిందో? ఏదన్నావుంటే మనతో ఒక్కమాట చెప్పవచ్చుగా" అంది శాంతమ్మ.

"చెపితే ఇల్లు కదలనిస్తామా. కాళ్లిరగ్గొట్టి మూల పడేస్తాము. రేపు ఊళ్ళో వాళ్ళందరూ నీ కూతురేది లక్ష్మయ్యా అని అడిగితే నేనేం చెప్పను. ఎవడితో లేచిపోయిందని చెప్పను. పాపిష్టిది పరువు తీసింది" అని కోపంతో రంకెలు వేశాడు లక్ష్మయ్య.

"ఆ మాట నిజమే. మనమయితే నోరు మూసుకుంటాం చుట్టుపక్కల వాళ్ళకేం చెపుతాం" అంది రాజ్యం చేతులు తిప్పుతూ.

"ఎవ్వరికీ అనుమానం రాదు. నే చెప్పేది వినండి. శ్రావణిని గురించి ఎవరన్నా అడిగితే టైఫాయిడ్ జ్వరం వచ్చింది శతభిషాచారి పట్నం తీసుకువెళ్ళమన్నాడు, అని చెప్పండి. మేమెటూ ఈ వూరినుండి కాపురం మారుస్తున్నాం కాబట్టి గొడవ వుండదు" అన్నాడు.

అందరిని అదే మాటమీద వుండమని హెచ్చరించాడు మరొకసారి.

సరేనన్నారు వాళ్ళ ముగ్గురు.

సమయస్ఫూర్తితో ఆ గండాన్ని గట్టెక్కించుకున్నాడు శేషు.

43

"చూశావా, అడుగడుగునా చక్రం అడ్డువేసి ఎలా గెల్చుకొచ్చానో. అదీకాక ఆ ఇంట్లో మన మాటకి ఎదురులేదు. వాళ్ళిద్దరూ ముసలాళ్ళు. నా భార్యకూడా ఒకరకంగా చెప్పాలంటే అమాయకురాలే. నే గీసిన గీటు దాటదు."

"అలాటప్పుడు నీపని సులువు అవటంలో ఆశ్చర్యమేముంది" అన్నాడు కైలాష్.

జ్ఞానోదయం

జ్ఞానోదయం కావడానికి
బోధి వృక్షం కిందే కూర్చోవాలా?
ఆఫీసర్ కోపం వలనో
ఆ ప్రాంతం నాయకుని వలనో
బదిలీ పేరుతో
గ్రామంలోని మారు మూల
మన్యాలకు విసిరి వేయబడి
తిరిగి కోరిన ప్లేసుకు
రావడానికి
పై ఆఫీసర్
ఆఫీసు వరండాలోనో
ఆవరణలోని చెట్ల కిందో
రోజుల కొద్దీ
నిలబడితే చాలు
జ్ఞానోదయం అదే అవుతుంది.

సమ్మెట గోవర్ధన్

"అదీ ! కరెక్టే" అన్నాడు శేషు.

"నువ్వు చేసిన పని నాకు విచిత్రంగా అన్పిస్తుంది. కావాలని పంతంబట్టి చెడగొట్టావు మరి పెళ్ళెందుకు చేశావు ?"

"ఎంతయినా స్వయానా మరదలుగా. పెళ్ళి పెటాకులు లేకుండా ఇంట్లో పడివుంటే ఆ ఉసురు నాకు ఎందుకని నేనే స్వయంగా సంబంధం వెదికి, కొంత డబ్బుకూడాఖర్చుపెట్టి పెళ్ళి చేయించాను. వాళ్ళందరి మనసులో మరొకసారి మంచివాడుగా నిరూపించుకున్నాను. నా కోరికప్రకారం మొదటిసారిగా నాకుదక్కింది. తర్వాత ఎవరికిచ్చి చేస్తే నాకేమిటి" అన్నాడు.

"పాపంలో కూడా పుణ్యం కాబోలు అని నవ్వి మరిప్పుడు ఎక్కడ వుంది ?" అన్నాడు.

"చేయించిన ఆపరేషన్ విషయం బయట పడి వాళ్లు గెంటేశారు. ప్రస్తుతం పుట్టిల్లు చేరింది" అన్నాడు మిగిలింది చెప్పకుండా.

"చాలా గ్రంధం నడిపించావు. మొత్తానికి కథానాయకుడివి" అన్నాడు.

"లేకపోతే నన్ను కాదని నిర్లక్ష్యం చేసిన ఒక ఆడదాని పతనానికి కారణం నేనే అని, దాని కాపురం నావల్లనే చెడి అది తల ఎత్తుకోలేక ఛస్తోందని తల్చుకుంటే నాకు భలేగా ఉంటుందిలే" అన్నాడు.

'ఓరి దుర్మార్గుడా ! నిన్ను కాదన్నంత మాత్రాన కక్షబూని ఒక కన్నెపిల్ల జీవితం పాడుచేస్తావా. నిన్ను పోలీసులకు పట్టిచ్చినా ఆ శిక్ష నీకు సరిపోదు. నీకు సరయిన శిక్ష ఆ దేవుడే వెయ్యాలి' అనుకున్నాడు శేషువంక అసహ్యంగా చూస్తూ కైలాష్.

"ఏమిటా ఆలోచన ?" అన్నాడు శేషు.

"నేను అర్జంటుగా వూరు వెడుతున్నాను" అన్నాడు కైలాష్.

"ఏమిటాపని నాతో చెప్పకూడదా ?"

"చెప్పే అవసరం వస్తే నేనుగా నే చెపుతానుగా" అన్నాడు నవ్వుతూ.

"ఈరోజు నీ మాటల్లో ఏదో కొత్తదనం, వింత కన్పడుతోందే ?" అన్నాడు.

"వారం రోజుల తర్వాత నీకింతకంటే మరో వింత అయిన విచిత్రం చూపిస్తాను" అని బల్లమీద టేపురికార్డర్ తీసుకుని బయటకు నడిచాడు కైలాష్ ఉత్సాహంగా.

అతని ప్రవర్తన అర్థంకాని శేషు వింతగానే చూస్తుండిపోయాడు.

44

"వెళ్లినపని జరగటం ఎలావున్నా అప్పుడే మీరు రావటం ఇది మూడోసారి" అంది చిరు కోపంగా ప్రమీల.

"ఏమిటోయి నీ గోల. ఆ ఇడియట్ దగ్గరే కాపురం పెట్టమన్నావా ఏమిటి" అన్నాడు భార్య పమిటచెంగు పట్టుకుంటూ.

"కొత్త విషయాలు ఏమన్నా తెల్సాయా?" అంది ఆత్రుతగా.

"చూడు ప్రమీ నీకంతా హడావిడే. నీ పతి దేవుడు కార్యార్థిఅయి వెళ్లడము ఆ పని జరగక పోవటమూనా. అంతా సక్సెస్. గ్రాండ్‌సక్సెస్" అన్నాడు ఆనందంగా.

"నిజంగా ?" అంది ఆతృత, ఆనందం కలబోసుకున్న గొంతుతో.

"మరి అబద్ధం అనుకున్నావేమిటి ?" అన్నాడు వెక్కిరింతగా.

"ఈ సస్పెన్స్ నేను భరించలేను. చెప్పండి" అంది భర్త దగ్గరగా వచ్చి.

"నే చెప్పను"అన్నాడు కొంటెగా కైలాష్. కాసేపు ప్రమీలను ఆటపట్టిద్దామని.

"ఇదిగో చెపుతారా ? లేదా ? నా సహనం నశిస్తోంది లేకపోతే స్ట్రైక్ చేస్తాను తెలుసా ?" అంది బెదిరిస్తూ.

భార్య భాషలో స్ట్రైక్ అంటే అర్థం తెలుసుకున్న కైలాష్ ఆ పనిమాత్రం చెయ్యకని, ఇదిగో జరిగింది వినమని బటన్ నొక్కాడు.

ఏంజరిగిందో వింటోంది ప్రమీల.

మంచంమీద కళ్లు మూసుకుని పడుకున్నాడు కైలాష్.

శేషు మాటలు పూర్తవగానే ఆపుచేస్తూ "నా అనుమానమే రుజువయ్యింది. శ్రావణి బావలాటి దుర్మార్గులు ఇంకెవరూ వుండరేమో. మళ్ళీ ఇలాంటి పాడు పని చేసి మరే ఆడపిల్ల జీవితంతో ఆటలాడకుండా తగిన శిక్ష పడాలి వాడికి. దుర్మార్గుడు" అని కోపంగా అన్నాడు కైలాష్.

"దుర్మార్గులకి వెధవ పనులు చేసే వాళ్ళకి మన దేశంలో ఏం కొదవలేదు. పరాయి ఆడదాన్ని చెల్లి, తల్లి దృష్టిలో చూసేవాళ్ళుండి మడికట్టుకునే మగవాళ్ళుంటే, మన పవిత్ర భారతదేశం ఇలాటి నీచులతో అపవిత్రం ఎందుకవుతుంది. పేపరులో రోజుకిన్ని రేప్ కేసులు ఎందుకు చూస్తాం. శ్రావణికి జరిగింది చాలా ఘోరం! వాళ్ళిద్దరికి సరయిన శిక్ష పడటమే ఆమెకు జరిగిన ద్రోహానికి కొంతయినా ఉపశాంతి" అంది.

"ఆ పని ఎలాగు చేద్దాంకానీ ముందుగా శ్రావణికి ఈ విషయాలు చెప్పటం మన కర్తవ్యమేమో" అన్నాడు.

"అది తర్వాత ముందు మీ మిత్రుడి దగ్గరకు వెడదాం. ఆయనకు నచ్చచెప్పి శ్రావణిని ఏలుకునే అభిప్రాయం వుందో లేదో తెల్సుకోవాలి. అప్పుడు శ్రావణి తల్లితండ్రులను కూడా పిలిపించి అందరిముందు శ్రావణి నిర్దోషిత్వం తెలియచెయ్యాలి" అంది.

"అయితే రేపే శ్రీహరి దగ్గరకు వెడతాను."

"వెడతాను కాదు. మనిద్దరం కల్సి వెళ్ళాలి" అంది.

"నాకేం అభ్యంతరంలేదు" అన్నాడు.

ఆ సాయంకాలం సెంటరు నుంచి వచ్చిన శ్రావణిని పట్టుకుని సంతోషంతో వూపేసింది ప్రమీల.

"ఏమిటక్కా ఈ రోజు చాలా హుషారుగా వున్నావు" అంది నవ్వుతూ.


"చాలా స్వీట్ న్యూస్ విన్నాను" అంది.

"రెండురోజుల తరువాత నీకే తెలుస్తుంది. కానీ మేము రేపు ఊరెళ్ళుతున్నాం కాస్త బాబుని చూడాలి" అంది.

"ఆ పని నాకేం కష్టంకాదు కానీ మీరెళ్ళిరండి."

మర్నాడే ప్రమీలా, కైలాష్ కల్సి వూరు బయలుదేరారు.

(ఇంకా వుంది)



ఫాల్గుణి డైరీ

రాజేష్ ఖన్నాపై అరెస్టు వారంట్!

హిందీ నటుడు రాజేష్‌ఖన్నా ఆదాయపు పన్ను శాఖకు 22 లక్షలు రూపాయలు బాకి వున్నట్టు, ఆ సందర్భంగా కోర్టుకు రమ్మంటే ఆతడు రానందుకు కోర్టు ఆతనికి అరెస్టు వారెంటు యిచ్చి, కోర్టుకు రాకుండా ఆతనికి పర్మిషనివ్వాలన్న అభ్యర్థనను నిరాకరించిందట

ఊరేగింపులో ఆత్మాహుతి!

శ్రీ యన్టీ రామారావును ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించడాన్ని గర్హిస్తూ మద్రాసు కున్నత్తూరులో జిరిగిన వో పెద్ద వూరేగింపులో వో వ్యక్తి తనమీద కిరసనాయిలు పోసుకుని యన్టీ ఆర్ జిందాబాద్, ఇందిర నశించాలి' అని అరుస్తు వంటికి నిప్పు అంటించుకుని, భగ భగ మండుతూ అలా అరుస్తూ చనిపోయాడట

కడుపుకొట్టే గడ్డిబొమ్మలు!

ఆంధ్ర మాజీ గవర్నరు రామ్‌లాల్ దిష్టి బొమ్మను, ఇప్పటి ముఖ్యమంత్రి శ్రీ భాస్కరరావు గడ్డి బొమ్మనుచేసి యీ విధంగా తగలబెడ్తూనే వుంటే ఆంధ్రప్రదేశ్‌లో యిహ కొన్నాళ్లకు పశువులకు గడ్డే వుండదని, దీనివల్ల పశుసంపదకు తీరని నష్టమని తత్సంబంధ అధికారులు గోల పెట్టున్నారట.

తేయాకు ఎగుమతి!

గత ముప్ఫయ్యేళ్ళుగా భారతదేశం తేయాకు ఏటికి 200 మిలియను కిలోలు ఎగుమతి చేస్తోందట. పోయిన ఏడు 205 మిలియను కిలోల తేయాకు ఎగుమతి చేసిందట దీని వెల సుమారు 500 కోట్లుట!

1816 లో పుట్టిన కోకో కోలా!

ఈనాడు ప్రపంచంలో అధికంగా అమ్ముడుపోయే కోకో కోలా మొట్టమొదట 1816 లో కనిపెట్టబడిందట అమెరికాకు చెందిన జార్జియా వాసి జాన్ యస్. చెంపర్టన్ అనే ఆయన యీ కోకో కోలాను కనిపెట్టాడట.



పూలని కోయడానికి సమయా సమయాలు!

పూవులను పూలచెట్లనుంచి మంచి ఎండలోగానీ, వాన కురుస్తున్నపుడుగానీ కోయకూడదట. అలా కోస్తే ఆ పువ్వులు వెంటనే ఎండిపోతాయట. పూవులను ప్రాతః కాలంలోగానీ, సాయంత్రంగానీ కోయాలట.

కళ్లకి బంగాళ దుంప వైద్యం!

రాత్రి అధికంగా మేల్కొనడం వల్ల గానీ, మరెందువల్లయినాగాని కళ్ళు ఎర్రబడి, దురదలు పుడ్తే, బంగాళ దుంపను పల్చగా తరిగి కంటిమీద వేసుకు పడుకుంటే తెల్లారేసరికి కళ్ళు శుభ్రంగా వుంటాయని వైద్య నిపుణులు అంటున్నారట.

నకిలీ బ్రాందీ విస్కీలు!

కొడకండ్ల తాలుకాకు చెందిన ఏడు నూతుల అనే గ్రామంలో సోమయ్య, అబ్బాస్ అనే వ్యక్తులు మరో వ్యక్తితో కలిసి బ్రాందీ, విస్కీలు తమ యిష్టానికి తయారు చేస్తూ దొరికి పోయారట. వారివద్ద పేరు మోసిన కంపెనీ ఖాళీ సీసాలు, లేబుళ్ళు, మూతలు, ఆల్కహాలు, కొన్ని రంగులు దొరికాయట

అదేమని అడిగితే కత్తిపోట్లు!

తిరువన్నామలైకి చెందిన చెంగంలో పుణ్యవతి అనే వో యిల్లాలిని అదే వూరుకు చెందిన ఆరుముగం అనే అతను తనకి లొంగిపొమ్మని ఆమె భర్త వూళ్లో లేనప్పుడు చై పుచ్చుకునేసరికామె అరిచిందట. దాంతో ఆ ఆరుముగం ఏడుపు ముఖం పెట్టుకు పారిపోయాట్ట ఆ మర్నాడు వూరునుంచి వచ్చిన తనభర్త పొన్నుసామికి పుణ్యవతీ విషయం చెప్తే ఆతను పోయి ఆ ఆర్ముగంతో పోట్లాట వేసుకున్నాడట. ఈ రగడలో ఆర్ముగం అనుయాయులూ అతనూ కలిసి పొన్నుసామిని కత్తితో పొడిచేశారట. అతడు ఆసుపత్రిలో అటూ ఇటూ తేలని స్థితిలోవున్నాట్ట.

నటిశోభ తల్లి ఆత్మహత్య!

ఊర్వశి. పట్టం పొందిన తమిళనటి శోభ చనిపోయాక ఆమెది మరణం కాదని, ప్రఖ్యాత చలన చిత్ర నిర్మాత, దర్శకుడు, ఛాయా గ్రాహకుడు బాలు మహేంద్ర ఆమెని పెళ్లి చేసుకుని, ఆనక హత్య చేసేశారునీ ఆమె తల్లి ప్రేమ చాలా రగడుచేసి ప్రధాని వరకూ తీసుకు వెళ్లింది ఆనక మొన్న 22వ తేదీ తన కూతురు పోయాక తనకు జీవితం మీద విరక్తి కలిగిందని వో వుత్తరం ర్రాసి, ఆత్మహత్య చేసుకుందట. 48 ఏళ్ల ప్రేమ మళయాళ నటి ఒకనాడు.

కడుపునెప్పి భరించలేక ఆత్మహత్య

వేలూరుకు చెందిన ఆరణిలో మణ్ణుఉడయ్యారు భార్య 25 ఏళ్ల లక్ష్మికి గత కొద్ది కాలంగా కడుపునొప్పి విపరీతంగా రావడంవల్ల దానిని భరించే శక్తి, పోగొట్టుకునే యుక్తిలేక, దానితో జీవించలేక నల్లులమందు త్రాగి ఆత్మ హత్యచేసుకున్నదట




జాలి పడిన దొంగలు!

తిరుచ్చి పట్టణంలో ఆగస్టు 26వ తేదీ అర్ధరాత్రి రెండు గంటలకు దిల్‌జిత్ షా అనే వో మార్వాడి యింట్లో ముఖానికి ముసుగులు తగిలించుకున్న వో యిద్దరు దొంగలు జొరపడి ఆతని భార్య 28 ఏళ్ల విభూదిని లేపి, లాకర్ తాళాలివ్వమని, అరవద్దని మర్యాదగా హెచ్చరించారట. విభూది కిమ్మనకుండా తాళాలిచ్చి, వాళ్ళు లాకర్లు ఖాళీ చేస్తుండగా ఠక్కునో గావుకేక వేసిందట. దాంతో ఆమె భర్త దిల్‌జిత్ షా లేచి, వారితో కలబడి, వోడిపోయాట్ట దొంగలు వారిద్దర్నీ ఒకే మంచంమీద తాళ్లతో కట్టి, లాకర్లు పరిపూర్ణంగా ఖాళీచేసేసరికి విబూధి లబ్బుమని, నా చెల్లెలు పెళ్లికని చేయించిన నగలు కూడా ఎత్తుకుపోతే ఎలా అని ఏడిచేసరికి ఆ దొంగలు జాలిపడి, వో గొలుసు, ఓ వుంగరం, జతగాజులూ ఇచ్చివీటితో సర్దుకో అని చెప్పి శలవు తీసుకున్నారట. పోయిన నగలు లక్షంపావు రూపాయలట! □

తరం - అంతరం

కొరుకొండ సత్యానంద్



రంగనాథంగారు వాలు కుర్చీలో కూర్చున్నారు....

ఆ గదిలో...ఆ కిటికీలోంచి బయటకు చూస్తుంటే చిక్కని చీకటిలోంచి నల్లని ఆకాశం, మిల మిలా మెరుస్తున్న నక్షత్రాలు కన్పిస్తున్నాయి...దూరంగా పెద్ద పెద్ద చెట్లు, వీస్తున్న గాలికి తల విరబూసుకున్న దెయ్యాల్లా ఊగుతున్నాయి ..రంగనాథంగారి మెదడులో ఆలోచనలు ఆగకుండా సాగిపోతున్నాయి.

సాయంత్రం....ఆఫీసులో అతనికి ఘనమైన సన్మానం జరిగింది. ఖరీదైన శాలువా కప్పి, రక రకాల పూలతో ప్రత్యేకంగా తయారు చేసిన పెద్ద దండను వేసి, అందరూ ఎన్నో రకాలుగా అతన్ని పొగిడారు.

కష్టాలు, బాధలు, బాంధవ్యాలు అంటే ఏమిటో తెలియనట్లుగా ఉండే కుర్రకారు యల్డీసీలు కూడా గంభీరంగా, బాధగా, బరువుగా మాట్లాడారు....

వాళ్ళలా మాట్లాడగా వినడం అదే మొదటిసారి రంగనాథంగారు.... కొందరైతే కన్నీరు కార్చారు.

అందరూ కలసి ఖరీదైన కానుకలు కూడా యిచ్చారు రంగనాథంగార్కి.

మరో పరిస్థితిలో అయితే రంగనాథంగారు ఆ సత్కారానికి, అభిమానానికి, అప్యాయతకు ఎంతో ఆనందపడేవారు, మరెంతో గర్వపడేవారు.

కానీ రంగనాథంగారు ఆ క్షణంలో పడిన మనోవేదన వర్ణించడం ఎవరికైనా ఆశ్చర్యమే!

కారణం....ఆయనమీద పడిన వయసు బరువైనదని. ఆయనిప్పుడు కొంచెం పని చేస్తేనే అలసిపోతారని....ఆయనకు ఇంక సంపూర్తి విశ్రాంతి ఎంతైనా అవసరమని ఆయనను సర్వీసులోంచి రిటైర్ చేసింది ఆ డిపార్టుమెంట్....

మొదటి సారిగా మరికొన్ని రోజుల్లో తాను రిటైరైపోతానని గుర్తొచ్చిన క్షణం నుండీ మొదలైన బాధ ఇప్పుడు కొండంతై ఆయన్ని ఎంతగానో కృంగదీసింది.

ఆగని కాలంలో, ఓ క్షణంలో ఆతని చేతికి అందిన కాగితం గాలికి రెప రెప లాడుతూ ఆయన్ని వెక్కిరించింది....

అప్పుడు రంగనాథంగారి కాళ్ళు, చేతులు...

గుండె కొండంత బరువుగా అయిపోయింది....

అయినా ఏదీ ఆగలేదు....

రంగనాథంగారు రిటైర్ అయిపోయారు....

శాలువా, కానుక, పూల దండ అన్నీ వున్న సంచితో రంగనాథంగారు ఇంట్లోకి అడుగు పెడుతుంటే ఆయనకు ఏదో అనిపించింది....

ఈ విశ్వమంతా విచారం ఆయన్ని చుట్టి ముట్టింది....

ఈ భూగోళమంత బాధ గుండెలో నిండిపోయింది....

వంట గదిలోంచి బయటకు వచ్చిన భార్య లక్ష్మి ఆయనవైపు అదోలా చూసింది....

తరం - అంతరం

ఎందుకంటే ఆమెకు తెలుసు రంగనాథంగారు ఈ రోజే రిటైరైపోతారని....అందుకే ఆమె ఇందాకటినుండీ అతని కోసమే ఎదురు చూస్తోంది....

కాసేపు ఆమె ఏమీ మాట్లాడలేకపోయింది ఎందుకో!

అది అతనంటే అలక్ష్యం, నిర్లక్ష్యం, చిన్న చూపు ఎంత మాత్రం కావని ఆయనకి తెలుసు....అది ఒక అవ్యక్తానుభూతి....అందులో ఎవరైనా అంతే! ఎవరికైనా అంతే, ఎందుకో నోటి వెంట మాట రాదు కాసేపు....

రంగనాథంగారు చేతిలో సంచిని లక్ష్మికి అందించాడు.

ఆమె అందుకొని అందులో ఉన్న వాటిని చూసింది....ఆ తర్వాత జీవితంతో పోరాడి పోరాడి అలిసిపోయిన భర్త వైపు చూసింది....

రంగనాథంగారు కూడా భార్య వైపు చూసారు...

ఆయన కెందుకో తమ పెళ్ళి నాటినుండీ తన జీవితంతో కలసిపోయి తనకు చేదోడు వాదోడుగా, తనకు ఎన్నో పరిస్థితుల్లో ధైర్యాన్ని, సలహాల్ని అందించిన భార్య అంటే....ఆ క్షణంలో విపరీతమైన ప్రేమ, అభిమానం, గౌరవం....అదో రకమైన కృతజ్ఞత.

లక్ష్మి మామూలుగానే కాఫీ అందించింది....

రంగనాథంగారి గుండెలో కోటి విషయాలున్నాయి ఆమెతో చెప్పడానికి. ...

ఆమె చెవులు ఆశతో ఎదురు చూస్తున్నాయి భర్త చెప్పేవి వినడానికి.

కానీ రంగనాథంగారు చెప్పలేకపోతున్నారు, ఆమె అడగలేకపోతుంది ..

ఆఖరుగా రంగనాథంగారు ఒక్క మాట అనగలిగేరు.....

"లక్ష్మీ! నేను రిటైరైపోయాను .. అంటే ఇప్పుడు నేను ఇదివరకటిలా డబ్బు సంపాదించలేను, ఏ పని చేయలేను... అప్పుడు నేను భర్త హోదాలో నీచేత అన్నీ చేయించుకొనేవాడిని ఇప్పుడు ఏమీ చేతకాని ఒక ముసలివాడిలా, నీమీద ఆధారపడే వ్యక్తిలా నీ చేత నాకు కావల్సిన పనిని బ్రతిమలాడి చేయించుకోవాలి... నా జీవితాంతం నువ్వు నాకు అండగా, చల్లని నీడగా, నిండైన తోడుగా ఉంటావా లక్ష్మీ?"

భర్త అలా మాట్లాడుతూంటే లక్ష్మి చలించిపోయింది.. ఆమె శరీరం కంపించిపోయింది ...

"ఏవండీ! ఏమిటా మాటలు? ఎందుకు మీరలా మాట్లాడుతున్నారు? మీకేం తక్కువండీ? మీకేం లోటండీ? ముత్యాల్లాంటి కొడుకులున్నారు .వాళ్ళు మనల్ని ఎంతో ప్రేమతో చూసుకుంటారండి.. - మీరేదో ఆలోచించుకొని అలా మాట్లాడు-

తున్నారు... మీ నీడలో తలదాచుకొని, పసుపు, కుంకుమలతో మీ ఒడిలో నే ఆఖరి శ్వాస పీల్చాలని ఉందండీ నాకు!"

ఆమె కళ్ళ వెంట అప్రయత్నంగా కన్నీరు కారింది.....

రంగనాధంగారు చలించిపోయారు భార్య మాటలకు... .

"లక్ష్మీ! ఏడవకు.... రిటైరైపోయానన్న అదో రకమైన బాధతో ఏదేదో మాట్లాడి నిన్ను బాధ పెట్టాను.... ఏడవకు...." అని ఆమెను ఓదార్చారు.....

కానీ... ఆమె అన్న ఆ మాటల్లో అతనెప్పుడో మరచిపోయిన ఒక విషయం గుర్తు కొచ్చింది.... ఒకసారిగా ఆయనెంతో భయపడి పోయారు....

అతను భయపడుతున్నది అతని బ్రతుకు గురించి కాదు...ఒకప్పుడు తను అన్నమాట ఇప్పుడే తనకూ ఎదురౌతుందేమోనని...ఒకప్పటి తన అహంభావం, అనాలోచన, పరిస్థితుల్ని అర్థం చేసుకోలేని తనం, ఇవన్నీ తనకు ఎదురౌతాయేమోనని, అప్పుడు తను విజృంభించిన తీరులో ఇప్పుడు తనపై విజృంభిస్తాయేమోనని!....

రంగనాధంగారు ఆ క్షణంలో ఒక్కసారిగా కృంగిపోయారు....వడి వడిగా అడుగు లేసుకుంటూ తన గదిలోకి వెళ్ళిపోయారు.....

యధాప్రకారంగా పేపరు చదువుకోవడానికి వెళ్ళి ఉంటారేమోనని అనుకుంది లక్ష్మి!

కొంత సేపయ్యాక వేడ్నీళ్ళు చల్లారిపోతున్నాయి. స్నానానికి రండి అని ఆమె ఆ గదిలోకి వచ్చినప్పుడు రంగనాధంగారు ఆమె వైపు అసహనంగా చూసారు....

"ఇప్పు డేమీ చేయలేను....వెళ్ళు, వంట పని చూసుకో!" అని అన్నారు....

ఆమెకు ఏమీ అర్థంగాక అక్కడినుండి వెళ్ళిపోయింది....

అప్పటినుండి రంగనాధంగారు అలా నిర్విరామంగా ఆలోచిస్తూనే ఉన్నారు....

తాళి కట్టడం ఒక్క క్షణమే అయినా ఆ క్షణం గురించి ఎన్నాళ్ళనుండో ఎదురు చూస్తాడు పెళ్ళి కెదిగిన యువకుడు....

పోవడం తప్పదని, అది ఒక క్షణంలో జరిగిపోతుందని తెలిసినా, పోయేవరకూ అలా ఆలోచిస్తూ భయపడుతూనే ఉంటాడు మంచంమీద పడి వున్న రోగి....

ఇప్పుడున్న పరిస్థితుల్లో....

ఆ మాటను వినడం తప్పదని....అది అనడానికి, వినడానికి కూడా ఒక్క క్షణం చాలని తెలిసినా, ఆ క్షణం తన జీవితంలో ఎదురవ్వక తప్పదని తెలిసినా...రంగనాధంగారు పదే పదే ఆ విషయం గురించి ఆలోచిస్తున్నారు....

మధ్య మధ్యలో ఆయన నవ్వుకుంటున్నారు....

జీవితం ఎంత చిత్రమైనది? మనిషి అన్న మాట, చేసిన పని, ఒకరికి కల్పించి చూపించిన సన్నివేశం గోడకు కొట్టిన బంతుల్లా తిరిగి తన మీదకే వస్తాయా?

ఇది అందరి విషయంలో నిజమౌతుందో లేదో గానీ, నా విషయంలో కొంతవరకు జరిగింది. జరగబోతుంది!

ఆలోచనల్లోని వాడి, వేడి వయసుతో ముడి పెట్టబడి ఉన్నాయా?

లేకపోతే అప్పుడు లేని ఆలోచనలు అప్పు డెందుకొస్తున్నాయి? అప్పుడు కలగని భయం అప్పుడెందుకు కలుగుతుంది?

వ్యక్తిగత జీవిత విషయాలకు సంబంధించిన ఆలోచనలు వయసు అనే ఒక బలమైన చట్రంలో బంధింపబడి ఉంటాయా?

ఏమో?!

ఉన్న పరిస్థితుల్ని బట్టి, నా ఆలోచనల్ని బట్టి నా కలా అన్పిస్తుందేమో?

ఏది ఏమైనా, నేను అనుకుంటున్నది, భయపడుతున్నదీ.... ఎదురవ్వక, జరగక, నన్ను వెక్కిరించక, నన్ను ఓడించక, హింసించక,.. నాకు, నాలాంటి వాళ్ళకు ఒక పశ్చాత్తాపాన్ని కలిగించక మానదు!

గడియారం పది గంటలు కొట్టింది.

రంగనాధంగారు ఇంకా అలా ఆలోచిస్తూనే ఉన్నారు....

కిటికీలోంచి చల్లని గాలి రివ్వున వీస్తుంది....

అయినా అతని మెదడు వేడిగానే ఉంది....

కణతలు బలంగా రుద్దుకున్నారు....

అంతలో ప్రక్కనే ఎవరో కదిలినట్టు ఉలిక్కిపడి తల ప్రక్కకు త్రిప్పి చూసారు...

లక్ష్మి....

ఆయనే ఏందుకో తల దించుకున్నారు.....

"ఏమిటండీ అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నారు?" అని అడిగిన ఆమె కంఠంలో ఆందోళన, ఆతృత మిళితమై ఉన్నాయి....

ఒక్క నిముషం ఆగి "నువొచ్చి ఎంత-సేపయ్యింది?"

"ఇప్పటికి చాలాసార్లు వచ్చాను భోజనానికి లేవమవడానికి....కానీ....మీరు. .." మధ్యలోనే రంగనాధంగారు తలెత్తి భార్య వైపు చూసారు అదోలా....

"ఏమిటలా ఉన్నారు .? నాకు చెప్పగూడదా?"

ఆయన సమాధానం ఏమీ ఇవ్వలేదు.. .

"చాలా తీవ్రంగా ఆలోచిస్తున్నట్టున్నారు.... అదేమిటో నాక్కూడా చెప్పండీ!"

" ..లేదు లక్ష్మీ! నేను ఆలోచించడం లేదు. భయపడుతున్నాను.. " భర్త మాటలకు ఆమె ఆశ్చర్యపోయింది. .

"ఎందుకు? రిటైరైపోయినందుకా?"

"పాలివ్వలేని ముసలి ఆవును కసాయికి అమ్మేస్తారు. .. పనిచేసే వయసై పోయిన వాడ్ని ఇంటికి పంపేస్తారు. అది సహజం నేను భయపడుతున్నది దాని గురించి కాదు...."

"మరి దేని గురించి? అసలు మీ రింతలా భయపడాల్సిన విషయం, అవసరం అస లేముంది?"

"అమ్మాయి పడుకుందా?"


"లేదు...ఆ చివరి గదిలో చదువుకుంటుంది...-చెప్పండి!"

"చెప్పడానికి ఏమీ లేదు లక్ష్మీ! గతంలోని ఒక రోజు నాభవిష్యత్తును భయపిస్తుంది...."

"కాస్త అర్థమయ్యేలా చెప్పండి!" భర్త మాటల్లోని అర్థం ఏమీ అర్థంగాక అయోమయంగా అడిగింది ఆమె.....

"చెప్పడానికి అది చాలా చిన్న విషయం. ..! ఆలోచిస్తే, ఆ విషయాన్ని తలచుకుంటే గుండె బాధతో నిండిపోతుంది ..

'జీవితంలో ఎన్నో జరుగుతుంటాయి.... గతాన్ని గుర్తుకు తెచ్చుకున్నా, భవిష్యత్తును ఊహించుకున్నా.... కొన్ని విషయాలకు ఆనందం కలుగుతుంది.... కొన్ని విషయాలకు భయమేస్తుంది.... మీ రిందాకటినుండి భయపడుతున్నాను అని అంటున్నది దేని గురించి చెప్పండి?నాకు తోచింది



చెప్తాను... చేయ గలిగింది చేస్తాను... చెప్పుకుంటే కొంచెం మీ గుండె బరువైనా తగ్గుతుందేమో కదా?"

రంగనాథంగారు కళ్ళ జోడు తీసి ప్రక్కనున్న బల్లమీద పెట్టి, (దీర్ఘంగా ఓ నిట్టూర్పు విడిచి....' పిల్ల లిద్దరూ ఇంకారాలేదేమి?" అని అడిగారు.....

"ఏముంది? పెద్దవాడికి సెకండ్ షిఫ్ట్ కదా! రెండో వాడు ప్రైవేటుగా బి ఇ. కడుతున్నాడుకదా...- ఆఫీసునుండి వచ్చిన వెంటనే ఎవరో ఫ్రెండ్ దగ్గరకు చదువుకోడానికి గబ గబా వెళ్ళిపోయాడు.... వస్తే మరో గంట, అర గంటకి ఇద్దరూ వచ్చేస్తారు... మీరు భోజనం చేయగూడదూ, తర్వాత మాట్లాడుకుందాం!

"చేస్తాన్లే లక్ష్మీ! నా గుండె తేలికైన తర్వాత ఆకలి ఎలాగూ వేస్తుంది, అప్పుడు తింటాన్లే! మన ఇద్దరి అబ్బాయిల్తో రెండు ముక్కలు చెప్పాక తింటే తింటాను, లేకపోతే లేదు గానీ నువ్వలా కూర్చో లక్ష్మీ, నీ కా విషయం చెప్తాను.....

లక్ష్మి అతనికి ఎదురుగా ఉన్న చిన్న స్టూలు మీద కూర్చుంది....

"అమ్మా! అమ్మా! తలుపు తియ్యమ్మా!"

"పెద్దవాడొచ్చాడు....వెళ్ళి తలుపు తియ్ లక్ష్మీ!"

రంగనాథంగారి గొంతు బొంగరు పోయింది....

లక్ష్మి బరువుగాలేచి వరండాలోకి వెళ్ళింది....

అంతవరకూ ఎలాగో ఆపుకున్న కన్నీరు లక్ష్మి అలా బయటకు వెళ్ళగానే ఒక్కసారిగా పైకుబికి పోయింది రంగనాథంగారి కళ్ళల్లోంచి....

గబ గబా తుడిచేసుకున్నారు....

కొడుకు తలుపు తట్టిన క్షణం నుండీ ఆలోచనలన్నీ కంగారు కంగారుగా, గజి బిజి అయిపోయి రంగనాథంగారిలో విపరీతమైన ఆందోళన ప్రారంభమయ్యింది.....

రంగనాథంగారి పెద్ద కొడుకు సూర్యం తండ్రి ఉన్న గదిలోకి వచ్చాడు.....ఆ వెనుక లక్ష్మి కూడా వచ్చింది.....

తరం - అంతరం

రంగనాథంగారు, లక్ష్మి ఒక్క క్షణం ఒకరి వైపు ఒకరు చూసుకున్నారు.

"నాన్నగారూ! మీ ఆఫీసులో జరిగిన ఫంక్షన్‌కు నేనూ వద్దామనుకున్నాను గానీ ముఖ్యమైన పని కావడంవల్ల రావటానికి వీలు కాలేదు ..ఆఖరుకు మా ఫోర్‌మెన్‌ను ఒక గంట పర్మిషన్ అడిగాను గానీ ఆయన ఇవ్వలేదు...ఏమీ అనుకోకండి, ఫంక్షను విశేషా లేమిటి నాన్నగారూ!?" అన్నాడు సూర్యం....

"ఏముంటాయిరా? అంతా మామూలే! నువ్వెళ్ళి భోజనం చెయ్యి....తర్వాత మాట్లాడుకుందాం!" అన్నారు నెమ్మదిగాతెచ్చి పెట్టుకున్న నవ్వుతో..

"నాన్నగారూ! మీరు భోంచేసారా?"

"చేసేస్తాన్రా!" నువ్వెళ్ళి చెయ్యి.. ."

"అమ్మా! నేను స్నానం చేసి వస్తాను...ఇంతలో వడ్డించు" అని డ్యూటీ డ్రెస్ విప్పుతూ వెళ్ళిపోయాడు సూర్యం....

లక్ష్మి ఒక్క క్షణం అక్కడే నిలబడి .

"మీరు భోజనం చేయలేదు.....చేయరా?"

"ఆకలిగా లేదు లక్ష్మీ, వాడికి వడ్డించు "

లక్ష్మి అక్కడినుండి నెమ్మదిగా కూతురు గదిలోకి వెళ్ళింది....

కూతురు సుజాత గుండెలమీద పుస్తకం పెట్టుకుని ప్రశాంతంగా నిద్రపోతుంది

లక్ష్మి కూతురువైపు చూస్తూ భారంగా ఓ నిట్టూర్పు విడిచి, సుజాత చేతిలోని పుస్తకాన్ని తీసి పక్కన పెట్టి, తొలగిన పైటను సర్ది లైటు ఆర్పేసి వంట గదిలోకి వెళ్ళింది....

అంతలో చిన్న కొడుకు రమేష్ వచ్చి తండ్రి గదిలోకి గబ గబా వెళ్ళాడు. "నాన్నగారూ!" అంటూ....

"ఏరా? పరీక్షలెప్పటినుంచి?

"ఎల్లుండినుండే నాన్నగారూ! అందుకే చదువుకోడానికి టైమ్ చాలదని మీ ఆఫీసులో జరిగిన ఫంక్షన్‌కు రాలేకపోయాను...ఏమీ అనుకోకండి? ఫంక్షను విశేషాలేమిటి నాన్నగారూ!?"

"ఏముంటాయిరా? అంతా మామూలే! అన్నయ్య వచ్చాడు, వాడితో పాటూ నువ్వు భోజనం చేసిరా...- మాట్లాడుకుందాం!"

అలాగే నాన్నగారూ!" అంటూ ఆ గదిలోంచి బయటకు వెళ్ళిపోయాడు రమేష్ ...

రంగనాథంగారి దృష్టి మళ్ళీ కిటికీలోంచి బయటకు పోయింది....

ఇద్దరూ వేసినవి ఒకే ప్రశ్నలు.. .వాటికి నేను చెప్పినవీ ఒకటే సమాధానాలు ...

కానీ....విషయం విన్నాక వాళ్ళ ముఖాల్లోని భావాలు ఎలా వుంటాయో? అప్పుడు వాళ్ళ మాటలు ఎలా ఉంటాయో?

నేననుకున్నట్టుగా ఉంటాయో? లక్ష్మి అన్నట్టు ఉంటాయో?

కాలం మారుతుంది... మనుష్యులూ మారుతున్నారు... ఈ తరంలోని నా కొడుకుల మాటలు నే నూహిస్తున్నట్టుగా ఉంటాయో? లక్ష్మి ఆశించినట్టుగా ఉంటాయో?

ఏమో!?

ఒక్కోసారి ఊహలకు, ఆశలకు...నిజాలకు పొంతన ఉండదు...

ఎలా అయినా, ఏమైనా భరించక తప్పదు... జరిగేవీ జరగక మానదు....

అలా రంగనాథం గారి ఆలోచనలు ఆగకుండా సాగిపోతూనేవున్నాయి...

గుండెలో బరువు పెరుగుతూనే ఉంది....

మనసు ఆలోచనల ఈదురు గాలికి రెప రెపలాడుతూనే ఉంది....

లక్ష్మి కొడుకు లిద్దరికీ భోజనాలు వడ్డించి తింటూ వాళ్ళు ఏవేవో మాట్లాడుకుంటూ ఉంటే వాటిని ఆలకిస్తూ...మనసులో ఇందాక భర్త అన్న మాటలు, చెప్పిన విషయం వల్ల ఆమెలో కూడా చెలరేగిన ఆలోచనలను అదుపులోకి తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తుంది....

ఇందాక ఆమె భర్త దగ్గర కొడుకు లిద్దరిమీదా ఎంతో నమ్మకంగా మాట్లాడింది...అప్పుడు ఆమె కొడుకులమీద నమ్మకంతో అలా మాట్లాడినా, భర్తను ఓదార్చడానికి మాట్లాడినా...ఆమె మనసు కూడా ఓ మూల పీకుతూనే ఉంది....

కాలం, వయసు, పరిస్థితులవల్ల మనుష్యులు ఎప్పుడూ ఒక్కలాగే ఉండలేరు.. .ఈ కాలంలో, ఈ యవ్వనంలో, ఇటువంటి పరిస్థితుల్లో తన కొడుకులు తను ఆశిస్తున్నట్టుగా మాట్లాడుతారో, భర్త భయపడుతున్నట్టుగా చేస్తారో....ఆలోచిస్తుంటే ఆమెకూ భయమేస్తుంది....

కనీసం ఏ ఒక్కరైనా తను ఆశించినట్టుగా సమాధానం ఇవ్వరా అని కూడా ఒక మూల ధైర్యం తెచ్చుకుంటుంది....

కనీసం ఏ ఒక్కరైనా తను ఆశించినట్టుగా సమా-



ధానం ఇవ్వరా అని కూడా ఒక మూల ధైర్యం తెచ్చుకుంటుంది....

సూర్యం, రమేష్ ఇద్దరూ భోజనాలు చేయడం పూర్తయ్యింది...రమేష్ ప్రక్క గదిలోకి వెళ్ళాడు....

సూర్యం చేయి తుడుచుకుంటూ తల్లితో అన్నాడు..."ఏమిటమ్మా అలా ఉన్నావ్ ఈవేళ? అని....

"ఏం లేదురా..నాన్నగారు ఆ గదిలో ఉన్నారు...-మళ్ళా ఉదయం మీకు హడావుడి అయిపోతుందేమో...కాసేపు అవీ ఇవీ మాట్లాడండి...."

ఆమెకు ఏదో చెప్పాలని, భర్త అప్పుడు పిల్లలతో అనబోయే మాటలను వాళ్ళతో సూచాయగా చెప్పి వాళ్ళ అభిప్రాయాన్ని తెలుసుకోవాలని, ఆ అభిప్రాయంలో ఏవైనా అనుకోనివి, అనుమాన పడుతున్నవి వినిపిస్తే వాటిని బ్రతిమలాడో, వాళ్ళ చేతులు పట్టుకొనో వాళ్ళనే మొదటి ఆ మాటలు భర్త చెవిన పడకుండా జాగ్రత్త పడాలని ఉంది గానీ ఆమె అంతకంటే ఎక్కువ మాట్లాడలేకపోయింది....

"అలాగేనమ్మా! ఇదిగో వెళ్తున్నాను....ఒరే రమేష్...." అని పిలుస్తూ గదిలోకి వెళ్ళాడు. సూర్యం....

లక్ష్మి ఎంగిలి కంచాలను తీసి పెరట్లో పడేసి వంట గది శుభ్రం చేసి...చేతులు తుడుచుకుంటూ భర్త గదిలోకి వెళ్తున్నప్పుడే సూర్యం, రమేష్ కూడా ఆ గదిలోకి వెళ్ళారు....

ఆమె నెమ్మదిగా కొడుకుల వెనుకే ఆ గదిలోకి వెళ్ళింది....

రంగనాధంగారు కిటికీలోంచి దీర్ఘంగా ఆలోచిస్తూ బయటకు చూస్తున్నారు....

లక్ష్మి పిల్లలిద్దరరివైపూ చూసింది ఒక్కసారి....

వాళ్ళ ముఖాలు ప్రశాంతంగా ఉన్నాయి....

"నాన్నగారూ! ఇప్పుడు చెప్పండి ఫంక్షను విషయాలు..." అని అన్నాడు సూర్యం...

రంగనాధంగారు ఉలిక్కిపడినట్లుగా తల ప్రక్కకు త్రిప్పి, 'ఇలా కూర్చోండిరా!" అని అక్కడున్న మడత మంచం చూపించారు....

సూర్యం, రమేష్ ఇద్దరూ కూర్చున్నారు...

రంగనాధంగారు భార్య వైపు చూసి కళ్ళతోనే అక్కడున్న స్టూలు మీద కూర్చోమని సైగ చేసారు ..

ఆమె కూడా కూర్చుంది....

రంగనాధంగారు చెప్పడం మొదలు పెట్టారు....

"ఫంక్షన్ బాగానే జరిగిందిరా.... అందరూ ఎంతో అభిమానంగా, బాధగా మాట్లాడారు.... ఎంతో గౌరవించారు... ఏమైనా సర్వీసు పూర్తయిపోయింది....

అని తల పైకెత్తి కొడుకు లిద్దరివైపూ పరిశీలనగా చూశారు....

"....అంటే నే నింక ఏ పనీ చేయడానికి పనికిరానని తేలిపోయింది ." అన్నారు

ఆ మాటకు సూర్యం, రమేష్ ముఖాల్లో వచ్చిన చిన్న మార్పును గమనించకపోలేదు రంగనాధంగారు..

ఆ మార్పుకు అర్థం ఏమిటో, ఆ మాట వల్ల వాళ్ళ అంతరాల్లో చెలరేగిన ఆలోచన ఏమిటో మాత్రం తెలియలేదు రంగనాధంగార్కి... .

రంగనాధంగారే మళ్ళీ మాట్లాడారు..

"ఒరే బాబూ! సూర్యం, రమేష్. మీకో విషయం చెప్పాలిరా...జాగ్రత్తగా వినండి. ." అన్నారు .

కొడుకు లిద్దరూ తండ్రి వైపు ఆసక్తితో చూస్తూ "చెప్పండి నాన్నగారూ!" అన్నారు...

రంగనాధంగారు కొడుకులు అలా అడిగిన వెంటనే ఎంతో చెప్పాలని అనుకున్నారు గానీ.... అతనికి ఏం చెప్పాలో, ఎలా చెప్పాలో, ఎలా మొదలు పెట్టాలో తెలియలేదు.. .

కారణం....

రంగనాధంగారు ఓ సాధారణ గుమాస్తా... అతని పని చేసే ఆఫీసులో ప్రొమోషన్లు ఆలస్యంగా రావడం రివాజు కావడంవల్ల ఆయన మరో సంవత్సరంలో రిటైర్ కాబోతారనగా ఆయనకు యూడిసీగా ప్రమోషన్ వచ్చింది....

ఇన్నాళ్ళు ఆ ఇంటిని పోషించడానికి, సంఘంలో

మనుష్యులుగా నిలబడడానికి కావల్సినవన్నీ సమకూర్చడానికి, పిల్లల చదువులు సక్రమంగా సాగడానికి అవసరమయ్యేవి అందించడానికి, బంధువులను భరించడానికి, సాంప్రదాయాలను పాటించడానికి. .ఇలాంటివి ఎన్నింటినో అతను తట్టుకోవడానికి అతని జీతమే కాదు, పెట్టుకోవచ్చున్న లోన్లుతో పాటూ ఎంతో అప్పు కూడా అయిపోయింది. ఇంకా రెక్కలు అలసిపోయి తెగిపోయే లోపుగా ఆయన తప్పని సరిగా నిర్వర్తించాల్సిన విధులు కొన్ని ఉన్నాయి....

ఆలోచించిన ప్రతిసారీ రంగనాథంగార్కి ఎంతో ఆశ్చర్యం వేసేది.... జీవితం ఈమాత్రంగా వెలగడానికి ధనం అనే ఇంధనాన్ని తనింత వెచ్చించాడా అని!

ఏ మనిషీ తను గడిపిన కాలంలో అయిపోయిన ప్రతి క్షణంలో... తనేమి చేసాడో, ఏవిధంగా మసిలాడో ఖచ్చితంగా చెప్పలేడు....

అలాగే ఏ మనిషీ జీవిత కాలంలో తను గడించిన ప్రతి పైసాను ఏవిధంగా ఖర్చు చేసాడో వివరంగా చెప్పలేడు....

జీవిత కాలం, సంపాదించిన డబ్బు అలాగే నిర్దిష్టమైన లెక్కలు లేకుండానే అయిపోతాయి....!

రంగనాథంగారు అందుకే ఎక్కువగా, వివరంగా ఎంతో చెప్పాలనుకున్నా ఏమీ చెప్పలేక పోతున్నారు. ..అసలు ఎలా మొదలు పెట్టాలో, ఏం మాట్లాడాలో తెలియడం లేదు అతనికి.....

కానీ అతి కష్టంమీద రెండు ముక్కలు మాట్లాడారు....

"ఒరే! నేను రిటైరైపోయాను...ఇన్నాళ్ళూ మిమ్మల్ని ఎలా పెంచానో, ఎలా పోషించానో, ఎలా చూసానో మీకు చాలావరకు తెలుసు.. . మీరడిగింది నా స్థోమత మేరకు అందించాను...మీరు వీలైనంత ఆనందంగా ఉండడానికే నేను ప్రయత్నించాను మిమ్మల్ని చదివించేను. . మీ తెలివి తేటలతో మీరే ఉద్యోగాలు సంపాదించుకొని నాకు కొంత కష్టాన్ని తగ్గించేరు.. .అయితే ...."

"ఏమిటి నాన్నగారూ? మీరీ రోజు ఇలా మాట్లాడుతున్నా రేమిటి? మీరు మమ్మల్ని చూడలేదని, పైకి తీసుకు రాలేదని ఎవరన్నారు?" అన్నాడు సూర్యం. .

రంగనాథంగారు పెద్ద కొడుకు వైపు ఒక్క క్షణం చూసి ఆ తర్వాత భార్య వైపు చూసారు ..

ఆమె కూడా ఇందాకటి నుండి భర్త వైపే చూస్తుంది....

"బాబూ సూర్యం! నేను ఇవన్నీ చెప్పేది ఎవరో కాదన్నారని, అంటారని కాదురా! మీకు తెలుసా? నేను రిటైరై పోయే ముందు ఆఫీసులో నా వద్ద ఉన్న అన్నింటిని లెక్క ప్రకారంగా, జాగ్రత్తగా. ఏలోటు లేకుండా, ఏ బాకీ లేకుండా అప్పజెప్పేసాను ...- అప్పుడే వాళ్ళు నన్ను రిటైర్ చేసారు. .ఇప్పుడు, ఇంట్లో కూడా నా తర్వాత వాళ్ళైన మీకు అన్నీ అప్పజెప్పాల్సిన అవసరం ఉందిరా .కారణం

తరం - అంతరం

ఇప్పుడు నేను డబ్బు సంపాదించలేను ..కాబట్టి డబ్బుతో ముడి పెట్టుబడి ఉన్న ఏ బాధ్యతనూ నేను నిర్వర్తించగూడదు. నేను కష్టపడ్డానో, సుఖ పడ్డానో ఆ విషయాన్ని వదిలేయండి. , ఇప్పుడు నేను మోస్తున్న బాధ్యతల్ని నిజంగా నేను మోయలేను... మోయగలిగినా, మోయలేకపోయినా...మోస్తే నేను మోయాలి, లేదా మీరు మోయాలి.... అవునా?" ఆగి ఒక్కసారి చిన్న కొడుకు వైపు చూసారు....

"నాన్నగారూ! మీరు ఈ రోజు చాలా క్రొత్తగా మాట్లాడుతున్నారు....అసలు విషయం ఏమిటి నాన్నగారూ?" అన్నాడు రమేష్..

"అవును నాన్నగారూ? మీరు మాతో ఏదో చెప్పాలనుకుంటున్నారు కానీ

"సరిగ్గా, సూటిగా చెప్పలేక పోతున్నాను...- కారణం, అది నా అసమర్ధత ." రంగనాథంగారి దృష్టి ఏటో పోయింది

"అలా అనకండి నాన్నగారూ! మీరు అనుకుంటున్నది, చెప్పాలనుకుంటున్నది ఏమిటో చెప్పండి. "

"చెప్తానురా! అందుకే ఇంతవరకూ మీ కోసం ఎదురు చూస్తూ కూర్చున్నాను. అయితే నేను చెప్పబోతున్నది బాధ్యత గురించి .అది చాలా బరువైనదని నాకు తెలుసు . దాన్ని మీరు మోయగలరో లేరో అని ఆలోచిస్తున్నాను.. "

సూర్యం, రమేష్ ఒక్క నిమిషం ఏవీ మాట్లాడలేదు...

తర్వాత సూర్యం అన్నాడు....

"అర్ధమయ్యింది నాన్నగారూ! మీరు ఆలోచిస్తున్న దేమిటో అర్ధమయ్యింది ..ఇన్నాళ్ళూ మీరు మోసిన బాధ్యతను మేము మోస్తాం ...- అప్పుడు మీ రొక్కరు...ఇప్పుడు మే మిద్దరం.. ఏరా రమేష్?"

"అవును నాన్నగారూ!"

కొడుకులు మాటలు విన్న రంగనాథంగారి గుండె ఆనందంతో ఎగిరిపోయినా...మళ్ళీ ఎందుకో కొద్దిగా మూలిగింది.....

వీళ్ళకు ఇంకా విషయం చెప్పలేదు...బాధ్యత అంటే అది ఒక చిన్న పదం అనుకుంటున్నారు గానీ అదేమిటో చెప్తే వాళ్ళు ఇలా, ఇంతలా మాట్లాడగలరా? చెప్పేస్తాను...అప్పుడేమంటారో చూస్తాను....

మళ్ళీ రంగనాథంగారు చెప్పడం మొదలు పెట్టారు....

"ఒరే! మీరన్న మాటలు నాకు నిజంగా ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నాయి....కానీ, ఒక్కసారి నేను చెప్పేది వినండి...అప్పుడు ఆలోచించి మనస్ఫూర్తిగా మాట్లాడండి..... అప్పుడు.... అప్పుడు నిజంగా సంతోషిస్తాను....ఈ తండ్రికి మీరు ఇద్దరైనా, మీ పిల్లలకు మీరు ఒకొక్కరేరా! జీవితంలోకి దూకుతున్నారు మీరు.... మీకు బాధ్యత లెన్నో ఉంటాయి.. వ్యక్తిగతంగా మీకు ఎదురవ్వబోయే బాధ్యతల్ని నిర్వర్తించే ముందు.. ఈ తండ్రి తను తన శక్తి మేరకు నిర్వర్తించగా మిగిలిపోయిన బాధ్యత్ని మీ మీదకు నెడుతున్నాడు.... మరి వాటిని కూడా మీరు మోయగలరా?"

"అదేంటి నాన్నగారూ అలా అంటారు? ఇనాళ్ళు మీకు బరువైన బాధ్యతలమైన మేము ఇప్పుడు మా కాళ్ళమీద మేము నిలబడినప్పుడు మిమ్మల్ని, మీ బాధ్యతల్ని స్వీకరించలేమా?"

"అవును నాన్నగారూ! మీ బాధ్యతలు మావి కావా? అయినా మీరు ఎక్కువగా ఆలోచిస్తున్నారు గానీ మన కుటుంబంలో ఉన్న కష్టాలు, మనకున్న బాధ్యతలూ చాలా తక్కువ నాన్నగారూ! చెల్లి పెళ్ళి చేసేస్తే ఇంక మనకేం బాధ్యత లున్నాయండి?"

రంగనాథంగారు చిన్నగా నవ్వారు .. ఆ నవ్వులో బాధ మిళితమై ఉంది... 'అసలైన విషయానికి దగ్గరగావచ్చారు వీళ్ళు' అనుకున్నారు....

అందుకే ఆయన కొద్దిగా తడబడ్డారు ..అయినా ఆయన చెప్పడం ఆపలేదు .

"పెళ్ళి.. .అందులోనూ ఆడపిల్ల పెళ్ళి... ఆడపిల్ల పెళ్ళి చేయడం అంటే మీరసలు ఏమనుకుంటున్నారా? ఆరు నెలలుగా డబ్బు గడిస్తున్న మీకు మన కటుంబంలో ఉన్న కష్టాలూ, బాధ్యతలూ ఏం తెలుస్తాయిరా? తెలిసేలా నేను సంసారం చేస్తే మీ మనసులు, మీ చదువులు.. తద్వారా మీ జీవితాలు పాడవుతాయని మీకు నేనేమీ తెలిసేలా చేయలేదు. . సుజాత పెళ్ళికి నేను రిటైరవ్వగా వచ్చే డబ్బు సరిపోతుందని మీరు ఊహిస్తున్నట్టున్నారు... ఇక్కడే మీకు తెలియని విషయం ఒకటుందిరా... ఆ డబ్బుకి మరో పది వేలు కలిపితేనే గానీ . ఎలా చేసారూ, ఎందుకు చేసారూ అని మీరడిగే ప్రశ్నలకు సరిగ్గా సమాధానం చెప్పలేని... నేను చేసిన అప్పు తీరలేదురా! మీకు బాధ్యతల్ని, అప్పునీ తప్ప ఇంకేమీ ఇవ్వలేక పోయినందుకు నన్ను క్షమించగలరా?"

ఎంతసేపటినుండో గుండెలో బరువుగా ఉండిపోయిన మాట ఒక్కసారిగా పైకి అనేసరికి రంగనాథంగారి గుండె తేలికైపోయి గట్టిగా నిట్టూర్పు విడిచారు .

కానీ.. తేలికైపోయిన గుండె గబ గబావణికిపోతుంది. విషయం విన్న కొడుకుల ముఖాలు, పలుకులు ఇప్పుడెలా ఉంటాయో అని....

లక్ష్మి ముఖంలో కూడా ఆలజడి ప్రారంభమైంది.....

కొడుకు లిద్దరూ ఒక్క క్షణం ఏమి మాట్లాడలేదు....

"ఏరా మాట్లాడడం లేదు? ఆలోచిస్తున్నారా?"

"......"

"భయపడుతున్నారా?"

"........"

"ఆశ్చర్యపోతున్నారా?"

వాళ్ళ మౌనం రంగనాథంగారిలో కొద్దిగా ఉద్వేగాన్ని కలిగించింది ఎందుకో....

"అవును నాన్నగారూ! మేము నిజంగా ఆశ్చర్యపోతున్నాం....కొడుకుల భవిష్యత్తుకు, బలానికే కాదు....వాళ్ళ మానసిక పరివర్తనకు కూడా దోహదమయ్యే విషయాలను దృష్టిలో ఉంచుకుని పెంచే తండ్రు లెంతమంది ఈ సమాజంలో ఉంటారని ఆలోచించి ఆశ్చర్యపోతున్నామండి....నాన్నగారూ! మీరు విపరీతరగా ఆలోచిస్తున్నారని, ఆ ఆలోచనలు మీలో ఆందోళనను కలిగించి మీకు మనస్థాపాన్ని కలిగిస్తున్నాయని, మీరున్న పరిస్థితికి మేమేం జవాబు చెప్తామోనని, ఏమంటామోనని మీరు భయపడుతున్నారని మాకు అర్థమైంది....నాన్నగారూ! ఆలోచన మీ వయసుకు పెద్ద అనారోగ్యం....అందుకే మీ రింకేమీ ఆలోచించకండి.... నిశ్చింతగా ఉండండి...." అన్నాడు సూర్యం....

తన పరిస్థితిని పెద్ద విషమ పరిస్థితిగా తనను తానే చిత్రించుకొని కొడుకుల మనసులమీద అనుమానాన్ని పెంచుకొని ఆలోచనల తాకిడిని తట్టుకోలేక పోతున్న సమయంలో పెద్ద కొడుకు మాటలు విన్న రంగనాథంగారు ఈసారి నిజంగా ఆనందపడ్డారు....

లక్ష్మి ముఖంలో కూడా సంతోషం చోటు చేసుకుంది....

"అదేరా సూర్యం.... సాయంత్రం నుండీ ఇప్పటి వరకూ మీ నాన్నగారు ఇక్కడే కూర్చుని ఆలోచిస్తుంది అదేరా... తనేదో చేయలేదని. మీరు దాన్ని చేస్తానంటారో, చేయనంటారోనని ఒకటే ఆలోచించడం....ఆఖరుకు నేనన్నాను కూడా..... మీరు అలాంటి......'

"ఇంక ఊరుకోవే! నువ్వే గెలిచావని ఒప్పుకుంటున్నానుగా...." లక్ష్మి మాటను మధ్యలోనే ఆపేసి అన్నారు నవ్వుతూ రంగనాథంగారు....

"నాన్నగారూ! మీ రెప్పుడూ అలాగే నవ్వుతూ ఉండాలి.... మమ్మల్ని కూడా నవ్విస్తూ, మాకు ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో సలహాలనిస్తూ.. .. ఇన్నాళ్ళు అలసి పోయిన మీ మనసును, తనువును ఈ చిన్న మొక్కల నీడల్లో విశ్రాంతి తీసుకోనివ్వండి.. ఆగనికాలంలో మేమూ ముసలి తండ్రులం కాకపోము అనే ఆలోచన గల మీ కొడుకుల మధ్య హాయిగా, సంతోషంగా ఉండండి ..మీ ఋణాన్ని కొద్దిగానైనా తీర్చుకోనివ్వండి.. మా కంతే చాలు

చిన్న కొడుకు మాటలకు రంగనాథంగారి హృదయంలో అణు వణువూ పులకించి పోయింది - మనసు దూది పింజలా తేలికై పోసాగింది .

* * *

ఆ గదిలో బెడ్ లైట్ వెలుగుతోంది....

రంగనాథంగారు లక్ష్మి చెరొక మంచం మీద పడుకొని ఉన్నారు ..

"ఇప్పుడేమంటారు?"

"నువ్వే గెలిచావని అంటాను నువ్వు నీ పిల్లలకి పెట్టిన పాలలో నీ మనసును కలిపావని అంటాను...."

"మీరు ఎక్కువగా వాగుతున్నారు..

"లేదు లక్ష్మీ! ఈ రోజు నా జీవితంలో మరచిపోలేని రోజుల్లో ఒకటి. ...ఉదయంనుండి రిటైరై పోతున్నాన్న దిగులు....తర్వాత చేతికి రాబోయే డబ్బు పిల్లలకు మిగల్చలేక పోతున్నాను అన్న బాధ..... కంటి కెదురుగా కనిపిస్తున్న బాధ్యతల్ని చూసి భయం....ఈ కాలం కుర్రకారుమీద ఏర్పరచుకున్న భావం చేసిన చిత్ర వధ.....తర్వాత... భరించలేనంత ఆనందం. విపరీతమైన సంతోషం, సంతృప్తి. . ఇంక నేను నిశ్చింతగా ఉంటాను...."

గడియారం పన్నెండు గంటలు కొట్టింది....

"ఇంక పడుకో లక్ష్మీ! చాలా టైమైంది.....మళ్ళా ఉదయం నుండీ నీకు పనే కదా....నీ ఉద్యోగానికి మాత్రం రిటైర్‌మెంట్ లేదు...."

"కోడళ్ళొచ్చాక నేనూ రిటైరైపోతానండి"....


రంగనాథంగారు ఆ మాటకు నవ్వుతూ....దుప్పటి ముసిగేసారు....

ఈసారి ఆయనను మిగిలిపోయన ఒకే ఒక్క ఆలోచన నిలదీసి ప్రశ్నించింది.....

ఈతరంమీద నీకు నమ్మకం లేదు..... విపరీతమైన అనుమానం.....అందుకేకదూ, నువ్విందాకటి వరకూ భరించలేని గుండె కోతకు గురయ్యావు?

రంగనాథంగారు ఒప్పుకోడానికి సిగ్గు పడలేదు....

అవును....అందుకే నేను నిజంగా, మనస్ఫూర్తిగా ఓడిపోయానని ఒప్పుకుంటున్నాను .. ఒక తరంలోని



అందరి అంతరాలూ ఎప్పుడూ ఒకలాగే ఉండవు.. .నిజం చెప్పాలంటే తరం తర్వాత తరానికి తెలివి తేటలు, ఆలోచనలు, సంస్కారం ఇవన్నీ పెరుగుతున్నాయని అన్పిస్తుంది . నాకు.....మంచి చెట్ల కలయిక అయిన ఒక తరం తర్వాత పుట్టిన మరో తరంలో మంచి పాలు పెరుగుతుందనే భావం నా కిప్పుడు కలుగుతుంది.....ఆ భావం నా కెంతో సంతోషాన్ని, సంతృప్తినీ కలిగిస్తుంది.....

మిగిలివున్న ఆ ఒక్క ఆలోచన కూడా పుటుక్కున తెగిపోయి రంగనాథంగారి గుండెను మరింత తేలిక చేసింది...

తన శరీరం దృఢంగా, రక్తం వేడిగా ఉన్న కాలంలో తన తండ్రి చరమ దశలోకి అడుగు పెట్టబోతున్న తరుణంలో....తనను దగ్గరకు పిలిచి, కళ్ళలో కళ్ళు పెట్టి బేలగా చూసి...

"బాబూ! నేను నీ కింతకంటే ఏమీ ఇవ్వలేకపోయానురా... ఈ ఇంటిని ఇంత కాలం పోషించి, నిన్ను ఈమాత్రం చదివించేసరికి నా ఓపిక అయిపోయిందిరా...పెళ్ళి కెదిగిన చెల్లెల్ని, అయిదు వేలు అప్పుని నీ కప్పచెప్పి, నీ నీడలో నిల్చొనైనా కాలాన్ని గడుపుదామని అనుకుంటున్నందుకు నేను నిజంగా బాధ పడుతున్నాను....ఒక విధంగా సిగ్గు కూడా పడుతున్నాను.. నేను నీకు వదిలేస్తున్న బాధ్యతల్ని మోయగలవా బాబూ?... నన్ను క్షమించ గలవా బాబూ?"

....అని దీనంగా, దీనాతి దీనంగా చేతులు పట్టుకొని అప్పుడు, అలా తండ్రి తనను అడిగినప్పుడు.....

...తన రక్తం పొంగి పోయింది . కళ్ళల్లో [illegible] జీరలు తేలిపోయి.... తండ్రి అంటే ఎందు[illegible] గుండె నిండా కసి పెరిగి పోయింది. .

. తండ్రి అడిగిన ఆ మాటకు తనప్పుడు అన్నట్టుగా, ఈ రోజు తన ముసలి వయసులో, చేతగానితనంలో తన తనయులు కూడా అలాగే . అప్పటి తనలాగే విరుచుకు పడితే..... అప్పుడు కుప్పలా కూలి పోయిన తండ్రి లాగే తను కూడా ఇప్పుడు గుండె పగిలిపోయి నేల కొరిగి పోవాల్సి వస్తుందేమో అనుకుని విపరీతంగా భయపడిపోయిన రంగనాథంగారు..

ఇందాక తను భయంగా, అనుమానంగా, విపరీతంగా ఆలోచించి, ఆగి ఆగి అడిగిన వాటికి, అన్న వాటికి కొడుకులు ఇచ్చిన సమాధానాలకు, అన్న మాటలకు . ముందు ఎంతో ఆశ్చర్య పడిపోయి తర్వాత ఆనంద పడిపోయి, ఇప్పుడు ధైర్యంగా గుండెలమీద చేతులు వేసుకొని పడుకో గలిగాడు

కొడుకుల మాటలు ఇచ్చిన సంతృప్తిలో ఆ దంపతు లిద్దరూ తాము భోజనం చేయ లేదనే విషయాన్నే మర్చి పోయి నిశ్చింతగా నిద్రలోకి జారిపోయారు □

బలవర్ధకమైన ఆహారం ప్రమాదకరం!

నేడు మానవ జీవితం ప్రమాదానికి చేరువలో ఉందని అనుకోవడం జరుగుతున్నది. తింటున్న ఆహారంవల్ల ఉంటున్న పరిసరాలవల్ల వేసు-కొంటున్న మందులవల్ల చివరికి త్రాగేనీటివల్ల కూడ మనిషి జీవితానికి అభద్రత ఏర్పడిందని శాస్త్రజ్ఞులు చెప్పేమాట వాస్తవానికి విరుద్ధమైంది కాదు. జియొఫ్రీ కానన్ అనే వ్యాసకర్త లండన్‌కు చెందిన "ది టైమ్స్" పత్రికలో "ఫైన్‌ఫుట్ ఈజ్ వి కిల్లర్" అని రాసారు. బలవర్ధకమైన ఆహారమని తీసు-కొంటున్న పోషకాలవల్ల హృద్రోగాలు, క్యాన్సర్‌లు అధికమయ్యాయని పశ్చిమ దేశాలలో జరిపిన సర్వేలు తెలుపుతున్నాయని కానన్ వివరిస్తున్నారు:

అమెరికా సంయుక్త రాష్ట్రాలు, ఆస్ట్రేలియా, కెనడా, స్కాండివేనియా, బ్రిటన్ దేశాలలోని ప్రజలు తమ ఆహారం విషయంలో అనూహ్యమైన శ్రద్ధను కనబరుస్తున్నారు. అవసరాలను బట్టి ఆహారపు టలవాట్లను కూడ మార్చుకొంటున్నారు. పొగ-త్రాగడం, ధూమపానం వంటి దురభ్యాసాల మూలంగా వచ్చె వ్యాధుల తీవ్రత కన్నా బాగా బలాన్ని కలిగిస్తాయని స్వీకరించే చక్కెరలు, క్రొవ్వులు, పాలు వెన్న, జున్ను, మాంసం మొదలైన వాటివల్ల కలిగే వ్యాధుల తీవ్రతే అధికంగా ఉంది దుర్భరంగా ఉంటుందని శాస్త్రవేత్తలు ప్రకటించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఆహారపు టలవాట్లను మార్పు చేసుకోవడం వల్ల క్యాన్సర్ మొదలైన వ్యాధులను గణనీయంగా తగ్గించు-కోవచ్చుని బ్రిటన్ శాస్త్రజ్ఞులు వెల్లడిస్తున్నారు. ఈ అంశాలకు సంబంధించి టెలికాస్ట్ చేయడం కూడ జరుగుతోంది. ఆరోగ్య కారణాల మీద ఆహారాన్ని మార్పు చేసుకోవడంవల్ల గత పదిహేను సంవత్స-రాలలో అమెరికా సంయుక్త రాష్ట్రాలు, ఆస్ట్రేలియాలలో మరణశాతం ఇరవై అయిదుకు పైగా తగ్గిందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

నివారించడానికి వీలయ్యే వ్యాధులను కూడ నివారించలేక పోవడంలో బ్రిటన్ వైద్యులు విఫలులయ్యారని చెప్పవలసి ఉంటుందని బ్రిటిష్ మెడికల్ జర్నల్‌లో (1982) ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపుణుడైన ప్రొఫెసర్ జియొఫ్రీరోస్ అన్నారు, రోగ నివారణ పథకాల మీద ఎక్కువ దృషిని కేంద్రీక-రించవలసి ఉందని ఆయన అభిప్రాయపడుతూ ం రోగాలకు మూలమైన ఆహారపు టలవాట్లను ఐచ్ఛికంగా మార్చుకోవడం ఎంతో అవసరమని తెలియజేసారు. డాక్టర్ డెన్నిస్ బర్కిట్ ఈ అంశాన్ని గురించి మాట్లాడుతూ పీచుగా ఉండే పదార్థాలను తినడంవల్ల క్యాన్సర్ రాగల అవకాశాలు తక్కువని చెప్పారు. దీనికి కారణం సెలేనియమ్ అని ఊహిస్తున్నారు.

బ్రిటిష్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడైన సర్ డౌగ్లాస్ బ్లాక్ హృద్రోగం రావడానికి పాలు ప్రధాన కారణమని ఆశ్చర్యాన్ని కలిగించే ప్రకటన చేశారు. మనిషి ప్రాణాన్ని తీసే మహమ్మారి పాలేనని ఆయన అంటూ బడిపిల్లలకు పాలు ఇవ్వడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తూ పాడి పరిశ్రమ మీద ఆంక్షలు విధించవలసిన అవసరముందని నిర్వంద్వంగా పేర్కొనడం విడ్డూరంగానే ఉంటుంది. అయినా అది నగ్నసత్యం!పాలు, జున్ను, వెన్న, మాసం మొదలైన వాటిలో చక్కెరలు, క్రొవ్వు పదార్థాలు అధికంగా ఉంటాయి గుండెకు సంబంధించిన రుగ్మతలు ఎక్కువగా క్రొవ్వు పదార్థాలవల్లే వస్తుందన్న




విషయం అందరికి తెలిసినదే. ఊపిరి తిత్తులకు వచ్చే క్యాన్సర్ పొగ త్రాగడం వల్ల వస్తుందని అనుకొనేవారు. ఈ వాస్తవాన్ని మించిన మరొక వాస్తవాన్ని సర్ రిచర్డ్ డాల్ వెల్లడి చేస్తున్నారు. పశ్చిమ దేశాల వారు స్వీకరించే ఆహారం పొగ త్రాగడం కన్నా కూడ ప్రమాదకరమైందని ఆయన అంటున్నారు!

ఆహారపు టలవాట్లకు ఆరోగ్యానికి ఉన్న సంబంధాలను కూలంకషంగా చర్చించి బ్రిటన్‌కు చెందిన నేషనల్ అడ్వయిజరీ కమిటీ ఆన్ న్యూట్రిషన్ ఎడ్యుకేషన్" వారు ఒక నివేదికను తయారు చేసారు. ఈనివేదికలో ఏప్రిల్ 1981 నుంచి సెప్టెంబరు 1983 వరకు సేకరించిన వివరాలు పశ్చిమ దేశాల ఆహార విషయంపై సమగ్రమైన సమాచారాన్ని అందజేస్తాయి. ఈ నివేదికకు ఆరోగ్య విభాగం వారి అనుమతి కూడ లభించింది ఈ నివేదిక ప్రాము-ఖ్యాన్ని విశదపరుస్తూ దూరదర్శిని, ఆకాశవాణి, వార్తా పత్రికల ద్వారా బ్రిటిష్ ప్రభుత్వము ఎంతో-ప్రచారం కూడ చేసింది. ధాన్యాలు, రొట్టెలు, తాజా కూరగాయలు, పళ్ళు మొదలైనవి వాడడం శ్రేయస్కరంగా ఉంటుందని జంతు మాంసం కాని, ప్రాసెస్ చేసిన చక్కెరలు కాని, పాటి పరిశ్రమ ఉత్పాదితాలు కాని, అధికంగా ఉప్పుకాని వాడడం ఆరోగ్యకరంకాదని నివేదిక బహిరంగంగా ప్రకటన నిచ్చింది. అయితే వాణిజ్యపరమైన సంస్థలనుంచి ఈ నివేదిక తీవ్రమైన నిరసనను ఎదుర్కోవలసి వచ్చింది. బ్రిటన్ వ్యాపార పరంగా తారాస్థాయి నందుకోవడానికి చక్కెర పరిశ్రమే కారణమని చెప్పాలి. మాంస పరిశ్రమ, పాడి పరిశ్రమలు కూడ బ్రిటన్ ప్రగతికి ఆధారాలని అనుకోవచ్చు. చక్కెర, పాలు, వెన్న, జున్ను, నెయ్యి వంటివి బ్రిటన్, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, ఆస్ట్రేలియాలలో బాగా చవుకగానే లభ్యమవుతున్నాయన్న సంగతి ఎవరూ కాదనడానికి వీలులేదు. కాబట్టి సహజంగానే ఆ పరిశ్రమలవారు నేషనల్ అడ్వయిజరి కమిటీ నివేదికను నిరసించడం జరుగుతోంది. ప్రస్తుతం ప్రతి బిటిష్ పురజనుడు సాలీనా నూరు పవుండ్ల ప్రాసెస్‌డ్ చక్కెరను వాడుతున్నట్లు అంచనా. మామూలుగా వాడవలసిన మోతాదుకన్నా ఉప్పు కూడ మూడు, నాలుగురెట్లు అధికంగానే వారు వాడుతున్నట్లు భోగట్టా. భవిష్యత్తులో ఇదే విధంగా కొనసాగితే హృదయానికి సంబంధించిన జబ్బులు అధికంగా వచ్చే అవకాశముంది. ఎక్కువ కెలోరీల శక్తిని అందిస్తుందని చక్కెరలను, క్రొవ్వులను అధికంగా వాడకూడదని శాస్త్రజ్ఞులు పదే పదే హెచ్చరించడాన్ని గుర్తుపెట్టుకోవాలి. నివేదిక సూచించినట్లు చక్కెరలు, క్రొవ్వులు వాడకాన్ని పూర్తిగా నిషేధించకపోయినా బాగా తగ్గించే ప్రయత్నమైనా చేయాలి. లేకపోతే ప్రమాద-కరమైన పరిస్థితులు తలెత్తక మానవు. వ్యాయామం చాల అవసరమని కూడ చెబుతున్నారు!

భారత్‌కు సంబంధించినంతవరకు బలవర్ధకమైన ఆహారం – పశ్చిమ దేశాలలోని వారితో పోల్చుకొంటే – ప్రతి ఒకరికీ లభ్యం కావడం లేదనే చెప్పాలి. కాబట్టి బలవర్ధకమైన ఆహారం అధికంగా పుచ్చు-కోవడం, రుగ్మతల పాలు బడడం వంటివి భారత్‌లో చాల అరుదుగా జరిగే సంఘటనలని చెప్పవచ్చు. పుష్టికరమైన ఆహారం లోపించడంవల్ల కులుగు-తున్న వ్యాధులు భారత్‌లో కొకొల్లలు. కాబట్టి ఒకచోట ఆహారపు శక్తి విరివిగా పెరగడంవల్ల అనారోగ్యం ప్రబలుతుంటే మరోచోట తిండిలేక పోవడం వల్ల ఆరోగ్యం పాడవుతోందని తెలుస్తుంది. "సైన్స్" మానవాభ్యుదయాన్ని కోరు-కొనేది అయితే ఇలాంటి సంఘటనలు రాకుండా ఉండాలి. అయితే అలా మసలు కోవలసింది సైంటిస్టులు అనిపించుకొనే అన్ని దేశాలవారు అభ్యుదయాన్ని కోరుకొనేటప్పుడు ప్రపంచ దేశాల మధ్య పరస్పర సహకారము, సమైక్యభావము తప్పనిచ్చి మరే విధమైన వివక్షా ఉండకూడదు.

మరి అది సాధ్యమయ్యే పనేనా?

– డాక్టర్ గుమ్మనూరు రమేష్‌బాబు



సూపర్ రిన్
చిమ్ముతూన్న మరింత తెల్లదనం
దీనికి సరిపడే డిటర్జంట్ బిళ్ళ మరొకటి లేదు.

సూపర్ రిన్ తెల్లదనం
మిరుమిట్లు గొల్పుతుంది :
దగ్గరగా వచ్చి చూడండిక.
ఆకర్షణీయమైన, కొత్త ర్యాపర్,
మరి దాంతోబాటే తాజాదనం
చిందే సరికొత్త సువాసన!



హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

LINTAS RIN 69 2315 TL

సీరియల్

దాగుడుమూతలు

కప్పగంతుల మల్లికార్జునరావు

(గత సంచిక తరువాయి)

ఇంటిముందు టేక్సీ ఆగగానే కొడుకేమోనన్న ఆశతో పరబ్రహ్మ మూర్తి ఆత్రంగా బయటికొచ్చాడు.

రమేశ్ పెళ్లి యిపుడాయనకొక సమస్య అయింది. లంచం తీసుకొంటున్నాడన్న నేరంమీద ఆ మధ్య రమేశ్‌ని వుద్యోగంలోనుంచి తీసేసేరు.

ఆర్జనపోయింది. కానీ ఖర్చుపెరిగింది.

అతను తాగుతాడు. పేకాటముందు కూర్చుంటే రోజులకి రోజు ఆకలదప్పుల్ని మర్చిపోతాడు. ముండల ముఠాకోర్లైనట్లు స్నేహితులే చెప్పారు. అదేమంటే నాన్నా మొదటి నుంచీ నీ మాటే విన్నాను నేను. నువ్వు సంపాదించటానికి నాకు మార్గాలు చెప్పావు. మగాడికి కొన్ని అలవాట్లు వుంటేకాని గౌరవం వుండదని నువ్వేకదా చెప్పేవు ? పేకాట తాగుడు వ్యసనాలు నాకున్నాయని నీకివేళే తెల్సిందా ? ఎప్పటినుంచో తెల్సు. పెళ్లికనిపోయి విడిదిని మేం క్లబ్బుగా మారిస్తే నువ్వు మాకు ప్రోత్సాహాన్నిచ్చావేకాని మందలించావా ? యివాళ మందలిస్తే ఏంలాభం నాన్నా ? యిక ఆడవాళ్ల వెనుక తిరుగుతున్నానంటావు పీటలమీది కొచ్చిన పెళ్లిని రెండుసార్లు కట్నం సంపాదించవచ్చని చెడగొట్టేవు. నాకీ సులోచన అంటే యిష్టమున్నా తండ్రివి చెప్పేవు కనుక శ్రీరామ చంద్రుడిలా పితృవాక్య పరిపాలన చేసేను. పెళ్లి చెయ్యి పరాయి ఆడవాళ్లను డబ్బుపెట్టి ఎందుకు కొనుక్కొంటాను. అదేంనాకు సర్దానమనుకొన్నావా ? అవసరం'' అని ఎదురుతిరిగి నిలేస్తున్నాడు.

రమేశ్ ప్రతాపం తెల్సి ఎవరూ పిల్లనివ్వటానికి ముందుకు రావటంలేదు.

జరిగిన కథ—౮ : సులోచన స్నేహితురాలు అరుంధతి తన భర్త కాంతారావుతో చెప్పి, గోపీచంద్‌కు సన్మానం చేయిస్తుంది సుప్రసిద్ధ సినీ దర్శకుడు శ్రీమన్నారాయణ నుంచి అర్జంటుగా రమ్మని కబురందుకున్న గోపీచంద్ సులోచనను వాల్తేరు బండెక్కించి తను మద్రాసు బండెక్కుతాడు. గోపీచంద్ నవల ఆధారంగా డైలాగులు కూడ అతనే రాసిన సినిమా సక్సెస్ అవుతుంది. భర్త నుంచి ఏ కబురూలేక బాధపడుతుంది సులోచన— గోపీచంద్ పూర్తి సినిమా వ్యామోహంలో పడిపోతాడు. సులోచన ఉత్తరం చదివిన గోపీచంద్ సులోచనను, తన తల్లితండ్రులను మద్రాసు తీసుకు రావాలని నిశ్చయించుకొన్నట్లుగా సులోచన బాబాయి రామారావుతో చెప్తాడు. గోపీచంద్ దగ్గర నుంచి సులోచనకు ఉత్తరం వస్తుంది. ''నెత్తురుకూడు'' సినిమా కథా రచయితగా గోపీచంద్‌కు ప్రభుత్వ బహుమతి వస్తుంది. గోపీచంద్ సాహిత్యాభిమానులు ఏర్పాటు చేసిన సభలో తను ప్రస్తుతం దర్శకత్వం వహించి తీస్తున్న సినిమాలో ముఖ్య పాత్రను వేసే వ్యక్తిగా మూగి వెంకన్నబాబుని సభవారికి పరిచయం చేస్తాడు గోపీచంద్.

'కట్నం ఆశ కొంచెం తగ్గించుకో నాన్నా. ఎందుకు రారు' రమేశ్ సలహా యిచ్చాడు.

కట్నం డిమేండ్ తగ్గించినా సంబంధాలు రాందే ? వచ్చినా నిలవందే ?

కష్టపడి ఎక్కడో దూరంగా వో సంబంధాన్ని పట్టేడు. పెళ్లి చూపులకి వెళ్ళాలి. వెళ్లటానికి అనుకొన్న ట్రెయిన్ టయిమ్ దగ్గర పడ్తోంది. రమేశ్ రెండు రోజులుగా పత్తాలేడు

'మీరేవెళ్లి వూళ్లో క్లబ్బులు నాలుగు వెతికి తీసుకురండి. ఏం చేస్తాం ?' ఎవరు చేసిన కర్మ వారనుభవించక ఎవరికైనను తప్పదన్నా 'అన్నట్లు...' కాళికాంబ బాధగా అంది.

'చాల్లే వూర్కో...'

'మీ అవసరం అయినప్పుడు మా నోళ్లు తెరిపించటం మీకు అవసరం లేనప్పుడు మా నోళ్లకి తాళాలు బిగించటం... యిలా చేసే కదా మన యింటి కథను యింత దూరం తెచ్చేరు ? యింట్లోవాళ్లే కాదని పోతుంటే కొత్తవాళ్లు మన యింటికెలా వస్తారండీ ?'

కాళికాంబ వుద్దేశ్యం, ఆమె మాటల్లో ఎత్తి పొడుపులు... అన్నీ పరబ్రహ్మమూర్తికి తెల్సు.

వెంకన్నబాబు యిల్లు విడిచి పోవటానికి తన భర్తే కారణం అని నమ్మకం. నోరులేనివాడని ప్రేమను ఆప్యాయతను ఎక్కువగా చూపించి ప్రయోజకుడిని చేయాలనుకొన్నాడు. ఎందుకు? అమాయకుడైనవాడిని ఆస్తి కాజెయ్యటానికి ! కానీ వాడి ఆస్తి సంగతి దేముడెరుగు ? వాడే లేకుండా పోయాడు.

'సరేలే. ఎవరినెలా ఎప్పుడు రప్పించాలో. వెళ్లగొట్టాలో నాకు తెల్సులే. చూస్తూండు. కోడల్ని తీసుకొస్తాను. వెంకన్నబాబునూ సాధిస్తాను.'

యిలా వాళ్లు మాట్లాడుకొంటుండగానే టేక్సీ ఆగింది.

బయటకొచ్చిన పరబ్రహ్మమూర్తికి వెంకన్నబాబుతో టేక్సీ దిగుతున్న గోపీచంద్ కన్పించాడు.

'ఆ వెధవను తీసుకొచ్చావా నాయనా. తీసుకొస్తావని అనుకొంటూనే వున్నాన్లే. నా నోటీసు అందిందన్నమాట !'

'అందిందండీ. అందుకే మీ మేనల్లుడిని మీకు తీసుకొచ్చి అప్పగిస్తున్నా యీ కాగితంమీద కుర్రాడిని అందుకొన్నట్లు సంతకం పెట్టండి. యిక మీరూ మీరూ ఏం చేసుకొంటారో? నాకేం సంబంధం లేదు '

'అవున్లే. యింతకాలం పాపం చెడిపోయినవాళ్లని పెళ్లి చేసుకొని, మూగవాళ్లను ఎత్తుకుపోయి సంఘసేవ చేశావు. యిప్పుడు సినిమాలలోకి వెళ్లేవుగా ? అక్కడ ఎంతమంది అనాథలో ? ఎందరు చెడిపోయినవాళ్లో ? వాళ్లని వుద్ధరించవద్దూ ?' అంటూ గోపీచంద్ పెట్టమన్న చోట సంతకం పెట్టేడు పరబ్రహ్మమూర్తి.

'కానీ వొక్క హెచ్చరిక పరబ్రహ్మమూర్తిగారూ. యిప్పుడు

మీ ఎదురుగ్గా వున్న వెంకన్నబాబు మీరూహించే వెంకన్నబాబు కాదు. లోకం తెల్సినవాడు. ఆలోచించటం చేతనైనవాడు. అవసరమైతే తిరగబడ శక్తి గలవాడు. ఎలా చూచుకొంటారో మరి. వెళ్లొస్తా వెంకన్నబాబూ...'

గోపీచంద్ వెళ్లడానికి వెనక్కి తిరిగేడు.

రిక్షాలో దిగేడు రమేష్...

దిగుతూనే తూలి పడబోయి సర్దుకొని నిలబడ్డాడు.

'హ్హాల్లో గ్గోప్పీ. గొప్పోడివయిపోతున్నావ్. యట్టా వచ్చావేం? ఓ! ఎంకుగాడిని తీసుకొచ్చావా? అవు్రనా...'

'చాల్లేరా. లోపలికి పదముందు. ట్రయిన్‌కు టయిమ్ అయిపోతోంది. అవతల పెద్దమనుష్యులకు పెళ్లిచూపులకి వస్తామని మాట యిచ్చాను. పెళ్లిచూపులు పెట్టుకొని యిప్పుడా రావటం? పదపద. ఆ గడ్డం అదీ గీకి తయారుకా...'

రమేష్ ముందుకు నడవబోయాడు. వోపిక లేకపోయింది కూలబడ్డాడు నేలమీద.

'రమేష్. వొకసారి నేనిచ్చిన సలహా వినలేదు మీరు. అయినా మరోసారి మిత్రుడివి కనుక, సలహా యివ్వటానికి సాహసిస్తున్నా. నువ్వు పెళ్లి చేసుకోకు. వో ఆడదాని గొంతు కొయ్యకు.'

'చాల్లే, నీ బోడి సలహా యిక్కడ ఎవరూ అడగలేదు' పరబ్రహ్మమూర్తి విసుక్కొన్నాడు. కొడుకును లేవతీసి నడిపించే ప్రయత్నం చేస్తూ.

'వుండు న్నాన్నా. గ్గోప్పీ... నా ఫ్రెండ్... చ్చెప్పనీ... ఒరేయ్ గ్గోప్పిగా... వ్వొకసారి న్నేను కాదని వొదిలేసినదాన్ని చేస్సుకొన్నావ్. ఏమ్మయ్యింది. ద్దాన్నొద్దిల్లేసి నువ్వెళ్లేవ్. నిన్నొద్దిలేసి అది ద్దేశ్శసేవ చేస్తోంది. నువ్వు స్సినిమాలకు అక్కతలు రాస్తున్నావ్. అది...'

'రమేష్' గోపీచంద్ కోపంగా అరవలేదు. దగ్గరికొచ్చి జాలిగా అతని బుజం తట్తూ మెల్లగా అన్నాడు.

'యింకొకరు అలా మాట్లాడి వుంటే నాలిక కోసి వుండేవాడిని. కానీ చెడిపోయిన వాళ్లపట్ల నాకు జాలి జాస్తి. పైగా నిన్ను నువ్వు తెల్సుకోలేని స్థితిలో వున్నావు. ఇతరులను గురించి ఏం తెల్సుకోగలవు? కానీ రమేష్. తెలియక చెడేవాళ్లను బాగుచేయవచ్చు. కానీ తెల్సితెల్సి చెడిపోయే నీలాంటి వాళ్లను ఆ భగవంతుడే రక్షించాలి. నేను చెయ్యగలిగిన సాయం నిన్ను యింట్లోకి చేర్చటమే. డ్రైవర్. ప్లీజ్ హెల్ప్'

డ్రైవరు అతను కల్సి రమేష్‌ను లోపలికి చేర్చారు.

ఆ తర్వాత వొక్క మాట మాట్లాడకుండా వెళ్లిపోయాడు గోపీచంద్. కారు దూసుకుపోతోంది.

16

కారు యింటిముందు ఆగింది.

'వదినా. అన్నయ్యొచ్చాడు. పందెం నేనే గెల్చాను' రమాదేవి కారుదిగుతున్న అన్నను చూచి లోపలికి కేకవేసింది.

గోడ గడియారం అయిదు గంటలు కొట్టింది.

బాత్‌రూమ్‌లో స్నానం చేస్తున్న సులోచన వులిక్కిపడింది!

గోపీచంద్ సాయంత్రం అయిదు గంటలకు యింటికి రావటమా?

మద్రాసుకు వచ్చిన తర్వాత కొద్ది రోజుల్లో ఆమె కనుక్కొన్న మొదటి వాస్తవం సినిమా వాళ్లకు 'ఇంటి సెన్సు' తక్కువని.

'ఆఫీసులోలాగా టయిము ప్రకారం వెళ్లివచ్చే వుద్యోగాలు కావు



జీవిత లెక్కలు

ఈ జీవితం ఒక సమీకరణం అయితే
దుఃఖాలను తీసివెయ్ సుఖాలను కలిపెయ్
బాధలను భాగించెయ్ సంతోషాలను గుణించెయ్
పూర్ణాంకంలా జీవితాన్ని సాగించెయ్
ఈ జీవితం ఒక 'ఖాతా' అయితే
కష్టాలను 'డెబిట్' చెయ్ సుఖాలను 'క్రెడిట్' చెయ్
భవిష్యత్‌కి 'నిధి'ని తయారు చెయ్
సాధించలేని వాటి కోసం తలపగలు కొట్టుకోక
'అనామతు ఖాతా' ఓపెన్ చెయ్
నీతోటి వారికి సహాయపడుతూ సహాయం పొందుతూ
'కాంట్రా ఎంట్రీ' వెయ్
చివరి దశలో పిల్లలు చూడలేదని బాధ పడుతూ
'డెఫిసిట్' రానీయకోయ్
జీవితాన్ని ఆస్తి అప్పుల పట్టీలా 'టాలీ' చెయ్యాలోయ్

–'కుసుమ'

దాగుడు మూతలు

కదా లోచనా ? అలా టయిము ప్రకారం చేస్తానంటే యిక్కడ ఎలా కుదురుతుంది ? పేరు, శక్తి వున్నప్పుడే పనిచేసి నాలుగు రాళ్ళ వెనకేసుకోవాలి. పెన్షన్‌లు లేని వుద్యోగాలుకదా ? మావారూ యింతే. ఆయన యింటికొచ్చినప్పుడే మాకు పండుగ. ఆయన గడియారాన్నిబట్టి మా గడియారాల్ని ఎడ్జస్ట్ చేసుకొంటుంటాం. తప్పదుమరి. కొద్ది రోజులయితే నువ్వూ అలవాటు పడ్తావులే' యింటిపక్కనున్న వో ప్రఖ్యాత నటుడి భార్య హితబోధ చేసింది సులోచనకు.

అందుకెంతో కాలం పట్టలేదు సులోచనకు.

భర్త పుత్తరాలు రాయనప్పుడే ఆమె నిబ్బరాన్ని కోల్పోలేదు. యిప్పుడు భర్తచెంత వుంది తాను. యింకెందుకు దిగులు ?

ఆమెకు మద్రాసు వాతావరణం; ముఖ్యంగా ఆ సినిమా వాతావరణం నచ్చలేదు. మద్రాసుకు తీసుకొచ్చిన మర్నాడే స్వయంగా అందరినీ కారులో తీసుకెళ్లి వూరంతా చూపించాడు.

వెంకటస్వామి కొడుకును వొకటే పొగడటం.

'నాకు తెల్సురా నువ్వు గొప్పోడివవుతావని ? చిన్నప్పుడు మీ మేట్టర్లంతా నువ్వు గొప్పోడివవుతావని చెప్పేవోరు. చదువు మానేత్తే గుమాత్తాగానే వుండిపోతావేమోనని బయపడి సచ్చాననుకో. కానీ నీ అరికాలులో అదురుట్ట సెక్రం ఉందిరా.'

మ'దెమ్మ, రమాదేవికూడా అంతే.

ఎటొచ్చీ అన్నను పొగడనిది. అసలు పెదవివిప్పి మాట్లాడంది కృష్ణమూర్తి వొక్కడే.

'ఏరా... నువ్వేం మాట్లాడవ్ ? మద్రాసు బాగాలేదా ? మన యిల్లు బాగా లేదా ? కార్లలో తిరగటం బాగాలేదా ?' రమాదేవి తమ్ముడిని వుడికించింది.

'నా బదులుకూడా మీరే మాట్లాడుతున్నారుగదా ? మాట్లాడుతుంటే వినేవారొకరుండొద్దూ ? నేను వింటున్నాలే.'

'మా మాటల్ని ఎలాగూ వింటావులే. రేపు అన్నయ్య రికార్డింగ్‌కు తీసుకెళ్తానన్నాడు. మ్యూజిక్ రికార్డింగ్ ప్రముఖులు పాడే పాట విను.'

గోపీచంద్ దర్శకత్వం వహించే కొత్త పిక్చర్ పాటల రికార్డింగ్ ఆరోజు. ఆ గదులు...అద్దాలు...కార్పెట్‌లు...కుర్చీలు

'ఒరేయ్ కిట్టిగా, పాటలు వినటమేకాదు. కళ్లు తెర్చుకొని బాగాచూడు.' రమాదేవి క్రిష్ణమూర్తి చెవిలో అంది.

'ఎన్ని వాయిద్యాలో ! ఏంతమంది జనమో ! వొక్కపాట పాడటానికి యింతమంది జనం... యిన్ని వాయిద్యాలు ? అమ్మో ! ''

రికార్డింగ్ అయ్యింది ఆరోజుకి.

'యిలా ఎన్నిరోజులు జరుగుతుంది ?' రమాదేవి అడిగింది అన్నయ్యను.

'పాటలన్నీ అయిందాకా, వో వారం రోజులలో పూర్తిచేస్తాం. ఆ వారంరోజులు మొన్నటితో పూర్తయింది.'

'యింక అంతా ఖాళీనేగా ?'

'ఖాళీనా ! అసలు షూటింగ్ పని యిప్పుడేగా ఆరంభమయేది ?'

'షూటింగ్ పదిహేనురోజుల తర్వాత అన్నావుగదా ?'

'అవును కానీ డ్రెస్సులు, కావలసిన మెటీరియల్స్, ప్లాట్స్‌డివిజన్, లక్షపనులు. అన్నీ ముందు మనసులో, ఆ తర్వాత కాగితం మీద జరిగిపోవాలి.'

అన్ని జరిగిపోయాయి. కానీ వొక్క విషయమే గోపీచందుకు ఏంచేయాలో తోచటంలేదు.

'డైరెక్టర్‌గారూ, మన స్క్రిప్టు చదివేను. చాలా బాగారాసేరండీ. కానీ వో సీన్ ఖాళీ పెట్టేరే ? నప్పెన్స్ ?'

'వొక విధంగా సప్పెన్సే !'

సినిమా మొత్తం ఆ సీను మీద ఆధారపడివుంది ఆ సీను ఎంత బలంగా, కొత్తగా వుంటే సినిమాకు అంత బలంవస్తుంది.

కానీ ఆ సీను...?

'ఆ సీను విషయం నాకొదిలేయండి. ఔట్‌డోర్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయా ? ఏక్టర్స్ షెడ్యూల్స్ అన్నీ ఫిక్సయ్యాయి కదా ?'

'ఆ ఏర్పాట్లన్నీ అయ్యాయండీ. కానీ ముహూర్తం షాట్‌కు ఎవరిని పిలుద్దామన్నదీ మీతో చర్చించి నిర్ణయిద్దామనుకుంటున్నాను'' ప్రొడ్యూసర్ అన్నాడు.

యిద్దరూకల్సి ఎన్నోపేర్లు చర్చించారు. వూళ్లో పెద్దలకేం కొరతలేదు. సినిమా ప్రముఖులూ వున్నారు. కానీ తియ్యబోయేది కొత్తతరహా పిక్చర్. ముహూర్తం కార్యక్రమం కూడా కొత్తగావుంటే బాగుంటుంది కదా ?

'టెక్నికల్ సైడ్‌లో పనిచేసే ఎవరైనా వో బాయ్‌చేత క్లాప్ కొట్టిస్తే ?'

'బాగుంటుంది. కానీ పూజ చేసి కొబ్బరికాయ కొట్టేదెవరు ?'

'మీరే కొట్టండి' గోపీచంద్ అన్నాడు.

'ఎవరైనా లేడీస్ చేత ఆ పని చేయిస్తే బాగుంటుందండీ. నా సెంటిమెంట్ అది.'

'అయితే అలాగే కానివ్వండి. ఎంతమంది స్త్రీలు లేరు ? ఎక్స్‌ట్రా నటిని ఎవరినైనా ఫిక్స్ చేయండి.'

'వాళ్లొద్దండీ. అలాంటి వాళ్లు చేస్తే అచ్చిరాదు. మీరేమనుకోనంటే నేనో కోరిక కోరుతా.'

గోపీచంద్‌కి అర్థమయింది.

స్త్రీ జాతి విముక్తికి క్రాంతి కేంద్రాలు నాటి 'జ్యోతి' నేటి 'స్వాతి'



శ్రీ క్రాంతి చిత్ర

గణేష్ పాత్రో, చిత్రపల్లి,
రాఘవ గోగినేని
వేమూరి సత్యనారాయణ
హరి అనుమోలు
భాస్కరరాజు కృష్ణ

క్రాంతికుమార్

సాయికృష్ణ

నైజాం: S.N.A.P • సీడెడ్: వి.యం.సి.

దాగుడు మూతలు

'నా భార్యచేత చేయిద్దామనా ? సులోచన వొప్పుకొంటే నా అభ్యంతరం ఏం లేదు. నేను మాట్లాడుతానులెండి.'

సులోచనను ఆ పనికి వప్పింప చేయటం పెద్ద కష్టమేం కాలేధు గోపీచంద్‌కు.

'మీ యిష్టమండీ. మీరేం చేయమంటే అది చేస్తాను.'

'థేంక్యూ లోచనా. సినిమా ఫీల్డులో సెంటిమెంట్స్‌కు విలువ జాస్తి. నువ్వు పూజచేసి కొబ్బరికాయ కొట్టే పిక్చర్ హిట్ అవుతుందని ప్రొడ్యూసర్ విశ్వాసం. నే అడగ్గానే అంగీకరించినందుకు ప్రతిగా ఏం కోరుకొంటావో కోరుకో.'

'వరమిస్తారా ?'

'అలాంటిదేననుకో.'

'నాకు మరేం వరాలు అక్కర్లేదండీ. మీరే నాకు వరం. మీ ప్రేమానురాగాలు వుంటే అదే నాకు పదివేలు.

'నువ్వెక్కడ భార్యవు లోచనా ? అది గావాలని, యిదికావాలని భార్యలు భర్తల్ని సతాయిస్తుంటారు. కోరుకోమన్నా నువ్వు కోరుకోనంటావేం ? పూర్వంలా నేను గుమాస్తాను కానులే.'

'మీరు గుమాస్తా అయినా గవర్నరయినా నా కోరిక వొక్కటే నండీ. నాకు మీ ప్రేమ చాలు. ఆ ప్రేమ మీ వద్ద పుష్కలంగా వున్నదనే మీకు అర్ధాంగి నయ్యాను.'

గోపీచంద్‌కు హఠాత్తుగా ఏదో గుర్తుకొచ్చింది.

'అన్నట్లు లోచనా మన మేరేజ్ డే ఎప్పుడు ? రేపేకదూ?'

మేరేజ్ డే ! తన మేరేజ్ డే !

చేదు తీపిల మిశ్రమం !

'అవును. రేపే. రేపు సరిగ్గా అయిదు గంటలకొస్తాను లోచనా. యింట్లో పొద్దున మేరేజ్ డే పండుగ చేసుకొందాం. సాయంకాలం మనిద్దరం కల్సి 'ఏకాంతంగా... ఏం ? చాలా రోజు లయింది కదూ ?'

ఫైవ్ స్టార్ హోటల్లో, ఎయిర్ కండిషన్ రూములో... వో రాత్రి గడిపితే... స్వంత యింట్లో గడిపినదానికన్నా ఎక్కువ సుఖం లభ్యమవుతుందా ? అది సుఖానికి, భోగానికి చిహ్నమా ? అలాంటి భ్రమలు తనకు వొకప్పుడు వుంటే వుండివుండవచ్చు. కానీ యిప్పుడు లేవు.

కానీ తన భర్త కాసర్దా వుండవచ్చుగా ? సినిమారంగంలో రకరకాల మనుష్యులను చూస్తున్నాడు. రచయితగా రకరకాల దృశ్యాలను వూహిస్తున్నాడు.

అతని సర్దాను కాదనే అధికారం తనకేముంది ?

అయినా తనన్నమాట గుర్తుండి, ఆ వేళకి వీలు చిక్కివచ్చినప్పటి సంగతికదా ?

ఉదయం తలంటిస్నానం చేసి, కొత్త బట్టలు వేసుకొని, పది గంటలలోగానే తనతోకల్సి భోజనంచేసి వెళ్లాడు.

'సులోచనా. అయిదు గంటలకు మర్చిపోకు. బి'రెడీ' వెళ్తూ వెళ్తూ చెప్పి మరీ వెళ్లాడు.

'వదినా. అన్నయ్య మాటంటే మాటే. అయిదింటి కొస్తాడు. నువ్వింకా యిలాగున్నావేమిటి ? పెళ్లికూతురిలా తయారు కావాలి. లేలే.'

నాలుగుంటినుంచే రమాదేవి తొందరపెడ్తోంది.

'మీ అన్నయ్యగారు వచ్చినప్పటి సంగతి కదమ్మా. వస్తే చూచుకొందాంలే. తొందరేముంది ?'.

'రాడంటావా ?'

'నువ్వు, వస్తాడని ఖచ్చితంగా చెప్పగలవా ?'

'ఆ కావాలంటే పందెం వేస్తాను.'

అలా సర్దాగా పందెం వేసుకొన్నారు వదినా మరదళ్లు.

'వదినోయ్. మేరేజ్ డే అంతా బాత్‌రూమ్‌లో గడిపేస్తావా ఏమిటి ? అన్నయ్య తొందరపడుతున్నాడు. రామ్మా...'

సులోచన, భర్త తనకని తెచ్చిన కొత్త చీరె కట్టుకొని తయారయే సరికి, కొత్త పంచె లాల్చీ వేసుకొని 'ట్రిమ్'గా తయారయి ఎదురు చూస్తున్నాడు గోపీచంద్.

'ఎక్కడికెళ్దాం ?' కారెక్కాక అన్నాడు గోపీచంద్.

'మీ యిష్టం...'

'అన్నీ నా యిష్టాలేనా ? మరీ అంత మంచి పిల్లలాగా మాట్లాడకమ్మాయ్. యమ్మే పాసయినదానివి. యిష్టా యిష్టాలే వుండవని నమ్మమంటావా ?'

'నమ్మరా ?' అతని కళ్లల్లోకి చూస్తూ అడిగింది సులోచన.

'నమ్ముతాను. కానీ...'

'నా యిష్టాలని కనిపెట్టి తీర్చగల మీరుండగా మళ్లీ అడిగే శ్రమ నాకెందుకండీ ? మళ్లీ చెప్తున్నా మీ యిష్టమే నా యిష్టం.'

'థేంక్యూ లోచన్.' అంటూ ఆమెను కుడిచేత్తో దగ్గరకు తీసుకొన్నాడు.

'పంచె లాల్చీ వేసుకొని మీరివాళ అచ్చం పెళ్లి కొడుకులా వున్నారు'

'పెండ్లి కొడుకులాగానేం ? పెళ్లి కొడుకునే. నువ్వు పెళ్లి కూతురువే. ఎందుకంటే మన పెళ్లి పాత బడలేదు. నిజానికి మన ధాంపత్య జీవితంలో మధుర క్షణాలు ముందెన్నెన్ని వున్నాయో ?'

అతనో పెద్ద హోటల్ వద్ద కార్ పార్కు చేసేడు.

ఆమె ఎప్పుడూ చూడనైనా చూడని పదార్థాలను ప్రేమగా బలవంతంచేసి తినిపించాడు.

ఆ తర్వాత ఇంగ్లీషు పిక్చర్ చూచారు. పిక్చర్ బాగుంది. కానీ చిన్నది. చూచినట్లే అన్పించలేదు.

'పిక్చరంటే యిలా వుండాలి. అప్పుడే అయిపోయిందేఅనిపించాలి. యింకా ఎప్పుడయిపోతుందిరా దేముడా అని అనుకునేలా వుండకూడదు' సులోచన అనేసింది.

'అలా మాట్లాడితే యీ దర్శకుడు పాఠాలు నేర్చుకొంటాడు. దర్శకుడుగా నీకు నేను అభయమిస్తున్నాను. నేను తీయబోయే సినిమా యిలా అనిపించేలా తీయటానికి ప్రయత్నిస్తాను.'

'యిప్పుడు ప్రోగ్రాం ఏమిటి ? యింటికా ?'

'నా యిష్టమన్నావుగా ? యిప్పటివరకూ కృత్రిమ చల్లదనం అనుభవించాం. ఒక్క అరగంట బీచ్‌లో సహజమైన చల్లగాలిని అనుభవిద్దాం.'

బీచ్‌లో జనం అప్పటికే పల్చబడ్డారు. నిశ్శబ్దంగా వుంది.

చీకట్లో కూర్చొని సంగీత సాధనచేస్తున్న మహా విద్వాంసుడిలా వున్నాడు సముద్రుడు.

అటే చూస్తూ ఆలోచనలో పడిపోయాడు గోపీచంద్.

అంతవరకు భర్త ? యిప్పుడు రచయిత !

అతడి మూడ్‌ని డిస్టర్బ్ చేయదల్చలేదు సులోచన.

'లోచనా. చీకటి ఎంతో అందమైనది కదూ ?'

'అది చూచేవాళ్ల మనో దృక్పథాన్ని బట్టి వుంటుంది. చీకటిలో అందాన్ని చూసే సహృదయత అందరికీ వుండొద్దూ ? చీకటిలో భయాన్నే చూస్తారు చాలామంది.'

'చీకటిలోకి అలాగే చూస్తూ కూర్చుంటే అందమైన వెలుగు గోచరిస్తుంది లోచన్ ! అటు చూడు.'

అలా చూస్తూ మౌనంగా కూర్చున్నారు చాలాసేపు.

'ఏమండీ. జనం పల్చబడ్డారు. భయం లేదుకదా ?'

గోపీచంద్ గడియారం చూచుకొన్నాడు. లేచాడు.

కారు వెళ్లి టిఫిన్ చేసిన హోటల్ కాంపౌండ్‌లో ఆగింది మళ్లీ.

'యిది మన టెంపరరీ స్వర్గం' అన్నాడు రూమ్‌లో ప్రవేశించి తలుపు లోపలినుంచి లాక్ చేస్తూ.

నిజమే. ప్రాచీన కవులకు యిలాంటి స్వర్గాన్ని వూహించేందుకు భావనాశక్తి చాలలేదు. వారి వర్ణనలను మించినంత అందంగా, భోగంగా వుంది.

అష్టభోగాలలో చేరని కొత్త భోగాలు ఎన్నింటిని కనుక్కొన్నాడు మనిషి ?

కానీ యీ భోగాలకు అలవాటు పడిన మనిషి ఎక్కడికి పోతాడు? యీ సుఖాలచేత ఆకర్షితుడైతే పరిణామం ఎలావుంటుంది ?


'ఏమిటి ? అబ్బురమా ? ఆశ్చర్యమా ? ఆలోచనా ?'


అతనికి సమాధానం ఏం యివ్వాలి ? నిజం చెప్తే మనసు నొచ్చుకొంటుంది. అబద్ధం చెప్పటం యిష్టం లేదు. నవ్వి వూరుకొంది.

బేరర్ రూమ్‌కే డిన్నర్ తెచ్చి సర్వ్ చేసేడు.

డబ్బుంటే సరి ఎన్ని భోగాలు ?

గోపీచంద్ భోగలాలసుడవుతున్నాడా ? ధనార్జనకొరకే సినిమ







ఇటీవల శ్రీ నటరాజ ఆర్ట్ అకాడెమి (విజయవాడ) వారు ప్రఖ్యాత నృత్య కళాకారిణి, తమిళనాడు ప్రభుత్వ ఆస్థాన నర్తకి పద్మశ్రీ, డాక్టర్ కుమారి పద్మా సుబ్రహ్మణ్యం నృత్య ప్రదర్శన ఏర్పాటు చేసి ఆమెని ఘనంగా సన్మానించారు. ఆ సందర్భంగా కుమారి పద్మకి సంస్థ అధ్యక్షుడు శ్రీ హెచ్. టి. మురళీధరరావు సన్మాన పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం.

దాగుడు మూతలు

ఫీల్డులో ప్రవేశించాడా ? మరి తన తండ్రి డబ్బివ్వబోతే వద్దన్నాడు పెద్ద వుద్యోగాలు యిప్పిస్తామంటే తిరస్కరించాడు ?

'రెండు నాలుకలు, పది తలలు, పది చేతులు, పెద్ద బొజ్జ, నల్లటిరంగు...' అరుంధతి భర్తను గురించి చేసిన వర్ణన గుర్తుకొచ్చింది. సినిమా రంగంలోకి ప్రవేశించి తన భర్త ఎత్తిన కొత్త అవతారం యీ భోగలాలసతేనా ?

యిది మినహా తన భర్తలో ఏ లోపం కన్పించటంలేదే !

మరి అరుంధతి ఎందుకలా వర్ణించింది ? మొదటి సినిమా చూడగానే వాళ్లకి అలాంటి భావన ఎందుకు కలిగినట్లు ?

'నీ ఆలోచనకి కారణం ఆశ్చర్యమే ! కదూ ? నిన్ను పెళ్లి చేసుకొన్న గోపీచంద్‌లా కన్పించటంలేదు నేను. యీ గదులు ... యీ భోగాలు... నేను ధన వ్యామోహంలో చిక్కుకున్నానని అనుకొంటున్నావు కదూ ?' అతనామెను దగ్గరికి తీసుకొన్నాడు.

అరె ! తన మనసులో మాటని గ్రహించేసేడే !

ఆమె మనసు ఆలోచిస్తూనే వుంది. శరీరం అతని రెండు చేతుల మధ్య మధురానుభూతుల్ని పొందుతూనే వుంది.

తన్మయత్వం... వివశత...

'యీ డాబు దర్జాలు, భోగాలు, వీటికన్నా నాకు బీచి వొడ్డున యిసుకలో పడుకొని సాగర సంగీతం వింటూ ఆకాశంలోని నక్షత్రాలని లెక్క పెట్టటంలో ఎక్కువ సుఖం, థ్రిల్ వుంది లోచనా. నా తత్వానికి ధనం కొనిచ్చే సుఖాలు సరిపడవు.'

'అయితే చేస్తున్న వుద్యోగాన్ని వదిలేసి యిక్కడికెందుకొచ్చారు?'

అతను క్షణం జవాబివ్వలేదు. ఆమె మెడకింద తలదూర్చి పెదిమలతో ముక్కుకొనతో వింతవింత విన్యాసాలు చేసేడు.

ఆమె శరీరంలో విద్యుత్తు... పులకింత !

'ఎందుకంటే... ఎందుకంటే... ఏం చెప్పను లోచన్ ? నేను రచయితను. ఏదో తపన... తీరని తపన... నిన్నెందుకు పెళ్లి చేసుకొన్నాను ? వెంకన్నబాబు సంరక్షణ నెందుకు స్వీకరించాను ? అలాగే యిదీనేమో...'

ఏమిటి ? తనని పెళ్లి చేసుకోటానికి, సినిమాల్లో చేరటానికి ప్రేరణ వొకటేనా ? వొకటి సత్యం. రెండోది భ్రమ. యీ రెంటికీ సంబంధ మేమిటి ? సాపత్య మేమిటి ?

ఆమె తనువు పులకించటం మానేసింది. మనసు మధుర భావనా సందేశాలను పంపటం మానేసింది.

'లోచనా. నాలో రచయితను చూడు లోచన్. ఆ రచయిత పడే తపనను గుర్తించు. ఆ రచయిత పెరగటానికి దోహదం చెయ్యి. చెయ్యవా లోచనా... ప్లీజ్...'

'కానీ మీ మొదటి ప్రయత్నంలో మీరే చేజేతులా మీలోని రచయితకు ముసుగు వేసేరు. చంపుకొన్నారు. మీకు తెలుసా ? మీ తమ్ముడికి ఆ సినిమాకన్నా మీ నవలే బాగుంది. మీలో కొత్త మనిషి కన్పించాడు మీ అభిమానులకు.'

'నాకు తెల్సులోచన్, నేను దోషినే. ఆ దోషభావనతోనే నేను ప్రేమించేవారికి మొహం చూపలేకపోయాను. కానీ ఆ కర్తే రచయితను చంపే సీను లోచన్. ఆ తర్వాతే మీకు మొహం చూపించే ధైర్యం వచ్చింది. వొకసారి కర్తే అయిన రచయిత క్షాళనం చెందేడు లోచన్. ద్విగుణీకృత శక్తితో దర్శకుడు కూడా అయి విజృంభిస్తున్నాడు. ప్రభుత్వం ఆ కర్తే రచయితకు యిచ్చిన బహుమతిని తృణప్రాయంగా నిరాకరించాను. కానీ అదే సమయంలో నాలోని రచయిత ఛాలెంజ్‌ని ఎదుర్కొంటానని నలుగురి ముందు శపథం చేసేడు కూడా. యిప్పుడు నేను దర్శకత్వం చేస్తున్న సినిమా నాలోని అసలు రచయితకు పెద్ద ఛాలెంజ్. ఆ రచయిత గెలవాలి. గుర్తింపు పొందాలి. అందుకు నీ సహాయం కావాలి లోచనా.' పసిపిల్లవాడి అర్థింపు అది.

రెండు నాలుకలు, పది తలలు, పది చేతులు, పెద్ద బొజ్జ, నల్లటి రంగు... అరుంధతి చూచిన ఆ అవతార రూపం ఆమెకు కొద్దికొద్దిగా, లీలామాత్రంగా, సాక్షాత్కరించసాగింది.

'మీలోని రచయితకు— నా సహాయమా ? ఎలా ?'

'అవసరమైనపుడు చెప్తాగా ? కానీ జీవిత భాగస్వామి సహాయ సహకారాలు లేనిదే ఏ కళాకారుడూ లేక కళాకారిణీ రాణించలేదు. నాలో రచయితకు నీవే ఆలంబన. వూపిరి.'

అతని వూపిరి వెచ్చగా, ఆమె శరీరంలో సున్నిత భాగాలను తడవసాగింది. మనసుకు శరీరానికి మధ్య ఘర్షణ. మనసు పైన శరీర వాంఛ విజయాన్ని సాధిస్తోంది. ఆమె అతడిని అల్లుకుపోతోంది.

'లోచన్. యివాళ మన పెళ్లిరోజు. కదూ ?'

'ఊ...' అందామె మత్తుగా.

'మధురమైన రోజు. ఊ...?'

'యీ మధుర క్షణంలో... నీ మనసులోని బరువును తొలగించు కోరాదూ ? నేను తొలగించుకున్నాగా ?'

'నా మనసంతా యిప్పుడు నువ్వే నిండి వున్నావ్ గోపీ. నీ బరువు హాయిగా, ఆనందంగా వుంది. ఆ బరువు శాశ్వతంగా అలా వుండాలి. నేను తొలగించుకోను.'

'పెళ్లికి ముందు మొదటి రాత్రి నువ్వు నాకో విషయాన్ని చెప్పటానికి ప్రయత్నించావ్. అప్పుడు విననన్నాను. అవసరమైనప్పుడు అడిగి తెల్సుకొంటానన్నాను. గుర్తులేదా లోచన్ ?'

అంటే... అంటే...?

తన 'తప్పుకథ'! పెళ్లి కాకుండా తల్లిఅయిన వయినం...

తను మర్చిపోయిన కథ!

యితను మర్చిపోలేదా? యిప్పుడు... యీ మధుర క్షణాన కావాల్సి వచ్చిందా? ఎందుకూ?

శరీరానికి ఎదురు తిరిగి మనసు పోరాడసాగింది.

'ఆ విషయం యిప్పుడెందుకు గోపీ? నేనే మర్చిపోయానే!'

'మర్చిపోయావా?' అతను వులిక్కిపడినట్లు ఆమెను వదిలి లేచి కూర్చున్నాడు.

అరుంధతి వర్ణించిన అవతారరూపం మరింత స్పష్టంగా సాక్షాత్కరించిందామెకు! ఆమె విభ్రాంతితో లేచి కూర్చుంది.

'అలాగనకు లోచన్. నువ్వు చెప్తానన్నప్పుడు నేను విననన్నాను. యివాళ నేను అడుగుతుంటే చెప్పటం నీ ధర్మంకదూ? నేనేం బాధ పడను లోచన్. నిన్ను...'

'ఏమండీ. యిది మీకు ధర్మకాదు. నా మనసుకు యిష్టం వచ్చి చెప్తానన్నప్పుడు మీరువినలేదా విషయాన్ని. మీ ఔదార్యఫలంగా నేను ఆ విషయాన్ని వో దుష్ట స్వప్నంగా భావించి మర్చిపోయాను. మళ్లీ యిన్నాళ్లకు యీ మధుర క్షణంలో మీకు ఆ విషయాన్ని తెల్సుకోవాలన్న కోరిక కలిగిందా? భార్యను చేసుకోబోయేముందు, నన్ను మీలో ఐక్యం చేసుకొనేముందు అవసరంగా తోచని ఆ విషయాన్ని యివాళ మీ సర్వస్వాన్ని నేనే అయి, నా సర్వస్వం మీరే అయిన సమయంలో... ఛీఛీ... వొద్దండీ... వో భర్త అడగాల్సిన విషయంకాదని. యిన్నాళ్లు కాపురం చేసిన భార్య చెప్పాల్సిన విషయమూకాదు. దయచేసి మీలో తలఎత్తిన ఆ దయ్యాన్ని చంపెయ్యండి.'

'దయ్యమా!'

'అవును. అనుమానదయ్యమో, మరేదయ్యమో నాకు తెలీదు. కానీ దయచేసి నన్నా విషయంలో బలవంతం చెయ్యకండి.'

'లోచన్. అనుమానమా! నీపైన? నాకు లేదు లోచన్. నీ భర్తగా నాకు ఆ రహస్యం తెల్సుకోవాలని కాదు. ఆనాడు అందుకే వద్దన్నాను. కానీ యివాళ నాలోని రచయితకు ఆ విషయం తెల్సుకోవాల్సిన అవసరం వచ్చింది. అందుకే నోరు తెరిచి అడుగుతున్నాను. చెప్పవా? ప్లీజ్...'

ముసుగు విడిపోయింది. అవతారంయొక్క పూర్ణరూప సాక్షాత్కారమయింది.

'అంటే... అంటే... నా జీవితంలోని వో చేదు వాస్తవం మీలోని రచయిత సృజనకు ఆలంబనా?

ఛీ ఛీ ... భార్య జీవితాన్ని వెండితెరకెక్కిస్తారా? లేక బంగారు అక్షరాలతో లిఖిస్తారా? అంతకన్నా నాకింత విషం...'

'లోచనా ఆవేశపడకు. ప్లీజ్ యిలారా.'

'ఏమండీ. దేవతలు, అసురులు కల్సి క్షీరసాగరమథనం చేస్తేనే అమృతంతోపాటు విషమూ వుద్భవించిందండీ. మీరిప్పుడు చెయ్యాలనుకుంటున్నది క్షీరసాగరమథనం కాదండీ విషసాగర మథనం చేసి అమృతాన్ని లాగి జనానికి వంచాలనుకుంటున్నారు. మీరు అమృతాన్ని పంచుతారో, విషాన్నే వంచుతారో నాకు తెలియదు. కానీ నాహృదయంలో ఎండి యింకిపోయిన ఆ విషాన్ని తోడకండి మళ్లీ. ప్లీజ్...నేను భరించ లేను.' ఆమె అరుస్తూ ఏడిచింది. ఏడుస్తూ అరిచింది.

అతను భయపడ్డట్లే జరిగింది.

యిప్పుడెలా?

ఆ రహస్యం తన సినిమా కథకు మూలం. ఆ సన్నివేశం బలంగా లేకపోతే మొత్తం కథ తేలిపోతుంది.

బలవంతపెట్టయినా ఆ విషాన్ని కక్కించటమూ లేక ...

లేక... లేక... ?

'ఆల్‌రైట్ లోచనా. నీకిష్టంలేకపోతే చెప్పవద్దులే. మనసులోని విషంపోతే హృదయం శుభ్రమవుతుందికదా అనుకొన్నాను. కానీ ఆ విష భాండం నీకే హాని కలిగిస్తుందనుకొంటే దాన్ని కదిలిస్తానా? ఆ విషయాన్నేకాదు యీ రాత్రి యిప్పుడు జరిగింది కూడా మర్చిపో.'

ప్రేమగా ఆమెను దగ్గరికి తీసుకొన్నాడతను. కన్నీళ్లు తుడిచి లాలించాడు.

'యివాళ మన పెళ్లిరోజు. మధురమైనరోజు. మధురాతి మధురం చేయాలని తేనుకొచ్చి విషబిందువును మధ్యలో చిలికేను. క్షమించు.'

అంతమాత్రం లాలనకే ఆమె కరిగిపోయింది.

'ఏమండీ మళ్లీ ఎప్పుడూ ఆ ప్రసక్తి తీసుకురారుగా?' అంటూ అతడిని అల్లుకుపోయి బేలగా బెక్కుతూ అంది.

'యింకానా? ఛీ ఛీ... మర్చిపొమ్మన్నానుగా?'

'మీరు చాలా మంచివారండీ...'

సగటుస్త్రీ బలహీనతే అది!

ఆ బలహీనతను గుర్తించి అతను ఆమెను వశపర్చుకొన్నాడు.

మధ్యలోఆమెకు ...

ఎప్పుడో, తనని అచేతనస్థితిలో... ఎవరో రేప్ చేస్తున్న దృశ్యం గుర్తొచ్చింది.

'ఛీ ఛీ...'


ఆమె ఆ రెండక్షరాలను పైకి అనలేదు.

మనసులోనే గొణుక్కొంది!

(ఇంకా వుంది)

ఇటీవల కిన్నెర ఆర్ట్ థియేటర్స్ (హైదరాబాదు) వారి ఆధ్వర్యంలో జరిగిన ఆవిష్కరణోత్సవంలో శ్రీ రాజగోపాలాచారి రచించిన 'తెలుగు బైబిల్'ని ఆవిష్కరిస్తున్న శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్, ఐ. ఎ. ఎస్., శ్రీ సుబ్బారావు, శ్రీ మద్దాలి రఘురామ్ గార్లని చిత్రంలో చూడవచ్చు.





ఎస్. ఎం. మదనపల్లి

నాకు చేతి మీద తెల్ల మచ్చ ఉన్నది. చెంప పైన ఒకటి ఉన్నది. డాక్టర్లకి చూపించి మందు వాడినాగాని నయం కాలేదు. వారు లెప్రాసి అని చెప్పారు.

★ లెప్రాసీ అని రోగ నిర్ధారణ జరిగినప్పుడు కనీసం మూడు సం.ల పాటు "డాప్సోన్" మాత్రలు వాడవలసి ఉంటుంది. ఆ తర్వాత వైద్యులు ఇంకా కొంత కాలం వాడవలసి ఉంటుందని తెలియజేస్తే తప్పకుండా నిర్ణీత కాలం వరకు ఈ మందుని వాడవలసి ఉంటుంది. ఆ మచ్చల రంగు మారటం, సైజు చిన్నదవటం మొదలయినవి రోగం తగ్గిందనటానికి కొన్ని ఆధారాలు.

ఎల్. టి. ఆర్. – రొట్టవలర

కరిగిపోయిన గ్రుడ్లు తింటే సంతానం కలుగదంటారు. ఇది ఎంత వరకు నిజం.

★ ఈ విషయం మీద నాకు ఏ అభిప్రాయమూ లేదు. ఇవన్నీ శాస్త్ర రీత్యా నిరూపింపబడని విషయాలు.

పి. – బళ్లారి

నేను గత 5 నెలలుగా అరుకాళ్ల పేనులతో బాధ పడుతున్నాను. చంకల్లో, కాళ్లలో, పొత్తి కడుపు క్రిందా ఉన్నాయి.

★ ఆయా భాగాలలో "బెంజైల్ బెంజోయేట్" 20 శాతం ఎమల్షన్‌గాని, లోరెక్సేన్ లిక్విడ్‌గాని, డి.డి.టి. గాని పై పూతగా వాడటం మంచిది. ఆయా భాగాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం చాలా అవసరం.

ఎన్. ఎస్. ఆర్. – ఒంగోలు

రాత్రిపూట భోజనం చేయగానే నిద్ర ముంచుకొచ్చేస్తుంది. పుస్తకం పట్టుకున్నా అంతే. ఇది ఏమయినా రోగమా ?


★ ఇది ఏమాత్రమూ రోగ లక్షణం కాదు. దాదాపు ప్రతి ఒక్కరిలోను ఈ లక్షణం కనబడుతుంది. అన్నం తినగానే పడుకొంటే, మెదడుకి రక్త స్రావం తగ్గటం మూలంగా మామూలుగా వచ్చే నిద్ర ఇంకా త్వరగా వస్తుంది. పడుకొని పుస్తకాలు చదివినా అలాగే అవుతుంది. □



కళాప్రపూర్ణ అక్కినేని
నటించిన
దాసరి నారాయణరావు
దాసరి పద్మ సమర్పించు
తారకప్రభు ఫిలింస్
జస్టిస్ చక్రవర్తి
కె.బసవయ్య. రమేష్ నాయుడు. సెల్వరాజ్ భాస్కరరాజు. కృష్ణ. కమల్ తేజ్

పేడియా మావయ్య పొదుపు పథకం

తోలేటి జగన్మోహనరావు



"ఏమిత్రా! చూద్దాం అంటున్నాడు మీ నాన్న" అన్నాడు పేడియా మావయ్య లోపలికి వస్తూ.

పేడియా మావయ్య అంటే వాకింగ్ ఎన్సైక్లో-పేడియా అన్న మాట. అలా అని మా చిన్న మావయ్య పిలుస్తాడు. పేడియా మావయ్య- మా పెద్ద మావయ్య. ఎకనమిక్సు లెక్చరర్‌గా పని చేస్తు-న్నాడు. మా పెద్ద మావయ్యకి ప్రపంచంలో తెలియని విషయంలేదు. అకాలీ ఆందోళన మొదలు అంతరిక్ష ప్రయాణాల దాకా ఏ విషయం గురించైనా అనర్గళంగా మాట్లాడగలడు.

"వీడికి కాలేజీలో చేరేప్పటికి సైకిలు కావాలిట. అప్పుడు డబ్బు లేదు. చూద్దాం అంటున్నాను" అన్నారు నాన్న.

ఈ ఏడాదితో నా స్కూలు చదువు పూర్తయిపోతుంది. కాలేజీ మా ఇంటికి చాలా దూరంగా ఉంది.

"డబ్బు ఉండడమనేది ఎప్పుడూ ఉండదు బావా! సరిగా మానేజ్ చేసుకోపోతే బిర్లాగారి జేబులో కూడా పావలా ఉండదు. అంతా మనం చేసు-కోడంలో ఉంది" అన్నాడు పెద్ద మావయ్య, డబ్బు లేకపోవడానికి మా అజాగ్రత్త కారణ మన్నట్టు.

"పోనీ నువ్వు మా వ్యవహారాలు కొంత కాలంపాటు నడిపించి చూడకూడదూ! మా వల్ల కావటంలేదు" అన్నారు నాన్న నవ్వుతూ.

"నే చెప్పిన మాట మీరందరూ వింటే వీడికి సైకిలే-కాదు, ఒరే మురళీ, నీకు ఓ టి. వి. ని కూడా కొనిస్తాను" అన్నాడు పెద్ద మావయ్య నాకు సైకిలు కొంటానంటే మొహం మాడ్చుకు కూర్చున్న మా పెద్ద తమ్ముడితో.

టి. వి. అనగానే వాడి మొహం చేటంతయింది. మా ఊళ్ళో ప్రస్తుతం టి. వి. రాకపోయినారిలే స్టేషను దగ్గరలో పెడితే మాకు టి. వి. వస్తుంది. ఆ రిలే స్టేషను పెట్టేప్పటికి మా టి వి. ఇంట్లో సిద్ధంగా ఉంటుంది.

"ఏమిత్రా మీ మావయ్య టి. వి. కొనిపెడతానంటు-న్నాడు" అంటూ వంటింట్లోకి వచ్చింది అమ్మ చేతు-లూదుకుంటూ.

అమ్మ కొంగు పట్టుకుని మూడేళ్ళ మా చిన్న తమ్ముడు లాగు పైకి లాక్కుంటూ, బిస్కట్టు తింటూ వచ్చాడు.

"నేను కొనిపెట్టనేవ్! ఆ ఆశలేం పెట్టుకోకు. మీ చేత పొదుపు చేయించి కొనిపిస్తాను."

"ఆ చేత్తో నాకు ఓ మిక్సీ కూడా కొనిపెట్టరా! పప్పు రుబ్బలేక ఛస్తున్నాను."

"అదీ కొనిపెడతా నా మాట వింటే"

"వింటాం" అన్నాం అందరం ఏక కంఠంతో.

ఒక నెల రోజులు మా ఖర్చులన్నీ పరిశీలించి పేడియా మావయ్య ఒక పొదుపు పథకం తయారు చేశాడు.

"ఇంట్లో అనవసరమైన ఖర్చులన్నీ తగ్గిం-చెయ్యాలి. అనవసరమైన ఖర్చు లేవో లిష్టు రాశాను. ఇవి తగ్గించేస్తే నెలకు కనీసం వంద రూపాయలు పొదుపు చెయ్యొచ్చు" అని ఆర్థిక అత్యవసర పరిస్థితి ప్రకటించాడు పేడియా మావయ్య. "నాలుగు నెలల్లో వీడికి సైకిలూ, సంవత్సరంలో నీకు మిక్సీ....."

"చెప్పు" అంది అమ్మ ఉత్సాహంగా.

"సినిమాలు మానెయ్యాలి."

"మానేస్తాం."

"పని మనిషిని మాన్పించెయ్యాలి."

"అంట్లు నువ్వు తోముతావా?"

"నువ్వే తోముతావు. రేపు పప్పు రుబ్బడం మానేయడానికి ఇవాళ అంట్లు తోముతావు" అన్నాడు ఆకాశవాణిలా.

"ఈ మాటలు నా దగ్గర అంటే అన్నావు కాని రేపు పెళ్ళయ్యాక మీ ఆవిడ దగ్గరనకు. ఒక్క తాపు తంతుంది" అంది కాని ఒప్పేసుకుంది అమ్మ.

"రెండు. నెయ్యి మానెయ్యాలి. నెయ్యికి, నూనెకి ఆహార విలువల్లో పెద్ద తేడా లేనప్పుడు ఎక్కువ ఖరీదు పెట్టి నెయ్యి ఎందుకు కొనాలి?"

"పాపం చంటి వెధవలకైనా పప్పులోకి నెయ్యి వేద్దాం రా"

"వీల్లేదు. అసలు ఈ చంటి వెధవ నెలకు పది రూపాయల బిస్కట్లు, టాఫీలు తినేస్తున్నాడు. వెధవ బిస్కట్లు ఆరోగ్యానికి మంచిదికాదు. వీడికి పాలల్లోకి బోర్నవిటా అనవసరం. పాలే బలం కాని బోర్నవిటా కాదు. అంచేత బిస్కట్లు, బోర్నవిటా కట్"

"చంటి వెధవ వట్టి పాలు తాగడురా అది లేకపోతె" అంది అమ్మ. వాడి నెత్తుకుని ముద్దాడుతూ.

తగలబోతున్న దెబ్బ చంటాడికి అర్థం కాలేదు. అంచేత అమ్మని గట్టిగా కౌగలించుకుని ఓ ముద్దు ఇచ్చి, చేతిలో ఉన్న బిస్కట్టు ముక్క అమ్మ నోట్లో పెట్టాడు. అందరూ నవ్వుతుంటే వాడూ నవ్వుతూ.

మేం అంతా ఏకగ్రీవంగా పొదుపు పథకం ఆమోదించాలి. అమ్మ మాత్రం మౌనంగా ఓటు వేసింది.

చంటాడికి ఓటు హక్కు లేదు కదా!

నాలుగు రోజులు తర్వాత బోర్నవిటా అయిపోయాక అమ్మ చంటాడికి గ్లాసులో పాలుపోసి ఇచ్చింది.

వాడు పాల గ్లాసు కేసి చూశాడు. అమ్మ బోర్నవిటా వేస్తుందేమోనని. అమ్మ ఏం మాట్లాడకుండా తన పని తను చేసుకుంటుంటే వాడు అమ్మ కొంగు పట్టుకులాగి,'అమ్మా! అది' అంటూ బోర్నవిటా డబ్బా చూపించాడు.

అమ్మ మూత తీసి ఖాళీ డబ్బా చూపించి, "తాగు" అంది విసుగ్గామొహం పెట్టి.

పేడియా మావయ్య పొదుపు పథకం అర్థం కాకపోయినా దాని దెబ్బ మాత్రం అర్థమయింది చంటాడికి. బోర్నవిటా లేకపోవడానికి, అందరూ ఆ రోజు మాట్లాడుకున్న దానికి సంబంధం ఉందని కూడా వాడికి అర్థమైంది.

వెంటనే ధాంమని నేలమీద పడిపోయి అరున్నొక్క రాగం అందుకున్నాడు.

అమ్మ వాడిని ఎత్తుకోబోతుంటే, పెద్ద మావయ్య కళ్ళతో నే వారించి, వాడిని రెక్క పట్టుకుని గదిలోకి ఈడ్చుకొచ్చి, "తాగుతావా! తన్నమంటావా!" అన్నాడు గ్లాసు అందించి.

"తాగను" అన్నాడు చంటాడు ఏడుస్తూ.

"నువ్వు తాగకపోతే నే తాగేస్తా."

చంటాడికి ఉడుకుమోత్తనం వచ్చి పాల గ్లాసు విసిరేసి నేలమీద పడి దొర్లడం మొదలు పెట్టాడు ఏడుస్తూ.

"ఏడు గాడిదా!" అన్నాడు పెద్ద మావయ్య కళ్ళెర్రజేసి.

"నువ్వే ఏలు గాలిదా!" అన్నాడు చంటాడు ఏడుస్తోనే.

తప్పు! మావయ్యని అలా అనకూడదమ్మా" అని అమ్మ వాడిని ఊరుకో బెట్టడానికి ప్రయత్నిస్తుండగా చిన్న మావయ్య వచ్చాడు.

అమ్మ చిన్న మావయ్యకు పొదుపు పథకం గురించి చెప్పింది.

"ఏరా బుల్లి నక్సలైటా! డబ్ల్యు. ఇ. పేడియాగారిమీదే తిరగబడుతున్నావట్రా." అని తమ్ముడిని గాలిలోకి ఎగరేసి మళ్ళీ పట్టుకుని కితకితలు పెట్టాడు.

పెద్ద మావయ్యకి, చిన్న మావయ్యకి ఒక్షణం కూడా పడదు.

అంచేత చిన్న మావయ్య రాగానే, 'నే వెళ్ళొస్తానే.' అని వెళ్ళిపోయాడు పెద్ద మావయ్య.

మా ఇంట్లో మొట్ట మొదట పేడియాగారిమీద తిరుగుబాటు జెండా ఎగరేసింది ఓటు హక్కు లేని మాచిన్న తమ్ముడు.

....మిగిల్చిన వంద రూపాయలు ఒక డబ్బాలో పెట్టి, నేనూ మురళి సమయం దొరికినప్పుడల్లా లెక్క పెడుతూ ఉండే వాళ్ళం. డబ్బులు లెక్క పెడుతుంటే అదో థ్రిల్‌గా ఉండేది. అలా లెక్క పెడుతూ కొత్త సైకిలు తొక్కుతున్నట్లు ఊహించుకుంటూ గాలిలో తేలిపోతూండే వాడిని.

"సినిమా హాల్లో చూసినట్లు పాటలు, సినిమాలు మని ంట్లో మంచం మీద పడుకుని చూస్తుంటే బలేగా ఉంటుంది కదరా.' మురళి అనేవాడు. "కొన్నాళ్ళు' పోయాక ఇది అమ్మేసి రంగుల టి వి. కొనుక్కుందాం రా. అప్పుడు అంతా రంగుల సినిమాయే! గొప్ప మజా వస్తుంది."

మళ్ళీ నెల ఇంకో వంద తీసి డబ్బాలో పడేద్దాం అనుకున్నాం కాని అనుకున్నట్లు రెండు వందలు చెయ్యలేక పోయాం.

పాల ఖర్చు పెరిగింది.

బియ్యం ధర పెరిగింది.

నాన్నగారు ఆఫీసుకి వెళ్ళడానికి బస్సు ఖర్చు పెరిగింది.

ఖర్చు అరవై పెరిగి మా డబ్బాలో నూట నలభై మాత్రమే మిగిలాయి.

పేడియాగారు శిఖరాగ్ర సమావేశం జరిపి మళ్ళా ఎక్కౌంటు పుస్తకాలన్నీ తిరగేసి మరగేసి పొదుపు ఉద్యమాన్ని ఉధృతం చేశారు.

"బావా! నువ్వు పేపరు మానెయ్యి! ఏ లైబ్రరీలో నో చదువు. ఏవేవ్! నువ్వు వార పత్రికలు, మాస పత్రికలూ మానేసెయ్"

"అంట్లు తోమాక అవే కదురా కాలక్షేపం"

"అదేం వీలుపడదు"

కొంత లోటు పూడింది కాని బజారు పనులన్నీ చేసే మా మురళికి మూడు నెలల్లో ఉత్సాహం క్రమ క్రమంగా తగ్గిపోయింది.

నాలుగో నెల బజారునుంచి నెల సరకులన్నీ తీసుకొచ్చి ఇంట్లో పడేసి మిగిలిన డబ్బులు మావయ్యకి ఇచ్చాడు నీరసంగా.

"ఏవిట్రా! ఇంతే ఇచ్చావు! కమిషను కొట్టియ్యలేదు కదా" అన్నాడు మావయ్య అనుమానంగా.

"ఆగస్టు పదిహేను తందానా
అడుక్కు తినమన్నారు తందానా

నిట్టల బ్రదర్సు వారి పాట లంకించుకున్నాడు. మురళి టేబులుమీద దరువు వేస్తూ.

"ఏవిట్రా నీ గొడవ?"

"నూనె పెరిగింది, పంచదార పెరిగింది, పప్పు పెరిగింది, ఉప్పు పెరిగింది" అని పాటగా పాడి. "ఇటువంటి పరిస్థితులలో పేడియాగారు సైకిలు కొంటే కొంటారేమో కాని టి. వి. ఈ జన్మకు కొనలేరని తన ప్రగాఢ విశ్వాసమని తెలియజేస్తూ తాయారమ్మగారి రెండవ కుమారుడు శ్రీశ్రీ మురళిగారు పేడియాగారి పొదుపు పథకానికి మద్దతు ఉపసంహరించుకుంటున్నారని" ఉద్ఘాటించాడు మా మురళి.

మురళి తిరుగుబాటు చేసిన తర్వాత పెద్ద మావయ్య కొంచెం అదిరాడు. మళ్ళీ లెక్కలు చూసి జుట్టు పీక్కున్నాడు కాని తగ్గించడానికి అనవసర ఖర్చు ఏవీ కనుపించలేదు.

అయినా ఆ విషయం గురించి తీవ్రంగా ఆలోచించడం మానలేదు.

ఓ రోజు హడావిడిగా ఏదో పుస్తకం తీసుకు వచ్చాడు మావయ్య.

"ఏమేవ్ అక్కా! ఇది విన్నావా?" అన్నాడు అమ్మని పిలుస్తూ.

"వస్తున్నా! చారులో పోపు పెట్టనీ" అంది అమ్మ వంటింట్లోంచి.

"ఏమిట్రా నీ గొడవ" అన్నారు నాన్న నవ్వుతూ.

"మన ఖర్చులో దాదాపు మూడో వంతు తగ్గించెయ్యొచ్చు బావా" అన్నాడు మావయ్య సంతోషంగా.

"ఎలా?" ఆశ్చర్యపోతూ అడిగారు నాన్న.

"ఈ పుస్తకం చూడు బావా! మనం మనకి కావలసిన దానికంటే ఎక్కువే తింటాంట. మనం తినే దాంట్లో మూడో వంతు తగ్గించేసినామన ఆరోగ్యానికి ఏమాత్రం హాని కలుగదన్నమాట. ఉదాహరణకు ఈ గాడిదలు...."

నన్నూ, తమ్ముళ్ళనీ చూపిస్తూ అన్నాడు.

"....మూడు పూటలా మెక్కే బదులు రెండు పూటలే...."

వాక్యం పూర్తి చెయ్యకుండానే 'చచ్చానేవ్' అని కేకేసి తల రుద్దుకోవడం మొదలు పెట్టాడు మావయ్య. అమ్మ విసిరిన పోపు గరిటె పేడియాగారి బుర్ర టంగుమనిపించి ఎగిరి నాన్నగారి కుర్చీ దగ్గర పడింది.

"ఇంక వెధవ పథకాలు చెప్పకు"

అమ్మ, కళ్ళెర్రజేసి హింసాత్మకంగా వాకౌటు చేసింది.

తర్వాత నెల పేడియాగారు నిరుత్సాహంగానే ఎకౌంట్సు తిరగేశారు.

చాలాసేపు ఆలోచించి, వంటింట్లోంచి బూరెల మూకుడు తీసుకొచ్చి హెల్మెట్‌లా నెత్తిమీద పెట్టుకుని గబ గబ మంత్రాలు చదువుతున్నట్లు చదివేశాడు.

"వేరుశనగ నూనె బదులు పామాయిలు వాడాలి. సాయంత్రం కూరలు మానెయ్యాలి. టిఫిన్లు, పిండి వంటలు నిషిద్ధం. కాఫీ మానేయ్యాలి. ఆపైన మీ ఇష్టం" అని వెంటనే బయటకు పారిపోయాడు.

అదీ అమలు జరిపాం.

ఇంకో రెండు నెలలు గడిచాయి.

ఇప్పుడు డబ్బాలో రెండు వందల ఇరవై రూపాయలున్నాయి. ఇదివరకటిలా నేను రోజూ లెక్క పెట్టడంలేదు. మురళి డబ్బా కేసి చూడడం లేదు. పేడియా మావయ్యని చూస్తే వాడు పగలబడి నవ్వుతున్నాడు.

మావయ్య ఓ రోజు ఎక్కౌంటు పుస్తకం తిరగేస్తుంటే, మురళి ప్రవేశించి గుమ్మం దగ్గర నిలబడి 'ఆగస్టు పదిహేను తందానా....' అన్నాడు.

"ఏవిట్రా?" అన్నారు పేడియాగారు భయం

రచయితలకు మనవి

స్థానికంగా వున్న ర చ యి త లు, కార్టూనిస్టులు కూడా మా కార్యాలయానికి వచ్చి వారి రచన లంద జేస్తున్నప్పుడు వాటితోపాటు స్వంత చి రు నా మా గ ల స్టాంపులంటించిన కవరు పెట్టడం అవసరం. సం.

గ మ ని క

కలువబాల సంచికలకు ఢిల్లీ మొదలైన ప్రాంతములనుంచి ప్రకటించే ఉచిత బహుమతి పోటీలు, గళ్ళు నుడికట్టు ప్రకటనలు మొదలైనవాటితో మాకు ఎలాంటి బాధ్యత వుండదు. పాఠకులతో అందు విషయమై ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు. పాఠకులు వారి స్వంత బాధ్యతపైనే వారికి జవాబులు వ్రాసుకొనగలరు.

ఇట్లు
ఆంధ్రపత్రిక

పేడియా మామయ్యా పొదుపు.....

భయంగా.

"ఏ కూరాకిలో నాలుగైదుకి తక్కువలేదు"

మామయ్య కొంచెం సర్దుకుని మళ్ళీ పుస్తకంలో తల దూర్చబోయాడు.

"ట్రింగ్.....టింగ్"

పేడియాగారు అదిరి పడ్డారు మళ్ళీ.

"కిరసనాయిలు మార్కెట్లో లేదు. బ్లాకులో కొంటే రెట్టింపు"

పేడియాగారు జుట్టు పీక్కుంటుంటే మళ్ళీ "ట్రింగ్.... టిఙ్" అని ఏవిటని అడక్కుండానే చెప్పాడు మురళి.

"బొగ్గులు ఏడు రూపాయలు, ఉల్లిపాయలు మూడు రూపాయలు, కట్టెలు పది రూపాయలు పెరిగాయి"

ఇక మురళిని తప్పించుకోవడానికి నాన్న దగ్గరికి పరిగెట్టాడు మావయ్య.

దారుణంగాపెరిగిపోతున్నాయిరాధరలు" అన్నారు నాన్న నిట్టూరుస్తూ.

"ఎందుకు పెరగవు? ఏదైనా వస్తువు కనిపిస్తే చాలు చేతిలో డబ్బుందికదా అని కొనెయ్యడానికి ఎగబడతారు. ఓ నెల పాటు దేశంలో అందరూ తిండి మానేస్తే ధరలు చచ్చినట్టు పడిపోతాయి. సింపుల్ లా అండ్ సప్లై అండ్ డిమాండ్.

"వీడికి అన్నీ తెలుసు కాని బుర్రే లేదో" నాన్న అమ్మతో అని మావయ్యకేసి తిరిగి, "ఒరే! నీ ప్లానులోంచి నన్ను కూడా తీసెయ్యరోయ్"

ఇంక సైకిలు కోసం ఎదురు చూస్తున్న నే నొక్కడినే మిగిలాను కాబోలు, నా దగ్గర కొచ్చాడు పెద్ద మావయ్య.

"మరి ఈ రెండొందలు ఏం చేద్దాంరా?"

"అలా ఉంచు! మేమందరం రేపు గుండు గీయించుకుందుకు ఓ రెండొందలైనా ఉండద్దా అన్నాను ఉడుకుమోత్తనంతో.

"ఏవిటా వేధవ మాటలు" అమ్మ మందలించింది.

"వాడు చెప్పేదీ నిజమేనే! ధరలు అలా మండిపోతున్నాయి" అన్నారు నాన్న.

ధరలు పెరిగాయి. ధరలు పెరిగాయి అని గోలే కాని మీ జీతాలు పెరగలేదూ" మావయ్య కోపంగా అన్నాడు.

"జీతాలు ఇంటి కప్పు దాకా ఎదుగుతే, ధరలు ఆకాశానికి ఎగురుతున్నాయి" అంది అమ్మ దిగులుగా.

"ఏవిటేవ్, విప్లవ కవిత్వం వినిపిస్తున్నావు" సామాజిక స్పృహ ఎక్కువైందా?" మావయ్య వెటకారంగా అన్నాడు.

"సమాజంలో ఉండే ఎవడికైనా సామాజిక స్పృహ ఉంటుంది. నీలాటి ఉష్ట్ర పక్షులకి తప్ప." అంది అమ్మ మండిపడుతూ.

"ఓం శాంతి, శాంతి, శాంతి" అన్నాను నేను అమ్మకి మామయ్యకి మధ్య నిలబడి.

* * *

ఇది జరిగి రెండు సంవత్సరాలైంది.

మేం సైకిలు కొనలేదు టి. వి. కొనలేదు. అద్దె తక్కువని కాలేజీకి ఇంకా దూరమైనా చాలా చిన్న ఇంట్లోకి మారాం.

నే నిప్పుడు కాలేజీలో చదువుతున్నాను. నాకు లోకం చాలామటుకు అర్థమవుతోంది.

"మగ వెధవలు, వీళ్ల బట్టలు నేను కుట్టలేను" అని అమ్మ కుట్టుమిషను అమ్మేసింది కాని అది నిజం కాదని నాకు తెలుసు.

"మన దగ్గర దాచుకోడానికి ఏమున్నాయే" అని నాన్నగారు గాడ్రెజ్ బీరువా అమ్మేశారు కాని అదీ అబద్ధమని నాకు తెలుసు.

అమ్మ మెడలో ఇప్పుడున్న గొలుసు బంగారంది కాదని, అసలు గొలుసు మురళిని కాలేజీలో చేర్పినపుడు అమ్మేశారని నాకు తెలుసు.

నాన్న చొక్కాలు, మా లాగులు మార్చి కుట్టిన బట్టలు వేసుకుని చంటాడు బుడబుక్కలాడిలా ఇంట్లో తిరుగుతుంటే అమ్మ మా అందరితో పాటు పెరగబడి నవ్వుతుంది కాని సగం నీళ్ళు, సగం నీళ్ళ పాలు కలిపి వాడి లెక్క ప్రకారం గ్లాసుడు పాలు మౌనంగా ఇస్తున్నప్పుడు ఆ మౌనం మాట్లాడే మాటల అర్థం కూడా నాకు తెలుసు.

చాలా మందితో పోల్చి చూసుకుంటే మా పరిస్థితి కొంచెం మెరుగే అయినా పైసపైస పొదుపు చేసి మేం దాస్తున్న సంచీకి అడుగు లేదని కూడా అర్థమయింది.

అదుపు లేకుండా ధరలు పెరుగుతుంటే అందరూ నష్టపోవడం లేదని కూడా కొత్తగా లేస్తున్న సినిమా సెట్టింగులలాంటి మేడలు చూస్తే తెలుస్తోంది.

కాని ఇంతవరకు స్పష్టంగా తెలియనిది ఒకటే.

దేశం అందరిదీ అయినప్పుడు కొందరు అగాధాల్లోకి ఎలా దిగజారిపోతున్నారో, కొందరు తారాజువ్వల్లా పైపైకి ఎలా ఎగరగలుగుతున్నారో నాకు అర్థం కావడంలేదు.

మీరు మా కంటే బాగా చదువుకున్నవారు, లోకం తెలిసిన మేధావులు కదా! మీకేమైనాతెలుస్తోందా?

మీకు తెలిస్తే నిజాయితీతో మాకు నిజం చెబుతారా? □

గ మ ని క

డాక్టర్ సలహాలు, ప్రశ్నావళి శీర్షికలకి ప్రశ్నలు పంపేవారు ఆ శీర్షిక పేర, ఆంధ్రసచిత్ర-వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ-520 003 అన్న చిరునామాకి పంపాలి. రాసిన వారి పేరు, పూర్తి చిరునామా ఇవ్వడం ఎంతైనా అవసరం అని గమనించగోరుతున్నాము. సం.

హైదరాబాద్ నోట్‌బుక్


తిరుమల రామచంద్ర

పాల్కీవాలా హెచ్చరిక:

సుప్రసిద్ధ న్యాయ శాస్త్రవేత్త, రాజ్యాంగ పండితుడు శ్రీ ఎన్. ఎ. పాల్కీవాలా సెప్టెంబర్ 1 వ తేదీ పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ బసంత్ టాకీస్‌లో ఏర్పాటు చేసిన క్రిక్కిరిసిన సభలో ప్రసంగిస్తూ, ఎన్. టి. రామారావు ప్రభుత్వాన్ని గవర్నర్ బర్తరఫ్ చేయడం అసమంజసమని ఖండించారు ఏదో సాకుతో ఆంధ్ర ప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలనను విధించడం రాజ్యాంగాన్ని చెరచడమేననీ అన్నారు. రఘునాథ్ తిలక్ కేసు సందర్భంగా సుప్రీం కోర్టు విధించిన మూడు సూత్రాలను గవర్నర్ ఉల్లంఘించారు గవర్నర్ కేంద్ర ప్రభుత్వోద్యోగి కాదు. కేంద్ర ప్రభుత్వానికి విధేయుడు కాదు. గవర్నర్ పదవి కేంద్ర ప్రభుత్వం అదుపులోని స్వతంత్ర రాజ్యాంగ సంబంధ పదవి. రామారావు ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయడం ఇదివరకు కని విని యెరుగనిది. భారత రాజ్యాంగానికి ప్రాతిపదిక అయిన 250 సంవత్సరాల బ్రిటిష్ రాజ్యాంగంలో ఇలాంటిది జరుగలేదు. నా పార్లమెంటు సభ్యుల తలకాయలు లెక్క పెట్టుకోండి. నన్ను ప్రధానిగా నియమించండి అంటూ ఎవ్వరూ బ్రిటిష్ రాణి వద్దకు వెళ్ళలేదు. ఆంధ్ర ప్రదేశ్ పరిస్థితిని నిష్పాక్షిక రాజకీయేతర దృష్టితో పరిశీలిస్తే, వోటర్ల నిర్ణయాన్ని తోసిరాజనడానికి గవర్నరుకు అధికారం లేదు. రాజ్యాంగ సూత్రాలు 153, 155, 158 ప్రకారం గవర్నర్ పని రాజ్యాంగ సూత్రాల అమలులో వ్యత్యాసం కలుగకుండా చూడడం. తమ ప్రతినిధిని ఎన్నుకొనడానికి ప్రజలకు సంపూర్ణమైన హక్కుంది. పెద్దలు అందించిన రాజ్యాంగాన్ని సభ్య ప్రపంచంలో నగుబాట్లపాలు చేసే విధంగా వినియోగించుకొంటున్నారు. ఇక శాసన సభ్యుల నైతిక మూల్యాలు చూద్దామా? దారుణం. అదొక గుర్రాల బేరమయింది. రాష్ట్రంలో జానిసత్వం ఎప్పుడో రూపు మాసినా, ఎం. ఎల్. ఎ. లను గుర్రాలలాగ కొంటున్నారు, అమ్ముతున్నారు. కనుక వోటర్లు తమ ప్రతినిధుల ఎన్నిక విషయంలో జాగరూకతతో మెలగాలి. అన్యాయంగాను, అవినీతికరంగాను ప్రవర్తించే శాసన సభ్యుల్ని ప్రజలు వెనక్కు పిలిపించుకొనే హక్కు కలగడానికి కొత్త శాసనం చేయాలి. శ్రీ భాస్కరరావు ప్రభుత్వాన్ని నియమించడం దేశ ప్రజలకే అవమానకరం తన మెజారిటీని నిరూపించుకొనడానికి రామారావుకు రెండు రోజులు వ్యవధి ఇవ్వక పోవడం, భాస్కరరావుకు 30 రోజులు గడువివ్వడం ఫిరాయింపులను ప్రోత్సహించడమే. గవర్నరుకు ముఖ్య మంత్రులను బర్తరఫ్ చేయడానికి, నియమించడానికి విశృంఖలమైన అధికారాలున్నాయని కేంద్ర దేశీయాంగ మంత్రి లోక్ సభలో ప్రకటించడం హాస్యాస్పదం. విశృంఖలమైన అధికారమంటే ఏమిటో రాజ్యాంగానికి తెలియదు. ఏ గవర్నరుకూ తన సోదరుని ముఖ్యమంత్రిగా నియమించే హక్కు లేదు ప్రతి రాష్ట్రానికీ తనను తాను పాలించుకొనే హక్కుంది. ఆ హక్కుకు ప్రతీక శ్రీ ఎన్. టి. రామారావు–అని శ్రీ పాల్కీవాలా అన్నారు. ప్రముఖ పత్రికా రచయిత శ్రీ అరుణ్‌శౌరి ప్రసంగిస్తూ, శ్రీ ఎన్. టి రామారావు తన అధికారం మళ్ళీ సంపాదించుకొనడానికి తంటాలు పడుతున్న బర్తరఫ్ అయిన ముఖ్యమంత్రి కాదు. ప్రజా స్వామ్య పరిరక్షణకోసం జరుగుతున్న పోరాటానికి ప్రతీక అనగానే హర్ష ధ్వానాలతో సభాంగణం ప్రతిధ్వనించింది. నాకు ఏది అనుకూలంగా ఉంటే అది చేస్తాను. మీరు కట్ట గట్టుకొని ఏట్లో పడండి అని జాతిని సవాలు చేస్తున్న ఒక వ్యక్తి చేస్తున్న పాడు పనులలో భాగమే ఆంధ్ర ప్రదేశ్‌లోని సంఘటనలు. శ్రీమతి గాంధీ, ఆమె ముఠా తరచు రాజ్యాంగాన్ని చెరచడంవల్ల మనకు క్రమంగా చెరిచారన్న ఊసు కూడా జనం మరచిపోయింది ఒకసారి జరిగిన రాజ్యాంగ భంగాన్ని ప్రజలు ప్రతిఘటించేలోగా, అంతకన్నా ఘోరాలు జరుపుతున్నారు ఈ ప్రజాస్వామ్య విధానానికి ప్రజలు విసుగెత్తి పోయేట్టు చేసి, ఆమె తనకు అనుకూలమైన పరిపాలన పద్ధతిని నెలకొల్ప జూస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన సంఘటనలు తనకు తెలీవని ఆమె అనడం బట్టి, చెడు చూడవద్దు, చెడు మాట్లాడవద్దు, చెడు వినవద్దు అనే గాంధీజీ సిద్ధాంతానికి నూతన సమన్వయం కల్పించినట్టు తోస్తుంది. ఆంధ్ర ప్రదేశ్‌లోని సంఘటనలు ఆమెకు తెలీదంటే ఎవరయినా నమ్ముతారా? న్యాయమయిన పనులు చేయదలచిన సభ్య ప్రజలకు రక్షణ లేదు వ్యవస్థలోని లోపమే పాలకుల బలం. తానే తెలుగుదేశ స్థాపకుడనని చెప్పే శ్రీ భాస్కరరావు 80 మంది సహచరులతో పాటు అమ్ముడు పోయారు. శ్రీ భాస్కరరావు పని అతి ఘోరమైన వ్యభిచారమని శ్రీ రామారావు వ్యాఖ్యానించారు. కాని, నేను దీనిని అంగీకరించను. ఇలా అనడం వ్యభిచారిణులకే ఘోరమైన అవమానం. 25 లక్షలకు ముఖ్య మంత్రులను కొనవచ్చు. కాని ఈ ముఖ్యమంత్రులలాంటి పదుపు కత్తెలను కొనలేము. 50 మంది అమ్ముడు పోయి రాజ్యాంగ నిర్మాతల ముఖానికి మసి పూశారు. రామారావుకు మెజారిటీ నిరూపణలో ఘన విజయం చేకూరాలని కోరుతున్నాను. దేశంలో ప్రజాస్వామ్య సంప్రదాయాల పరి రక్షణకు ఆయన విజయం అవసరం. ప్రజలు వచ్చే ఎన్నికలలో స్వతంత్రాలోచనలు గలిగి ప్రజా సేవ చేసిన వారిని ఎన్నుకోవాలి. ఎన్నికలు జరిగిన పిదప పార్టీ ఫిరాయించబోమని వారి నుంచి సంతకాలు తీసుకోవాలి. పోలింగులో దొంగ వోట్లు పడకుండా వాడ వాడలా గస్తీ దళాలు ఏర్పాటు చేసుకోవాలి. సంఘానికి శాసన సభ్యులను బాధ్యులను చేయడానికి గొప్ప సహాయ నిరాకరణ, శాసనోల్లంఘనోద్యమాలు జరుపడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలి–అన్నారు శ్రీ అరుణ్ శౌరీ. మాజీ న్యాయమూర్తి శ్రీ వి. ఎం. తార్కుండే ప్రసంగిస్తూ, గవర్నర్ల ఎదుట శాసన సభ్యులను పెరేడ్ చేయించడం మంచిది కాదని 1970 లోనే గవర్నర్ల సమావేశం నిర్ణయించిందని, కాని, తర్వాతి గవర్నర్లు తమ అధికారాన్ని దుర్వినియోగ పరచి మైనారిటీని మెజారిటీగా మార్చారని అన్నారు. ప్రతి గవర్నరు కేంద్ర ప్రభుత్వం చిటిక వేస్తే పరుగెత్తే బంటయ్యాడు. పార్టీ జానిసయ్యాడు. ఇప్పటి పాలక పక్షానికి వచ్చే ఎన్నికలలో మెజారిటీ రాకుండా చూడాలని శ్రీ తార్కుండే ప్రజలను కోరారు. ప్రముఖ కవి శ్రీ కాళోజీ నారాయణరావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ప్రముఖ ప్రజా సేవకుడు శ్రీ కె. జి కణ్ణభిరాన్ స్వాగతం చెప్పారు.

ఉపశ్రుతి:

ఏమిటి రామారావ్, చాలా కాలానికి కనిపించావోయ్. క్షేమమేనా?– అనడిగాను ఒక పరిచిత యువకుణ్ణి. నాపేరు రామారావు కాదండీ ఇప్పుడు. రహమాన్ అండీ అన్నాడు ఆ యువకుడు ఎందుకూ? అనడిగాను. ఎందు కేమిటి? వృత్తి కళాశాలల్లో సీట్లు లేవు ఇటీవల మైనారిటీలకు విడిగా వృత్తి కళాశాలలు పెడతా మన్నారుగదా అందుకు– అన్నాడతను. మరి నీ భార్య?– అనడిగాను. ఆవిడ ఇప్పుడు రహమత్ ఉన్నీసా అన్నాడతను ☐



ఉత్తరాలు

ఆయన దుష్ప్రవర్తనమే. తోటి వారిని, పైవారిని గౌరవించడం ఆయన నేర్చుకోవాలి. 11వ తేదీ నిర్ణయం ఎలా వున్నా ఆయనకు యిప్పుడు జరిగిన శాస్తి సమంజసం మరియు అవసరం

బుచ్చి, మద్రాసు.

అవీ-ఇవీ-అన్నీ

మహాంధ్ర

బొంబాయిలోని తెలుగు సఘాలన్నీ కలసి మహాంధ్ర విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో ప్రముఖ వ్యక్తి, సుప్రసిద్ధ రచయిత శ్రీ సోమంచి యజ్ఞన్న శాస్త్రి సంపాదకత్వంలో ఆంధ్రుల అవసరాలు, ఆశలు, ఆశయాలు, శక్తి సామర్థ్యాలని ప్రతిబింబించేందుకు ప్రారంభించిన త్రైమాస పత్రిక 'మహాంధ్ర' ప్రథమ, ద్వితీయ సంచికలు మా కార్యాలయం చేరాయి. మొదటి సంచికని రక్తాక్షి ఉగాదినాడు, రెండవ సంచికని శ్రావణి పూర్ణిమ నాడు వెలువరించారు. ఈ త్రైమాసపత్రికలో సాహిత్యానికి సంబంధించిన రచనలతోపాటు ఆర్థిక, శాస్త్రీయ, వైజ్ఞానిక విషయాలని వివరించే రచనలు కూడా చోటు చేసుకోడంవల్ల అందరికీ ఆకర్షణీయంగా ఉంటుంది.

బొంబాయి తెలుగువారే కాక ఏ ప్రాంతంలో ఉన్న ఆంధ్రులైనా రచనలు పంపవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. రచనలని శ్రీ ఎస్. ఎం. వై. శాస్త్రి, 42-ఎ, ప్రెసిడెన్సీ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ రోడ్-8, జె.వి.డి. స్కీమ్, బొంబాయి-400 049కి పంపాలి. ఇతర వివరాలకి మహాంధ్ర విజ్ఞాన సమితి, కేరాఫ్ విలేక్ గ్రంథాలయ, తారాపూర్ చావల్ నెం 9 ఎ/7, ఖేడ్‌గల్లీ, సయానీ రోడ్, బొంబాయి-400 025 అన్న చిరునామాకి రాయాలి □

(అమరావతి 60వ పేజీ తరువాయి)

నడుస్తున్నంతసేపూ సెక్యూరిటీ లైట్లు వెలగడంలేదు.

బస్టాండ్ నుండి, దేవాలయం నుండి మ్యూజియం చాలా దూరంలో యున్నది. యాత్రికులకు నడిచి రావడం కష్టం. అందుచేత మ్యూజియం సమీపంలో రిక్వెస్ట్ స్టాప్ చేయవలసిందిగా ఆర్.టి.సి. అధికారులను చాలా కాలంగా కోరు తున్నారు. అయితే వారి నుండి ఎలాంటి ప్రతిస్పందన కనిపించడం లేదు.

—చలసాని నరేంద్ర.

Printed and Published by S. Nageswara Rao at The Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3.
Editor: S. Radhakrishna.